
ఆంధ్రసచిత్రవారపత్రిక



23-6-72 50 పైసలు


వెంకన్న'స్ కోల్డ్
బొమ్మలకథ:
4
అమ్మడూ! ఇవాళ ఈవెనింగ్ ఎడిషన్‌లో రిజల్టు వస్తాయట - పత్రికాఫీసుకు ఫోను చేసి నీ నెంబరు కనుక్కుంటాను!
రాజీ నాన బయలుదేరుతుంటే వెంకట్రావుకి తుమ్మొచ్చింది!
హాఛ్!
పాపం! వెంకట్రావుగారికి ఇరవైనాల్గంటలూ జలుబే!
రిజల్టు కనుక్కు రావడానికెళ్తుంటే తుమ్ముతావా? - నే తర్వాత అప్పుడు చెబుతా నీ పని!
ఓరి నాయనోయ్! కొంపదీసి తప్పిందంటే వీరపడి చంపేస్తుంది- ఆ రోజుకి ఇక్కడ్నుంచి పారిపోతే నయం!
రాజీ నాన తెలిసిన షాపుకెళ్ళి పత్రికాఫీసుకి ఫోన్జేసాడు
.. ఎవరూ రావేనా మాట్లాడేది? రిజల్టు వచ్చాయటగా - మా అమ్మాయి నెంబరు చూడండి కాస్త - నెం. 1007 - ఆఁ!
కాసేపయాక:
ఏవిటీ?!!
(ఇంకా ఉంది)



ఉత్తరాలు

వ్యాసాలు

పొలాల భూకమతాన్ని పరిమితం చేస్తారంటున్నారు. బిల్లుల ద్వారా ఒక్కొక్క కుటుంబానికీ 10—18 ఎకరాలకి మించి ఉండకుండా తగిన శాసనాలు అమలు పరుస్తామంటున్నారు.

ఈ సందర్భంలో కొన్ని సందేహాలు—

1. 'ఒక్క కుటుంబం' అంటే ఏమిటి? తండ్రీ కొడుకులు, అన్నాతమ్ములు, విడిపోయికూడా కలిసి వ్యవసాయం చేసుకుంటే పరిమితి ఉంటుందా, ఉండదా?

2. చివరకి ఏదోఒక రకం శాసనం వచ్చి కొంతభూములని ప్రభుత్వం వశం చేసుకున్న తర్వాత వాటిని ఎవరికి ఏవిధంగా పంచుతారు?

3. అధికారంలో ఉన్నపార్టీకి ఈ పంపిణీ విషయంలో పెత్తనం ఉంటుందా? (స్వతంత్రం వచ్చిన తర్వాత 'రాజకీయబాధితుల'కి అయిదు ఎకరాలు ఇచ్చారు. రాజకీయంగా బాధలు పడని వారు ఎవరు?)

4 అదనం భూమి పంపకం వల్ల భూములు వచ్చినవారు వ్యవసాయం చేసుకోపక పోతే వారి పొలాలన్ని తిరిగి ప్రభుత్వమే తీసుకుంటుందా?

—నగర వాసి. (మద్రాసు.)

* * *

శ్రీ సంజీవయ్య రెండు దశాబ్దాలకాలం అవిచ్ఛిన్నంగా రాజకీయ జీవితంలో వివిధ పదవులను ప్రతిభావంతంగా నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి వచ్చారు. ఆయనలో వున్న గొప్ప గుణగణాలు, కేవలము ప్రతిభ, అంకితమైన భావము— ఇవే ముఖ్యంగా ఆయన్ను రాజకీయ జీవితంలో వున్నత స్థాయికి తీసుకొచ్చాయి.

"ఎంతోకాలం అణచివేయబడిన కులానికి చెందిన వ్యక్తి జన్మతః గానీ, పోషణతకాని ఎలాంటి అనుకూల్యం లేకపోయినప్పటికీ, మన రాజకీయ జీవితంలో ఉన్నత స్థాయికి రావడమే ఆయన యొక్క శక్తిసామర్థ్యాలకు, దేశంలో వస్తున్న గొప్ప సాంఘిక మార్పులకు ప్రశంసార్హమైన చిహ్నమని స్వర్గీయ సంజీవయ్యకు శ్రద్ధాంజలులు ఘటిస్తూ మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

చిన్న వయస్సులో పెద్ద పదవులను అలంకరించిన శ్రీ సంజీవయ్య భారతదేశంలో ప్రప్రథమంగా ముఖ్యమంత్రి అయిన ప్రథమ హరిజన నాయకుడు. ఆ తరవాత అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఈ గౌరవం కూడా మొదటిసారిగా శ్రీ సంజీవయ్యకే దక్కింది.

రాజకీయ ఉద్దండ పండితులు సర్వశ్రీ రాజాజీ, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధి మంత్రి వర్గాలలో మంత్రిగా వుండి, వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించి అపారమైన పరిపాలనాదక్షతను గడించారు.

రాజకీయాలలో వున్నప్పటికీ శ్రీ సంజీవయ్యకు సాహిత్య పిపాస యెక్కువ. ఆయన స్వతః కవి, మంచి వక్త. సంగీత ప్రియుడు కూడా. అయితే సాహిత్య వేత్తనని చాటుకోని సాహితీప్రియుడు శ్రీ సంజీవయ్య. అముద్రితశతకాలు, పద్యాలు వున్నప్పటికీ, అవి అచ్చు వేయించుకొని గ్రంథకర్తనని చాటుకోని సాహితీపరుడు శ్రీ సంజీవయ్య.

మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అభివర్ణించినట్లు "మన జాతీయ జీవనంలో ప్రకాశించే జ్యోతులలో ఒక జ్యోతి" స్వర్గీయ దామోదరం సంజీవయ్య.

నూలు. చెన్నకేశవులు (మదరాసు).

కథలు

'నర—సింహం' కథ రచయిత, కొవ్వూరునివాసి 'పులిచెర్ల' ఒకరేనా? కాదా

అచ్యుతుని శ్రీ గనేశ్, (షాద్‌నగర్.)

● ఒక రే—సం.

* * *

'నవ్వా—లవ్వా' పాకనాటి బాబుగారి కథానిక సరిక్రొత్త పంథాలో నడిచింది వేటి పేర్లు అసలు ఆడవారివా, మగవారివా. అని తెలియకుండా యున్నవి. కలం పేర్లతో వ్రాసే కథలవలన అసలు రచయిత స్త్రీయా, పురుషుడా! తెలియుటం లేదు. కథ చాలా నచ్చింది.

ఆడేపు జయరాములు (లప్పపేట)

శ్రీ పాకనాటి బాబుగారు వ్రాసిన కథ 'నవ్వా—లవ్వా'లో రాధ కృష్ణగారికి ఉత్తము వ్రాస్తు క్రింద మీ అభిమాన పాఠకురాలు— రాధ— విశాఖ—1 అని వ్రాస్తుంది. తర్వాత కృష్ణ రాధకు ఉత్తరము వ్రాస్తు క్రింద మీాకు అభిమానించిన రచయిత— కృష్ణ— హైద్రాబాద్—2 అని వ్రాస్తాడు. కాని కథ చివర్లో రాధ హైద్రాబాద్‌లో మరియు కృష్ణ విశాఖలో ఉంటున్నట్లు, అర్థమౌతుంది. ఇంతకు కథలో రాధ అనే కలం పేరుతో ఉత్తరాలు వ్రాసే మూర్తి ఉంటున్నది విశాఖలోనా? లేక హైద్రాబాద్‌లోనా?

ఇంద్రకరన్ (నైజామాబాదు.)

*

నా కథ 'నీకూ నో కథ వుందా?' గురించి 26—5—72 సంచికలో వచ్చిన విమర్శ చదివాను. కథ పడింతర్వాత చదివినప్పుడు నాకూ అనిపించింది, ఈ తప్పు ఎలా దొర్లిందా అని. బహుశా కథని ఫెయిర్ చేసేటప్పుడు రెండు లైన్లు ఎగిరిపోయి వుండాలి. నేను రాసుకున్న ప్రకారం ఆ పేరా ఈ క్రింది విధంగా వుండాలి.

'శెలవు దొరకలేదు పిన్నీ! లేపోతే రావడానికేం?' సర్ది చెప్పా.

'అదికాదత్తయ్యా! కనీసం నిన్నేవద్దాం. కానీ ఆ చాకలాడు ఇస్త్రీ బట్టలు తేలేదు. బట్టలన్నీ ఇస్త్రీ వాడికేసావాయెను . . . (తర్వాత కరక్టే) (ఇవి మాలతి మాటలు).


కొలను వెంకట దుర్గాప్రసాద్ (విజయవాడ)

*

అరుంధతీ సుబ్రహ్మణ్యంగారు రచించిన మాష్టారూ ప్రయివేటు చెప్పరూ కథలో బి ఏ. చదివిన యువకుడు బొగ్గుగనిలో కూలీగా పని చేస్తున్నాడంటే నేను నమ్మలేకున్నాను. ఇది వాస్తవానికి దూరముగా నున్నట్లు అగుపడు తున్నది. ఇంకా కథలో ఒక బీద విద్యార్థి ప్రయివేటుచెప్పరూ అని అడిగితే అడ్వాన్సు తీసుకురా, అని అడిగి పీడించే ఉపాధ్యాయులు ఉంటారా

జి. విచిత్ర, (మిర్యాలగూడా.)

* * *



ఆధునికమైన పుష్టినిచ్చే ఆహారపదార్థమైన పానీయం !

వీవా పుష్టిని యిస్తుంది. వీవా చాలా రుచికరమైనది, త్వరగా కరుగుతుంది. అధిక శక్తిని యిస్తుంది. పెద్దలకు నచ్చుతుంది వీవా, పిల్లలకు ఎంతో యిష్టం వీవా.

ఎందువలనంటే వీవాలో శుద్ధమైన క్రీమ్‌గల పాలే కాకుండా యింకా ఎన్నో ఉన్నాయి. వీవాలో ఉన్న ప్రొటీనులు మీకు శక్తిని యిస్తాయి. వీవాలోని కార్బొహైడ్రేట్లు మీకు రోజంతా పని చెయ్యటానికి కావలసిన స్ఫూర్తిని యిస్తాయి. వీవా గోధుమలు మరియు మాల్టెడ్ బార్లీతో పరిపూర్ణమైనది కావటం వలన, వీవా అన్నిటికన్న రుచికరమైన, బలవర్ధకమైన ఆహార పానీయం.

వీవా ఆధునిక పద్ధతులలో తయారు చేయబడినది. అందుకే దీనిలోని బలవర్ధకమైన పదార్థాలు ఏమాత్రం నష్టంకావు. ఇది త్వరగా కరుగుతుంది కూడాను. ఇవాళే మీ యింట్లోవాళ్ళ కోసం ఒక బాటిల్ వీవా తీసుకురండి. నూతన శక్తినీ, స్ఫూర్తినీ పొందండి.

ఎక్కువ రుచికోసం, అధిక శక్తి కోసం ఆధునికమైన వీవా

సిరియల్

26—5—72 వారపత్రికలో విమలా—రామం రాసిన 'రాగధార' సీరియల్ 46 వ పేజీ 3 వ కోలమ్ 17వ లైనులో నా 'దోయిలిలో అతని ముఖము మబ్బుల చాటునుంచి బయల్వెడలిన చంద్ర బింబములా ప్రకాశించి' అని రాసేరు. నా దోయిలి అన్న పదానికి రచయితగా రూహించిన అర్థము ఏమిటో వివరించగలరా?

అడ్డూరి అప్పారావు (విశాఖపట్నం.)

*

శ్రీ బలివాడ కాంతారావు గారి 'నాలుగుమంచాలు' సీరియల్ చాలా బాగా నడుస్తున్నది. సినిమాల్లో ఇప్పుడు న్యూవేవ్ సినిమాలు వస్తున్నట్లు నవలలో కూడా ఇది ఒక న్యూవేవ్ టైప్ నవల వలే ఉంది.

9—6—72 పత్రికలో 31వ పేజీలోని కార్టూన్‌చూసి నవ్వాలో, ఏడ్వాలో తెలియడం లేదు. కార్టూన్‌లో ఆమె తెలివి తక్కువదే అవొచ్చు గాని మీ పాఠకులంతా తెలివి తక్కువ వారనా మీ ఉద్దేశం ?

—పి. ఉమా మహేశ్వరరావు, (హైదరాబాదు.)

ముఖచిత్రం

9—6—72 పత్రికలో వాణిశ్రీ ముఖచిత్రం చాలా బాగుంది. ముఖచిత్రంమీద ఉన్నవారి పేరే రాస్తున్నారు. అది ఏ చిత్రంలో దో కూడా తెలిపితే బాగుంటుంది. లోపలి అట్ట పేజీలలో యింతకుముందు మోడల్ అమ్మాయిల చిత్రాలు వేసేవారు. ఈ మధ్య రావడంలే నందుకు మేము చింతిస్తున్నాము.

కె. ప్రభాకరరావు, ఎస్. డి. ముసుఫ్, (హైదరాబాదు)

సినిమా సెట్‌లపైన తీసిన చిత్రాలైతేనే సినిమా పేరు వెయ్యడం జరుగుతుంది. —సం॥

* * *

ముఖచిత్రం చూడ ముచ్చటగా, ఆకర్షణీయంగా వున్నది. సరోజాదేవి, జమునలను అలా ఎంతసేపయినా చూడాలనిపిస్తుంది.

శ్రీమతి కె.వి. యస్. విమలా శ్రీనివాసన్ (నైవేలి)

* * *

నటీ శిరోమణులు శ్రీ బి. సరోజాదేవి, జమున గార్ల ముఖచిత్రమ్ము నిండు పున్నమి చంద్రునిలా చిరునవ్వుతో తొణికిసలాడుతూ, ఆంధ్రావనిని ఆనందడోలికల్లో ముంచెత్తి వేసినదనుటలో సందేహము లేదు.

లక్ష్మీనారాయణశెట్టి (కలికిరి.)

* *

ముఖచిత్రాలు హిందీతారలవి వేస్తున్నారు. తెలుగు పత్రిక అయిఉండి తెలుగు తారల ముఖచిత్రాలు వేయనందుకు విచారంచ తగ్గ విషయం, ఇకనైనా తెలుగు తారల ముఖచిత్రాలు వేస్తారని ఆశిస్తున్నాను.

రాజబాబు, (జల్లూరు.)

ఉత్తరాలు

'పండంటి కాపురం' చిత్రంలో నటించిన బి. సరోజాదేవి, పట్టు అంచుల చీర ధరించి, నవ నాగరికమైన సౌందర్యాభరణములలంకరించి, కళ్లకు కట్టినట్లు కనిపించే, ఆంధ్ర ప్రేక్షకుల హృదయాల సుస్రరాత లాగించే, అందాల హీరోయిన్, జమున ప్రకృతి సిద్ధమైన అందమును, పాఠకులకు ఆనందమును చేకూర్చిన దనుట యతిశయోక్తి కాదు.

వి. వెంకటేశ్వర్లు, (బికనీరు)

* * *

సినిమా బొమ్మలనే అయినా, వెకిలి బొమ్మలు కాకుండా ఇంపైన బొమ్మలు ముఖచిత్రాలుగా వేస్తే అది కళాత్మకంగానూ వుంటుంది, పత్రికకు నిండుదనమూ చేకూరుతుంది.

నిడుముక్కల రమాదేవి (విజయవాడ.)

పిల్లలు—ఆరోగ్యము

'పిల్లలు—ఆరోగ్యము' గురించి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తెల్పిన కడుపులో క్రిములు చాల విజ్ఞానదాయకంగా వున్నది. 'వెంకన్నాన్ కోట్లు' చాల హాస్యంతో నిండి వున్నది.

కె. శేషశర్మ (అయిజ)

సినిమా

శ్రీ నాగేష్ ఇంటర్‌వ్యూలో వో చోట శ్రీ శీనివాస్ (విలేఖరి) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ 'నాకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు.' అనటం చదివి నా హృదయం ఎంతో పులకరించింది. ఒక భాషానటుడు మరోభాషలో మాట్లాడుతూ—నటించటం సాధారణ విషయంకాదు. ముఖ్యంగా నా దృష్టిలో శ్రీ నాగేష్ తెలుగు చలనచిత్రసీమలో ఒరిజినల్‌గా అడుగిడిన వేళా విశేషం— అంతటి మహత్తర సంఘటన మన తెలుగు చలనచిత్ర చరిత్రలో 'సువర్ణాక్షరాల'తో లిఖించతగినది. మరో విషయం—వినోదం కోసం— కష్టాలు మరువటం కోసం—సినిమాలు జూచే హెచ్చువర్గం ప్రజలు మన ఆంధ్రలోనే కాదు. —మన భారతదేశం అన్నిరాష్ట్రాలలో హెచ్చువర్గంలో వున్నారని నా అభిప్రాయం—మంచి వినోదం తన నటనలో ముఖ్యంగా యివ్వగలిగే అగ్రశ్రేణి జాబితా నటుడు—శ్రీ నాగేష్ అనుక్షణం సహకార భావంతో మరిన్ని తెలుగు చిత్రాలలోను—యితర భాషా చిత్రాలలో నటించాలని—తన హాస్య మధుర తరంగ వీచికలలో... జీవితాలకు వెలుగుజూపే పాత్రలు నటించి మరో 'జెర్రి లూయిస్' గా ప్రపంచదేశాల సినీ ప్రేక్షకులు కొనియాడాలని వాంఛిస్తున్నాను. వారికి ఇదే నా పత్రికా ముఖ అభినందనలు. శ్రీ నాగేష్ భావాలు గురించి— క్లుప్తంగా యింటర్వ్యూ జరిపి అందించిన శ్రీనివాస్—(విలేఖరి) గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

బోగి మహాంతి సుధాకర రావు. (రాయిగర్)

ఆంధ్రసచిత్ర వారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 23—6—72
శ్రీవరీధావినామ సం॥ జ్యేష్ఠ మాస॥ శు॥ ద్వాదశి
సంపుటము : 65 సంచిక ; 44
స్థాపితము:
1908


ఆక్టింగ్ ఎడిటరు :
ఎస్. రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు - 1
విడిప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : వెన్నిరాడై నిర్మల.
(ఫోటో : అర్జునరావు)
రెండవ అట్టపేజీలో : వెంకన్నాన్ కోట్లు
కార్టూన్ సంకలనం


ఈ భూమిని ఎలా సాగు చేస్తాము? సాగుబడి కిందికి వస్తే పరిమితి తగ్గించే స్తారు కదా!
సాగుబడిలో లేని భూమి
పరిమితులపై ఆందోళన
పార్టీ మొద్దులు
ఒరిస్సా మంత్రివర్గం
నిప్పు పెట్టారా - లేక ప్రమాదమా?
వచ్చి వంటరిగా నన్ను కలుసుకోండి
ఇండోనీషియా
OOMMEN

ఆంధ్రపత్రిక సంపాదకులు



ఆంధ్రపత్రిక అధిపతి, సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు ఈనెల 8వ తేదీ గురువారం రాత్రి 8.15 గంటలకు శివసాయుజ్యం చెందారని తెలుపుటకు మిక్కిలి విచారిస్తున్నాము.

దేశోద్ధారక శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి అనంతరం 1938 లో ఆంధ్రపత్రిక ఆధిపత్యాన్ని చేపట్టి, సంపాదకులుగా, వారి ఒర ఒడిలో 34 సంవత్సరాలుగా ఆంధ్రపత్రికను, ఆంధ్ర సచిత్ర వారపత్రికను, సాహిత్య మాసపత్రిక భారతిని, అవిచ్ఛిన్నంగా, దిగ్విజయంగా నిర్వహించిన మహామహులు శ్రీ శంభుప్రసాద్‌గారు ఇక లేరు.

శ్రీ శంభుప్రసాద్‌గారు ఇప్పటికి నెల రోజులుగా అస్వస్థులుగా వుంటూ ఈమధ్య తేరుకుంటున్నట్లే కన్పించారు. అనుకోకుండా అకస్మాత్తుగా మృత్యువు ముంచుకు వచ్చింది. శ్రీ శంభుప్రసాద్‌గారు శివసాయుజ్యం చెందారన్న వార్త అందరి

శ్రీ శంభుప్రసాద్ అస్తమయం

అశనిపాతమైంది.

శ్రీ శంభుప్రసాద్‌గారు 1911 లో చిలకలూరు గ్రామంలో జన్మించారు 1923 27 బందరు జాతీయ కళాశాలలోనూ తరువాత అడయారు థియసాఫికల్ హైస్కూలులోనూ విద్యాభ్యాసం చేశారు. ఆ తరువాత 1930—32 లో శాంతి నికేతనంలో పట్టభద్రులైనారు. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర పత్రిక అధిపతిగా వుండగానే, శ్రీ శంభుప్రసాద్ ఆ సంస్థలో చేరి కొంతకాలం ఆంధ్రసచిత్ర వారపత్రికను నిర్వహించారు. వారు ఆ రోజులలో పడక కుర్చీ భావాల శీర్షిక క్రింద వ్రాసిన వ్యంగ్య వ్యాసాలు బహుజన ప్రశంసా పాత్రములైనవి.

శ్రీ శంభుప్రసాద్ కొంతకాలంపాటు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం ఆంధ్ర శాసనమండలి సభ్యులు. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సంస్థ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు.

శ్రీ శంభుప్రసాద్‌గారు దేశోద్ధారక శ్రీ నాగేశ్వరరావుపంతులు గారికి మేనల్లుడు, అల్లుడు. శ్రీ నాగేశ్వరరావుపంతులుగారి కుమార్తె శ్రీమతి కామాక్షమ్మగారికి శ్రీ శంభుప్రసాద్‌గారికి 1929 లో విజయవాడలో వివాహం జరిగింది. శ్రీ శంభుప్రసాద్‌గారికి ఇద్దరు కుమారులు చి. రాధాకృష్ణ, చి. నాగేశ్వరరావు, ముగ్గురు కుమార్తెలు చి. సౌ. లీల, చి. సౌ. నాగేశ్వరమ్మ, కుమారి రామాయమ్మ ఉన్నారు.

చిన్నప్పటి నుంచి పత్రికా వ్యాసంగం మీద వారి కున్న అభిరుచి, ఆంధ్రసాహిత్యం అంటే వారికున్న అభిమానంవల్ల, ఈ పత్రికల సంపాదకత్వాన్ని చేపట్టడానికి వారు ఏ మాత్రం వెనుకాడలేదు. అన్నింటికన్నా శ్రీ దేశోద్ధారక, కళాప్రపూర్ణ, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారిని యుగపురుషుడుగా ఎంచి; వారియందున్న భక్తి ప్రపత్తులతో ఆంధ్రజాతి వికాసానికి నెలకొల్పిన పత్రికలను జయప్రదంగా నిర్వహించడానికి శ్రీ శంభుప్రసాద్ తన జీవితం యావత్తు ధారపోశారంటే అతిశయోక్తి కాదు. ఏ ఉత్తమ ఆశయాలకోసం ఈ పత్రికలను శ్రీ దేశోద్ధారకులు స్థాపించారో, ఆ ఆశయాల సాఫల్యమే తన జీవిత లక్ష్యమన్నట్లు, అహోరాత్రాలు కృషిచేసి, ఆ కృషి చాలామటుకు సఫలం చేసుకో గలిగిన ధన్యజీవి శ్రీ శంభుప్రసాద్‌గారు.

శ్రీ దేశోద్ధారకులు శివకైవల్యంపొందిన సమయంలో ఆంధ్రపత్రిక నిర్వహణ అంత సులభ సాధ్యమైన స్థితిలో లేదు. ఎన్నో సమస్యలు, ఇబ్బందులు, కష్టాలు యెదుర్కొనవలసి వచ్చింది. అయినప్పటికీ చలించక ఆ పిన్న వయస్సులోనే గురుతర కార్యభారం పైన వేసుకుని శ్రీ శంభుప్రసాద్ గారు ముందుకు సాగారంటే వారిలో గల పట్టుదల, కార్యదీక్ష తప్ప మరేమీ కాదు. విశేషించి ఈ సంస్థ నిర్వహణలో తనొక మహా పురుషునికి వారసుడినన్న గర్వ భావం వారిని అనుక్షణం ఉత్తేజపరిచింది. అందువల్లనే అచిరకాలంలో ఆ కష్టాలన్నీ గడిచి, ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను, ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా ద్వితీయ ప్రపంచయుద్ధ సమయంలో కూడా అనేక చిక్కులు దాపురించినా సాఫీగా నడుప గలిగారు.


ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని అప్పుడు ఆంధ్రపత్రికను, ఆంధ్ర దేశానికి కేంద్ర స్థానమైన విజయవాడ నుంచి ప్రచురించాలని శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి ఆశయాలలో ఒకటి. ఆంధ్ర పత్రికను 1965 లో విజయవాడకు మార్చి ఆ ఆశయాన్ని కూడా శ్రీ శంభుప్రసాద్ గారు సఫలం చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్‌కు రాజధానియైన హైదరాబాద్ నుంచి, ఆంధ్రపత్రిక ఎడిషన్ ప్రచురించాలని, తెలంగాణా ప్రజలకు ఆంధ్ర పత్రిక తేలికగా అందుబాటులో ఉండేటట్లు చేయాలని శ్రీ శంభుప్రసాద్ గారు సంకల్పించి, అందుకు కావలసిన ప్రయత్నాలన్నీ దాదాపు పూర్తి చేశారు. ఆ సంకల్పం నెరవేరి ఇక కొద్ది కాలంలో హైదరాబాద్‌లో కూడా ఆంధ్ర పత్రిక వెలువడనున్న సమయంలో కర్కశంగా ఆ సంకల్ప సిద్ధిని చూడకుండా శ్రీ శంభుప్రసాద్‌గారు శివసాయుజ్యం పొందడం దురదృష్టం.

సంస్థ ఆధిపత్యాన్ని ఎంతటి కట్టుదిట్టంగా సమర్థంగా నిర్వహించారో, పత్రికా సంపాదకత్వాన్ని కూడా, అంతటి ప్రతిభా సమన్వితంగా వారు నిర్వహించారని వేరే చెప్పవవసరం లేదు. దేశ స్వాతంత్ర్యోద్యమంతో ఆంధ్రపత్రిక మమైకమై, ఆ స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పత్రికగానే ప్రసిద్ధికెక్కింది. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆంధ్రపత్రిక, ఒక పార్టీ పత్రికగా నడవవలసిన అవసరం లేదని, ఉన్నత ప్రమాణాలు నిలుపుకుంటూ స్వతంత్ర దృక్పథంతో మంచి చెడులను అవి కాంగ్రెస్ పార్టీవైనా మరెవరివైనా నిష్పాక్షికంగా నిష్కర్షగా విమర్శించగల పత్రికగా సాగాలని నిర్ణయించిన ధీశాలి. ఈ పరవడిలోనే ఆంధ్రపత్రిక నడుస్తున్నదని వేరే చెప్పనవసరం లేదు.

సంపాదకులు శ్రీ శంభుప్రసాద్‌గారు ఇటీవలికాలం వరకు అంటే అస్వస్థులుగానంత వరకు, వ్రాసిన సంపాదకీయాలు భావనా పటిమ గలిగి, ఆలోచనలు రేకెత్తించేవిగా ఉన్నవనడం స్వోత్కర్ష గాదు. ఏ విషయానైనా నిష్కర్షగా, మాటిగా చెప్పడం వారి స్వభావం. ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'తెలుగు వెలుగులు' శీర్షిక క్రింద వారు పుంఖానుపుంఖంగా వ్రాసిన వ్యాసాలలో కూడా ఇది స్పష్టంగా కన్పిస్తుంది.

ఒక్కొక్కప్పుడు వారి పలుకు వజ్ర కాఠిన్యంగా ఉన్నా వారి మనస్సు మాత్రం

(64వ పేజీ చూడండి)



కారు టాంక్ బండ్ మీద వేగంగా పోతోంది. చల్లగాలి శరీరాన్ని హాయిగా తాకుతోంది.

చీకటి పడి చాలా సేపయింది. కాని—ఇంకా నగరం నిద్రపోవటం మొదలు పెట్టలేదు. యాంత్రికమైన నగర జీవితంలో కేవలం నిద్ర తప్ప మరేవిధమైన 'రిక్రియేషన్'కి నోచుకోని సగటు మనుషులు; సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని పగలు రాత్రి భేదం తెలియని గుహల్లాంటి ఆఫీసు కిటికీల్లోంచి, ఫ్యాక్టరీ (పొగమూరిన) పై అద్దాల్లోంచి మాత్రమే చూడగల అతి సామాన్యులు; రెక్కలమీద బ్రతికే కష్టజీవులు, నికృష్ట జీవులు మాత్రమే రోడ్ల మీద నుండి తప్పుకుని ఇళ్ళు పేరుతో తాము ఉండే కొంపల్లోకి చేరి నిద్ర ఉపక్రమించి నగరంలో రోడ్లు కేవలం కార్లు గల వాళ్ళకి రాత్రి పూట షికార్లు కొట్టగల ఓపిక, స్తోమతు వున్నవాళ్ళకి వదిలేసిన వేళ—అది.

అప్పుడే ఉదయం అయింది కేవలం కార్పొరేషన్ లైట్లకి, బారుల్లోకి వెళ్ళే వాళ్ళకి మాత్రమే.

'ఒకటి, రెండు, మూడు......' ప్చ్! లెక్క తప్పింది. గర్వంగా నిలబడ్డ ఆ మెర్క్యురీ లైట్లని లెక్క పెట్టాలన్న నా ప్రయత్నం ఏనాడూ కొనసాగలేదు. ఎంత మెల్లగా పోనిమ్మన్నా, పోచయ్య కారు మేఘాలమీదే నడుపుతాడు.

ఎన్నాళ్ళనుండో అనుకుంటున్నాను—ఓ రోజు సాయంత్రం నడిచి ఈ టాంక్ బండ్ మీద లైట్లు లెక్కపెట్టాలని. అమ్మో! అంత దూరం నడవటమే!

ఎందుకొచ్చిన శ్రమ. అన్నయ్య నడిగితే సరి తెలుస్తుంది. ఇంటికి పెద్దవాడై పెంపుడు వెళ్ళేందుక్కూడా అర్హత లేక పోయిన వ్యక్తి వాడు! ఈ లైట్ల సంఖ్య కాదు వీటి అన్నయ్యలైన (వాడిలాగానే పెంపుడు వెళ్ళలేక చిన్న రోడ్ల మీద ఏడాదికో నాలుగైదుసార్లు ఊపిరి పీల్చే) వాటి సంఖ్య చెప్పగలడు. వీటి నిష్పత్తి ఎంతో తెలుసుకోవాలనే నా కుతూహలం.

కారు బారు ముందు ఆగింది. ఎప్పటిలాగా పార్కింగ్ స్పేస్‌లో ఆపేడు పోచయ్య.

'పోచయ్యా! పెద్దయ్యగారింటికి వెళ్ళి వాళ్ళని హాస్పటల్‌కి తీసుకెళ్ళు. ఒంటిగంటకో మాటు ఇక్కడికి రా. అంతవరకు

వాళ్ళ సంగతి చూడు.'

పోచయ్య కళ్లు మెరిసేయి. ఈ రాత్రి అంతా మేలుకోవాల్సి వస్తుందని వాడు బాధపడటం లేదు. రోజూ బారు ముందు కార్లో పడి నిద్రపోవటం కన్నా వాడికీ జాగారం ఎక్కువ సంతోషం ఇస్తున్నట్లుంది. ఫూల్! సెంటిమెంటల్ ఫూల్!!

నేను పెంపుడు వచ్చేవరకు, ఇంకా సరిగ్గా చెప్పాలంటే నన్ను పెంచుకున్న 'నాన్న' చచ్చేవరకు అన్నయ్య అంటే ఎవరో, వదిన అంటే ఎవరో తెలియని ఈ పోచయ్యకి ఈ నాలుగేళ్లల్లో వాళ్లంటే ఎందుకు అంత ప్రేమ పుట్టుకొచ్చిందో అన్నది నాకు జవాబు తెలియని ప్రశ్న. నా వాళ్ళని అభిమానిస్తున్నట్లు కనపడితే నేను పొంగి పోతానని నటన కాబోలు. రాస్కెల్స్, అంతా బ్రతక నేర్చిన వాళ్ళే!

మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. స్కౌండ్రల్! కనీసం సభ్యత కోసమైనా 'అయ్యో నేను వెళ్ళిపోతే మధ్యలో మీరు 'అవుటు' అయితే తీసుకువెళ్ళటానికి ఎవరుంటారు' అన్నాడు కాదు.

నావాడన్న అభిమానం లేదు.

నా పిచ్చిగాని స్వంత అన్నయ్యకే లేని అభిమానం పోచయ్యకి ఎందుకుండాలి?

అన్నయ్యకి మటుకు అన్నయ్య ఎంత హాయిగా మాట్లాడుతాడు!

'నీ డబ్బూ వద్దు ఏం వద్దు. ముందు నీ సంగతి చూసుకో!'

ఇవాళ మాత్రం! 'దానికి రాసిపెట్టి వుంటే బతుకుతుంది. లేదూ, నా కష్టార్జితంతో దాని నోట్లో ఇంత మట్టి పోస్తాను.'

ఏమిటా మాటల అర్థం? నా డబ్బు అంత అంటరానిదా? పోతే, నా సంగతి ఏమిటి చూసుకోవాలి? ఇప్పుడు నాకేమయ్యిందని? త్రాగటం మించి నేనేం చెడిపోలేదే! నిజమే. త్రాగుతాను. అదీ హద్దులవరకే. త్రాగకపోతే నేనేం వ్రాయలేను. కథలు వ్రాయటం తప్పించి నేనింకేం చెయ్యలేను. అదే నా కాలక్షేపం వ్యాపకం. ఉద్యోగం చెయ్యాల్సిన కర్మ పట్టనివాడికి మరో హాబీ, వ్యాపకం వుండితీరాలి. నాకు రచనలు చెయ్యటం. అంతే!

రచయితగా నేను చాలా మందికి తెలుసు. వదినకి నేనంటే, నా రచనలంటే ఎంత అభిమానం! అయితేనేం, అన్నయ్య మాటల్నే ఆవిడ ఎప్పుడూ సమర్థిస్తుంది.

'మీ అన్నయ్య అన్నారని నువ్వు బాధ పడటమే కాని, ఎందుకు అన్నారో ఒక్క మాటయినా ఆలోచించవేమిటయ్యా. నిన్ను పెంపుడిచ్చింది నీ డబ్బు వేం తినటానికా? నువ్విలా ఖర్చు పెట్టటానికా?'

'అది కాదొదినా? ఎంత ఖర్చు పెడితే మాత్రం తరిగిపోతుందా? మీరూ తీసుకోటానికి నిరాకరించే డబ్బు నేను తగలెయ్యటానిక్కూడా పనికిరాక పోతే ఇంకెందుకు చెప్పు?'

'ఎంత ఖర్చు పెడుతున్నావన్నది కాదయ్యా సమస్య. ఎట్లా ఖర్చు పెడుతున్నావన్నది. మా సంగతి, నీ సంగతే కాని యామిని సంగతి నువ్వెందుకు ఆలోచించవు?'

'బావుంది చెల్లెలుమీద ప్రేమ. యామినికి మాత్రం నేనెందుకు ఖర్చు పెట్టను. ఆవిడకేం లోటు చేసేనొదినా?'

వదిన తమాషాగా నవ్వుతుంది నేనా మాట అంటే.

'అవును. డబ్బు విషయంలో యామినికేం లోటు?'

'వళ్ళు మండుతుందొదినా అట్లాంటి వ్యంగ్యం వింటే. అంటే, ఇంకేదో విషయంలో ఉందనే కదా లోటు. ఏమిటా లోటు?'

'గోపీ! ఇది చాలా విచారకరమైన విషయమయ్యా. ఏమిటి లోటు? అని నన్ను అడుగుతున్నావు. ఏమని చెప్పను? ఇలాంటి విషయం నేను చెప్పాల్సి వస్తుందనుకోలేదు. రచయితవి, మనిషి మనస్తత్వాన్ని వివిధ కోణాల్లోంచి పరిశీలించగల నేర్పుకలవాడివి. యామిని కళ్ళల్లో మెరిసే భావం గమనించలేవూ? అది చేతనయితే ఈనాడు — ఏంలోటు చేసేనొదినా— అని నన్ను అడగవు.'

అప్పటినుండి చూస్తున్నాను యామినిని పరిశీలనగా. నేను వచ్చేటప్పుడు రోజూ యామిని కళ్ళల్లో భావం చదవటానికి ప్రయత్నిస్తూనే వున్నాను. నాకు కనపడే భావం ఒక్కటే. నన్నొదిలి బార్‌కి వెళ్ళకపోతే బ్రతకలేవా?

మొన్నొకరోజు అడిగింది.

'నేనూ రానా?'

ఆ కళ్ళల్లోకి చూసేను. చిత్రమైన భావం! నాకేం బోధపడలేదు.

నవ్వేను. 'అంత కోరికగా వుంటే రా! నీ కోరికలకి. అభిప్రాయాలకి నేనేనాడూ అడ్డు చెప్పను.'

'అబ్బే. ఊరికే అన్నాను వెళ్ళిరండి.'

'నాకు తెలుసు. నేను వద్దంటానేమోనని నీ భ్రమ. లేదూ, నువ్వుకూడా వస్తానంటే నేనూ మానేస్తానేమోనని. అంతేనా? పిచ్చి యామినీ, నన్నింకా అర్థంచేసుకోలేదూ?'

లోపలికి వెళ్ళబోతుంటే నాముందొక కారొచ్చి ఆగింది.

'మమ్మీ, పాపా. బై! బై!'

'బై, బై, గుడ్డీ!'

ఆ పాప ముచ్చటగా వుంది. తల్లిదండ్రులూ ముచ్చటగానే వున్నారు. ముచ్చటగా లేనిది ఒక్క విషయమే. అంత చక్కటి బిడ్డని ఇంట్లో ఆయాకి వదిలి వీళ్ళిద్దరూ అర్థరాత్రి దాటేవరకు బార్‌లో భజన చేస్తారన్న నిజమే!

అతగాడిని చూస్తే వళ్ళు మండింది. అందమైన భార్య, ముద్దులు మూటకట్టే కూతురు — ఏం తక్కువని ఇట్లా తిరగటం?

పగలు శ్రమపడి ఇంటికొచ్చిన తర్వాత హాయిగా భోజనంచేసి ఏ పడక కుర్చీలోనో విశ్రాంతిగా వారి కూతురుతో — ఆడుకుంటూ, భార్యతో కబుర్లు చెప్పుకుంటూ కూర్చోటం— ఎంత చక్కటి సన్నివేశం! నిత్యనైమిత్తికాల మధ్య కొట్టుకులాడే ఈ నిస్సారమైన జీవితాల్లో, వివాహం మనిషికి ప్రసాదించే అందమైన ఆనందం అది. దానిని అనుభవించలేనివాడు కేవలం...ప్చ్— జాలి పడటం తప్ప అతని దురదృష్టాన్ని మాటల్లో చెప్పలేం.

అవునూ, అతనికి బుద్ధిలేకపోతే పోయింది. స్త్రీ (తల్లి) అయివుండి ఈవిడకేమిటీ పాడుబుద్ధి? నాగరికత మనకి ప్రసాదించిన కొన్ని వికృతాల్లో — స్త్రీ తన రూపాన్ని సమాన హక్కులపేరిట అసహ్యం చేసుకుని, పురుషుడు తనని అన్యాయం చేస్తున్నాడన్న కసితో అతని జీవితాన్ని అనుకరించే ప్రయత్నంలో తన స్థానంనుండి పతనమై ప్రపంచాన్ని, భావితరాన్ని సక్రమమైన మార్గాల్లో నడిపించాల్సిన గురుతరమైన బాధ్యతను విస్మరించి వక్రమార్గాల్లో జీవి

క్వాలిటీ

తాన్ని తగలేసుకోవటం— వకటి!

అకస్మాత్తుగా గుండె ఒకమాటు లయ తప్పింది. నా జీవితంలో లోటు ఏమిటో కొట్టొచ్చినట్లు కనవడింది!

అందుకే యామిని ఆ వంటరితనం అనుభవిస్తున్నట్లుంటుంది. అందుకే, అన్నయ్య కూతురు నీరజ అంటే అంత అభిమానం. నీరజ హాస్పిటల్లో వున్న ఈ రెండురోజులనుండి యామిని అక్కడే నిద్రాహారాలు మానుకుని జాగరం చెయ్యటం వెంకటేశ్వరస్వామికి ముడుపు కట్టటం— ('ఈ అంచాలేమిటి యామినీ! నీ పిచ్చిగాని, దేవుడంటూ ఎవడూ లేడు. ఉంటే ఇన్ని అనర్థాలని ఎందుకు సృష్టిస్తాడు?' అన్న నామాటలువిని భయంగా నావైపు చూసి గబగబా లోపలికివెళ్ళి చెంపలు వేసుకుని ముడుపు 'బరువు' పెంచింది. పూర్ విమెన్! వాళ్ళని ఎవ్వరూ మూర్ఖత్వంలోంచి బయటకి తేలేరు!) వీటన్నింటి వెనుక మాతృత్వంపైన అమితమైన ఆకాంక్ష, ఒక్కమాటుగా నాకు గోచరించేయి.

డామిట్! ఉన్నాడున్నాడని ఇంతమంది ప్రార్థించే ఆ దేవుడు యామిని మొర ఎందుకు ఆలకించలేదు? కొంపతీసి ఫామిలీ ప్లానింగ్ నినాదాలు అతగాడికూడా విన పడ్డాయా?!

'ఓ దేవుడా! నీ అభిప్రాయం. అదే అయితే దాన్ని చంపేసుకో! లేకపోతే కొన్నాళ్ళకి ఫామిలీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఎత్తేసి కొన్ని వేలమంది డాక్టర్లకి రిట్రెంచ్‌మెంట్ ఇచ్చి, ఇప్పుడున్న ఇంజనీర్లకి తోడుగా అఫెూరించమని పంపించాల్సి వస్తుంది. సో, డోన్ట్ డూయిట్!'

అర్థంలేని నా ఆలోచనలకి నాకే నవ్వు వచ్చింది.

రోజూ నేను కూర్చునే టేబుల్ ఖాళీగా వుంది. హోల్లో ఆ టేబుల్‌కి ఓ ప్రత్యేకత వుంది. విడిగా, వెలుతురు చాలా తక్కువగా పడేచోట వుంటుందది.

బేరర్ రాంచందర్ వచ్చి విష్‌చేసి నిల్చున్నాడు. నేను తలవూపేను. అంతే.

ఈ నాలుగ్గోడల మధ్య నున్న ఈ ప్రపంచంలో ఓ తమాషా వుంది. ఇక్కడ బేరర్లు అతిముఖ్యమైన ప్రాణాలు. పెద్ద పెద్దవాళ్ళకి (బయట సగటు మనిషి ఇంటర్వ్యూకోసం కొన్ని రోజుల తరబడి ప్రయత్నించినా ఇవ్వని వాళ్ళకి) బేరర్లు ఇక్కడో విధమైన ఆత్మబంధువులు. వీళ్ళ చిరునవ్వులూ, మాటలూ వాళ్ళకి అతి ప్రత్యేకం. వాళ్ళ సాంఘిక జీవితాల తెరల మాటున, వ్యక్తిగత జీవితాల్లోవున్న చీకటి ప్రదేశాలు, పల్లాలు — ఇవన్నీ ఈ బేరర్లకి సుస్పష్టం! అయినా వినయం నటన!!... అంతానటనే...నాగరికతచేతిలో కీలుబొమ్మలు ఈ వాతావరణంలో మనుషులు.

రాంచందర్‌కి నా అలవాటు తెలుసు. క్షణంలో సామ్రాగి తెచ్చిపెట్టేడు. గ్లాసు లోకిపోసి వినయంగా నించున్నాడు.

వెళ్ళమన్నట్లు సౌంజ్ఞచేసి గ్లాసు చేతిలోకి తీసుకుని ఓ గుటక వేసేను.

అంతదాకా మనసును ఆవరించిన సమస్యలన్నీ ఒక్కమాటుగా మాయమైపోయి నట్లనిపించింది. కొత్త వుత్సాహం అణువణువునా ప్రవహించింది.

బయట నేను చూసిన దంపతులు వచ్చి నా ప్రక్కనున్న కుర్చీలో కూర్చున్నారు. ఆ కుర్చీల్లో రోజూ ఎవరెవరో కూర్చుంటారు. ఒక్కొక్కప్పుడు ఖాళీగానే వుంటాయి. ఎవరెవరు ఏ రోజు కూర్చున్నారో నేనెప్పుడూ గమనించలేదు.

ఈ దంపతుల్ని అక్కడ చాలామాట్లు చూసేను కాని ఎప్పుడూ పరీక్షగా గమనించలేదు. చూడగా వాళ్ళు చాలగా నిత్యం వచ్చే ఖయ్యాం వంశీకుల్లాగానే వున్నారు. అయితే వాళ్ళిద్దరూ వచ్చి నా పక్క కుర్చీల్లో కూర్చోవటం అదే ప్రథమం. అప్పుడే నాకో చక్కని అవకాశం చిక్కింది—మనిషి లోపలి మనసు 'క్వాలిటీ' ఏమిటో తెలుసుకోవటానికి. అదే ఇప్పుడు నేను చెప్పబోయేది.

రాంచందర్ వచ్చేడు. మౌనంగా, వినయంగా నిల్చున్నాడు. అతగాడు—పేరేమిటో గాని ఆవిడ 'డియర్' అనే పిల్చింది — కనుక—డియర్ మౌనంగా తలూపేడు. సో, పాతపక్కు లేనన్నమాట అనిపించింది మరింతగా. కాని గట్టిగా నిర్ణయించుకున్నది ఆవిడ — పేరేమిటోగాని ఆయన 'డారింగ్' అనే పిల్చేడు—కనుక—డారింగ్—అలవాటుగా నైపుణ్యంతో గ్లాసుల్లోకి





పోసి సోడా కలపటం చూసిన తర్వాతే!

అప్పటిదాకా మ్యూజిక్‌తో చంపుతున్న మేనేజిమెంట్ అలవాటైన ఎనౌన్స్‌మెంట్ చేసింది.

'మోనా' పేరు వినపడగానే జనాల్లో కలకలం హోరులాగా రేగింది.

అన్ని కళ్లు వేదికమీదకి దృష్టి సారించేయి. అక్కడొక 'స్పాట్‌లైట్' మూలగా ప్రసరింపబడుతోంది. మ్యూజిక్ కొంచెం కొంచెంగా ప్రారంభమై తారస్థాయికి చేర అకస్మాత్తుగా ఆగిపోయింది. లైట్ వేదిక మధ్యగా పడింది.

అక్కడవుంది మెరుపు, వసంతం, అన్ని జతలకళ్ల యజమానుల వూపిరి, దివి నుండి భువికిదిగిన అప్సర—మోనా!

(గమనిక: ఇది నా అభిప్రాయంకాదు. అక్కడికి నిత్యం వచ్చే యాత్రికుల అభిప్రాయాల్లో సగటు భక్తిభావం.)

నాలుగైదు నెలలనుండి ఈ మోనాని చూస్తూనే వున్నాను. అంతకుముందో పోనా, రేంపికో పోనా — ఎవరైనా వీళ్లందర్లోనూ అందం వుందంటే ధస్తే వొప్పుకోను. అందమేకాదు అందమైన అవయవ సౌష్టవం (వీళ్ళు ప్రదర్శించేది అదేకనుక) కూడా లేదని చెపుతాను.

క్వాలిటీ

వీళు చేసే ఈ నాట్యం పేరేమిటో, దానిని లాక్షణికులు ఏవిధంగా చెప్పేరో నాకు తెలియదు. కాని ఇదే కనుక 'కేబరే' అయితే దీన్ని వీళ్లకన్నా—మొన్నామధ్య ఒకానొక జిల్లా ముఖ్యపట్నానికి వెళ్ళినప్పుడు అక్కడ కలెక్టర్‌గారితో ఓ ఎమ్యూజ్‌మెంట్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొన్నప్పుడు చూసిన 'రికార్డింగ్ డాన్స్' చేసిన సత్యవతి, బాలామణి — ఎన్నోరెట్లు ఎఫెక్టివ్‌గాచేసి ప్రజలను తమ అంగాంగ ప్రదర్శనలో రంజింప చెయ్యగలరని ఘంటాపథంగా చెప్పగలను.

కాకపోతే వాళ్లు రాజమండ్రి, అనకాపల్లి నుండి వచ్చినవాళ్ళు ఈ మోనా (లేక పోనా...) వాళ్లు బొంబాయి (లేక ఢిల్లీ లేక కలకత్తా...) నుండి వచ్చిన వాళ్లు (ట!). మనం నమ్మమేమో అన్న నమ్మకం కొద్దీ వీళ్ళు కేవలం హిందీ పాటల కేబరేనే చేస్తారు. లేకపోతే 'కేబరే తత్వం' తెలుగు భాషలో లేదన్న గాఢమైన అభిప్రాయం వీళ్ళకి వుండివుండాలి!

'రారా నా ప్రియా!

అప్పుడే రాత్రి పన్నెండు గంటలు కొట్టేరు. జంటలన్నీ గూళ్లు చేరిపోతున్నాయి. చంద్రుడు కూడా ఒంటరితనం భరించలేక తారని వెతుక్కుంటూ వెళ్లిపోతున్నాడు.

ఇంకా నువ్వు రావెందుకని?

ఈ వెన్నెల నా శరీరంలో ముళ్ళు గుచ్చుతున్నది. త్వరగా వచ్చి, ప్రియా, నీకౌగిలిలోకి నన్నుతీసుకుని ఈ వెన్నెల బాధి నుండి నన్ను తప్పించు. నీ స్పర్శకోసం తపిస్తున్న నాకీదుస్తుల స్పర్శ భరించలేనిదిగా వుంది.

ప్రియా, వెంటనే వచ్చెయ్యి!'

ఇది ఆ పాట భావం. ఆ పాట సంగతి ఎట్లా ఉన్నా నా ప్రక్కనున్న జంట నన్ను బాగా ఆకర్షించింది. ఆవిడ (డార్లింగ్) అలంకరణ కొంచెం అటూ ఇటూగా మోనాతో పోటీ పడుతున్నట్లుగా ఉంది.

సారీ, మోనా అలంకరణ గురించి చెప్పనే లేదు కదూ? ఏమని చెప్పను? నేను చెప్పటం మొదలుపెట్టి పూర్తి చేసేలోపల మోనా పుట్టినప్పటి దుస్తుల్లో వుంటుంది కనుక ఆ ప్రయత్నం నేను చెయ్యను.

వాళ్లు మరింకేమి పట్టనట్లు కబుర్లు చెప్పుకుంటున్నారు— ఇంగ్లీషులో.

'డార్లింగ్! మరి కొంచెం పోయి.'

'ఓ డియర్! నా భాగం కూడా నువ్వే తాగేస్తున్నావు. మరి నాకు?'

ఈ మాటలని డార్లింగ్ ముసి ముసిగా నవ్వింది. ఆ మాటల్లో నవ్వాల్సింది ఏమిటో నాకు బోధ పడలేదు.


'డార్లింగ్, నువ్వు ఎంత అందంగా ఉన్నావో తెలుసా? ఈ క్షణాన ఆ మోనాని పక్కకు నెట్టేసి, ఆ స్థానంలో నిన్నుంచా లనిపిస్తోంది.' అన్నాడు డియర్ మత్తుగా ఆమెవైపు చూస్తూ. ఆ మత్తు ఆమె అందం మూలంగా కలిగిందే ననుకు.

'యూ నాటీ !'

(క్షమించాలి. ఈ మాటల్ని తెలుగులోకి మిగతా వాటిలా అనువదిస్తే అందం పోతుందని కాదు గాని సరైన వాడుక పదాలు దొరకలేదు)

మొగుడూ పెళ్ళాల 'స్వీట్ నథింగ్స్' కి వాళ్ళింత మంచి చోటు ఎన్నుకునందుకు నాకు ఆనందం కలిగింది.

'గుడ్‌నైట్'ని పగలుకూడా వీళ్ల పెంపకంలో ఉంచకుండా ఏ బోర్డింగ్ స్కూల్లోనో



చేర్పిస్తే, ఆ పిల్ల భవిష్యత్తుకు మంచి దనిపించింది.

నాకే కనుక గుడ్డీ లాంటి కూతు రుంటే?...

ఆలోచనల్లో పడి పొరపాటున డార్లింగ్ కాలు తొక్కేను.

'అబ్బా!'

'ఏమైంది?' డియర్ ఆత్రుతగా ప్రశ్నించేడు.

అప్పుడు కాని తెలియలేదు వాళ్ళు స్వచ్ఛమైన తెలుగువాళ్ళని.

'క్షమించండి, పొరపాటు జరిగింది.'

నా క్షమాపణ విని యిద్దరూ 'ఫరవాలేద'ని ఇంగ్లీషులో నొచ్చుకున్నారు.

ఇంతలో 'ఓహ్' అన్న శబ్దం అనేకమైన గొంతుల్లోంచి వెలువడి ఏకమై ప్రతిధ్వనించింది.

అటు చూసేను.

మోనా వేదిక దిగి నలుగుర్లోకి వచ్చేసింది. అంత మాత్రంచేత అందరూ 'ఓహ్' అనలేదు.

'ఓహ్' అన్న శబ్దానికి శబ్దరత్నాకరంలో అర్థం ఏమిచ్చేడో నాకు తెలియదు గాని, ఇక్కడ మోనా ఏ కుర్చీ చేతిమీదో కూర్చుని అందులోవి శాల్తీమీదకి వాలినప్పుడో, అరవైల్లో ఉన్న ఏ 'యువకుడి' తలమీద మృదువుగా మొట్టినప్పుడో, మరో వృద్ధబాలుడి చెంప మీద ముద్దు పెట్టుకున్నప్పుడో మిగతా అనూయాపరుల నుండి అసంకల్పితంగా వెలువడే నిస్పృహకి శబ్దరూపం అని నా అర్థం.

'రారా నా ప్రియా!'

మోనా వో వ్యక్తి దగ్గరికి వెళ్ళి చెయ్యి అందించింది. అతను ఆత్రంగా చెయ్యి అందుకుని లేచేడు. ముందుకో అడుగు వెయ్యగానే మోనా అలవోకగా మెలి తిరిగి చెయ్యి విడిపించుకుని మరోతని దగ్గరకు వెళ్ళింది. ఇతను 'ఉస్సు' రంటూ కుర్చీలో కూలబడి పోయాడు. (అన్నట్టు మళ్ళీ ఓ ఓహ్!')

'...త్వరగా వచ్చి నీ కౌగిటిలోకి తీసుకుని...'

కుర్చీ వెనకగా వెళ్ళి అతనిమీద చేతులు వేసి కౌగలించుకున్నట్టు అభినయించింది. (ఓహ్!!)

అతను ఆమె వైపు చూసేడు. అతని కళ్ళు ఎర్రగా మండిపోతున్నాయి. కేవలం అతను త్రాగిన పానీయం మూలంగానే అని

ముకోసు. మనిషిలోని మనిషి ఆ కళ్లల్లో ప్రతిబింబించింది. సభ్యత మరచిన కోరిక, వాంఛ ఆ రెండు కళ్లల్లో నృత్యం చేసేయి.

'కమాన్ స్వీటీ!'

అతనామెను తన చేతుల్లోకి తీసుకునే టందుకు ప్రయత్నించేడు.

మోనా మాట్లాడ లేదు. వద్దన్నట్టు గోముగా చూసి తల తిప్పింది.

ఇట్లాంటి వాళ్ళని కొన్ని వందల మందిని చూసి వుంటుంది ఆమె. మగవాడి లోని కోర్కెలు, బలహీనతలు—వీటి గురించి మగవాడికన్నా ఎక్కువ తెలిసి వుంటుంది మోనాకి. కనుకనే అతని చేతుల్లోంచి తప్పుకోగలిగింది.

అప్పుడు మొదలైంది అసలు కథ!

'...ఈ దుస్తుల స్పర్శ భరించలేనిదిగా ఉంది!'

మోనా ఒక్కొక్కటే తీసేస్తోంది వంటి మీద నుంచి.

చుట్టూ చూసేను. అందరి కళ్ళల్లో ఒకటే కోరిక! అందరి ముఖాల్లో ఒక్కటే భావం!!

మనిషి ప్రశాంతంగా జీవించటానికి కావలసిన నైతిక సూత్రాలని వీళ్ళంతా గుమ్మం బైటే వదిలిపెట్టి వచ్చేరని తెలుసుకున్నాను.

వ్యక్తిలోని 'హైడ్' ఎట్లా బయటికి

క్యాబరే

వచ్చి విహారం చేస్తాడో అర్థం అవుతుంది అక్కడ. ఈ 'హైడ్'ల లోనే నా కథలకి పాత్రలు దొరుకుతారు.

ఇదంతా నేను రోజూ చూస్తున్నదే. ఈ నైచ్యం నా చుట్టూ రోజూ నర్తిస్తున్నదే.

కనుక నా సంగతికేం గాని, మొగుడితో పాటు వచ్చి నిరభ్యంతరంగా తాగేస్తున్న డార్లింగ్ మోనా కేబరేని ఏంతగా ఆస్వాదించగల దన్నది ప్రశ్న!

డార్లింగ్ వైపు చూసేను.

ముఖంలో ఎటువంటి భావం లేదు. అటే చూస్తోంది.

పక్కన మొగుడు కుర్చీలో రెండు అంగుళాలు పైకి లేచి కూర్చున్నాడన్న నైనం ఆ పిల్లకి తెలియదా?

తెలియదనుకోవటం అమాయకత్వం. తెలిసే వుంటుంది. ఆమె చెయ్యి అతని చేతిలో నలుగుతోంది.

నా దేశంలో నీతి నశించిందని, మనిషి పతనమైపోయాడని నేను బాధపడను.

ఏ దేశంలోనూ ఈ పతనాన్ని హర్షించను. నేను బూజుపట్టిన భావాలు కలిగిన వాడినైతే అవ్వొచ్చు. పాత మనిషినని ఒప్పుకుంటాను. అంతే కాని నాగరికతపేర మనిషి— సుఖజీవనానికి కావలసిన కనీస

మైన నీతిని వదులుకుని — పతనమైపోవటం నేను భరించలేను. పురుషుడి శృంగార భావాలకి కేంద్రం ఒక ఆడది మాత్రమే అయివుండాలని నా మతం. (ఆడదానికీ అక్కరలేదు. దానిని మొగుడు 'విశాల హృదయం'తో అర్థం చేసుకునే సరికొత్త (మనుషులతో) ప్రపంచం రావాలనే సిద్ధాంతాలని (బోధించే మనుషుల్ని) నేను అసహ్యించుకుంటాను.

మోనా గుడ్డలు ఒక్కొక్కటే పోతున్నాయి. కొందరు వాటిని పదిలంగా, ప్రాణప్రదంగా పిచ్చి తమకంతో వాటిని ముద్దు పెట్టుకుంటున్నారు.

ఈ పతితులమధ్య, వీళ్ళ వాంఛలకి ఆలంబనగా దారుణమైన వాతావరణంలో (నగ్న)నృత్యం చేస్తున్న మోనా— స్త్రీ— ముఖంలో నవ్వు చెరగలేదు.

అది నవ్వుకాదు!

భయంకరమైన యాతనతో మృత్యువుతో సల్పిన తీవ్రపోరాటంలో ఓడిపోయిన మనిషికి శవరూపంలో పెదవిమీద కలిగిన వికృతమైన వంకర అది!

మోనా తన శరీరంమీది దుస్తులు తీస్తున్నట్లు అనిపించలేదు నాకు. మన చుట్టూ వున్న సమాజంలో చూడటానికి ఇష్టపడని కొన్ని నిజాలచుట్టూ మనం కట్టిన తెరలు తొలగిస్తున్నట్లనిపించింది. ఆ తెరల మాటున మనం దాచుకున్న హేయమైన బీదరికం, ఆకలి, ఆర్తి... ఇవన్నీ వికృతమైన తమ రూపాల్లో ప్రత్యక్షం అయినాయి.

కాకపోతే మోనా ఎందుకు చేస్తుంది నృత్యం?—అదీ రాంచందర్ ఎదురుగా!

అతనామె భర్త అని నిన్ననే నాకు తెలిసింది.

భర్తముందే నలుగురిలో ఓ స్త్రీ నగ్న నృత్యం! భర్త పక్కన కూర్చుని మరో స్త్రీ దానిని ఆనందించటం!!

మనం మాత్రం మిగతా దేశాలతో సమానంగా ప్రగతి సాధించలేదని ఎవరనగల రిప్పుడు?

నాకు మోనామీద, రాంచందర్‌మీద కోపం రాలేదు. జాలి కలిగింది.

వాళ్ళిద్దరూ ఆకలికి, పేదరికానికి బానిసలు.

సమాజం ఏర్పరిచిన తెరల వెనకనున్న

'మరోజాతి' చేతుల్లో ఆడే పేద 'కీలు బొమ్మలు.'

నేను కోపగించుకోవలసినది వృద్ధులైనా సంఘంలో లబ్ధప్రతిష్ఠులైనా ఈ నాలు గ్గోడల మధ్య తమ బలహీనతలని, కామాన్ని, వాంఛల్ని ప్రదర్శించుకోవడానికి సిగ్గుపడకపోగా, తమ 'గొప్పతనం'తో 'మోనా'లని సృష్టించే ఈ'మరోజాతి'మీద.

'ఓహ్ !...ఓహ్...ఓహ్...'

ఈ మాటు ఈ మాటకి అర్థం వేరు.

వేదిక మీద వెలుతురు అతి తక్కువ అయింది. మోనా శరీరం మీద ఒంటి పొర మిగిలింది.

తర్వాత జరిగేది నాకు తెలుసు. మొత్తం లైట్లు ఒక్కమాటు ఆగిపోతాయి. ప్రజల కోరికపై అది చివరి ప్రదర్శన!

మోనాని చూడాలనిపించలేదు.

డార్లింగ్ వైపు చూసేను. (డియర్ దాపావు కుర్చీలోంచి లేచి నిల్చున్నాడు)

ఒన్, టూ...

'ఓహ్!!' కట్టు తెగిన ఆవేశం వెల్లువలా ఉరికింది. హాలు ప్రతిధ్వనించింది.

లైట్లు ఆరిపోయాయి.

ఆ క్షణంలో డార్లింగ్ కళ్ళలో వో చిత్రమైన భావం మెరిసింది. (అప్పుడు ఆమెకూడా నాలాగా మోనా వైపు చూడక డియర్ వైపు చూస్తోంది.)

వెంటనే లైట్లు వెలిగేయి.

మోనా అంతర్ధానమైపోయింది. వాతావరణంలో అంతదాకా ఉన్న 'టెన్షన్' పోయింది. మనుషుల్లో ఉత్సాహం చోట్లో నిస్పృహ చోటు చేసుకుంది. రాక్షసమైన ఆనందం అనుభవించిన 'హైడ్'లు మళ్ళీ 'జకిల్' రూపాల్లోకి మారిపోయే ప్రయత్నం ఆరంభించేరు.

డార్లింగ్ కళ్ళల్లో మెరిసిన ఆ భావానికి అర్థం ఏమిటి?

నాలో చాలా ఆలోచనలు కలిగేయి. కాని ఏదీ ఆ భావానికి సరిపోయినట్లు భావించలేకపోయాను.

'నేను పక్కనున్నాక నీకు మరో జడది కావలసి వచ్చిందా?'

'ఊహూ, అది కాదు.'

'పుల్ల కూర రుచి ఎందుకు?'

ఇదీ కాదు.

'మగవాళ్ళకున్న ఈ బలహీనత చూస్తే అసహ్యం వేస్తోంది డియర్.'

ప్స్.

ఆ చూపులో (ఈ మూడింటిలో ఉన్న) అసహ్యం కంటె మరో ఉదాత్తమైన భావం కేవలం స్త్రీలోనే ఉండే ఔన్నత్యం కనబడింది.

మనసులో ఎక్కడో అది తోస్తోంది కాని దాని సరైన స్వరూపం సమగ్రంగా గోచరించటం లేదు.

శాసనసభ్యుల హక్కులు ఏమిటి?

ఇటీవలే రాజధానిలో ఒక విశేషమయిన సంఘటన జరిగిందని సూచించే వార్తలు వెలువడ్డాయి, ఒక పార్లమెంటు సభ్యుడుగారు ఒక ఆసుపత్రికి వెళ్ళారుట; అక్కడ ఆయన ఒక గదిలోకి తమ బంధువుని చూడటానికి వెడతానంటే వీలు లేదని సిబ్బంది వారు నిషేధించారుట. దీనిమీద కొంత వాగ్వివాదం జరిగిందట. 'తాము పార్లమెంటు సభ్యులు కాబట్టి తమని ఆపటానికి వీలులే'దని ఆ పా. స. అన్నట్లు ఒక వార్త.

ఏమయితేనేమి ఇది పార్లమెంటు దాకా వెళ్ళింది. దీనిమీద 'ఎడ్జర్న్‌మెంట్ మోషన్' కావాలన్నారు కొందరు.

ఇంతలో ఆసుపత్రిలో జరిగిన సంఘటనమీద విచారణ జరిపించాలని పెద్దలు నిర్ణయించినట్లు మరొక వార్త వెలువడింది.

ఈ సంఘటన గురించి రాస్తూ 'ఆర్గనయిసర్' పత్రికలో కొందరు పార్లమెంటు సభ్యులు ఆసుపత్రి అధికారులని వివిధంగా 'డబాయి'స్తారో ఒక విలేఖరి రాశాడు. ఉదాహరణకి: 'పెతిడిన్' అనే మందు చాలా బలవంతమయిన మత్తు మందు. ఇది చెడు అలవాటు అయ్యేదికూడా. ఇది కావాలంటే ప్రత్యేకమయిన ప్రిస్క్రిప్షన్లు కావాలి. ఎన్నో జాగ్రత్తలు అవసరం. అటువంటి పెతిడిన్‌కి చీటీరాసి ఇవ్వమని ఒక పా. స. గారు ఒక డాక్టరుని కోరారుట. ఆయన ఎందుకని అడిగితే, 'నీకదంతా అనవసరం చీటీ రాయ'మనే ధోరణిలో మాట్లాడారుట పా. స. గారు...

ఆమధ్య ఒక శాసనసభ్యునిపట్ల ఒక అధికారి సరయిన గౌరవం చూపలేదని హడావుడి జరిగింది...

ఒక సుప్రసిద్ధ విద్యావేత్త ఎప్పుడో ఒకసారి 'ఈ రకం పెత్తనం...' అని శాసనసభ్యులని ఉద్దేశించి — అంటే విద్యకి సంబంధించిన విషయాలలో పెత్తనం — అన్నప్పుడు ఆయన వాడిన భాష తగిన మర్యాద సూచించటం లేదని కూడా కొందరు విమర్శించారు.


పార్లమెంటుకి చెందవలసిన గౌరవ మర్యాదలని గురించి కొందరు సభ్యులు అప్రమత్తంగానే తగినశ్రద్ధ తీసుకుంటూనే ఉంటారు.

అయితే, ఈ విషయములు సామాన్య జనానికీ, వివిధ ప్రభుత్వోద్యోగులకి ఉపయోగకరంగా ఉండే సూచనలు లేక నిబంధనలు ప్రభుత్వంవారు వెలువరిస్తే మంచిదని కొందరి నమ్మకం. అప్పుడు పా. స. ల హక్కులు ఏమిటో స్పష్టంగా తెలుసుకుని తగిన మెళుకువతో ప్రవర్తించటం అంత కష్టమయిన పని కాక పోవచ్చు.

— ఒక విలేఖరి.



శ్రీ శైలానీ



విండ్సర్ ప్రభువు, ఆయన పతిమణి.

ప్రేమించిన పడతి కోసం రాజ్యాన్ని వదులుకున్న రాజు

బ్రిటీష్ సామ్రాజ్యంకన్నా గొప్పది చరిత్రలో లేదు. అలాంటి దానిని ప్రేమించిన ఒక అమ్మాయి కోసం వదులుకోడంఅన్నదిచెప్పుకోదగినవిషయం.

ఎనిమిదవ ఎడ్వర్డ్‌గా పది నెలలు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పరిపాలించిన డ్యూక్ ఆఫ్ విండ్సర్ ఇటీవల తను 77వ ఏట పారిస్‌లోని తమ నివాసంలో మరణించారు.

మిసెస్ సింప్సన్ విడాకులిచ్చిన వనిత కాబట్టి ఆమెని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నందు కాయనని సింహాసనం దిగిపొమ్మనడం ఈ ఆధునిక కాలంలో వింతగానే వుంటుంది. పూర్వకాలంలో రాజులు తమ యిష్టం వచ్చినవారిని పెళ్లాడేవారు. అలాంటిది ఈ ఆధునిక కాలంలో, అందులోనూ బ్రిటన్‌లాంటి ఆధునిక దేశంలో జరగటం అన్నది వింతైన విషయం.

రాజ్యాన్ని వదిలి వెళ్తూ ఆయన చేసిన రేడియో ప్రసంగం మరువరానిది. 'నేను ప్రేమించిన స్త్రీ సహాయ సహకారాలు లేకుండా రాజుగా నాకు ఉన్న ఉత్కృష్టమైన బాధ్యతలని నిర్వహించడం అసంభవం' అన్నారాయన ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ.

అమెరికా, బ్రిటన్‌లకన్నా ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దేశాలు లేవు. బ్రిటన్‌లో రాజు / రాణి ఉన్నారు. అమెరికాలో రాజులన్నా, రాణులన్నా పరమ గౌరవం, ఆసక్తి కూడా ఉంది. అలాంటిది బ్రిటన్‌లో, విడాకులు పుచ్చుకున్న ఒక అమ్మాయికి కాబోయే భర్తని సింహాసనం మీదనించి దించెయ్యడం ఈఆధునికకాలానికినప్పుతుందా?

అమెరికాలో కెన్నెడీ కుటుంబం పట్ల ప్రదర్శించే అభిమానం రాజరికం మీద అమెరికన్లకి ఉండే మోజువల్లనే అని కొందరంటూ ఉంటారు. ప్రముఖ పత్రికా రచయిత మాల్కొమ్ మగ్గిడ్జ్ అమెరికా ప్రతి నాలుగైదేళ్లకి ఒక రాజుగారిని ఎన్నుకోవాలని సూచించారు.

మరి భారతదేశానికికూడా ఈ పద్ధతి పెడితే బావుంటుందా? (ఎందుకు బావుండదూ?!)

— శర్మ.

క్వాలిటీ

ఏమిటది? ఎక్కడ పరిచయం నాకు ఆ భావం?

ఇంతలో రాంచందర్ వచ్చి మెల్లగా చెప్పేడు;

'సార్! మీ డ్రైవర్ మిమ్మల్ని కోరుతున్నారు'

బిల్లుకి డబ్బులు టేబుల్ మీద పెట్టి బయటకు వచ్చేను.

మసగగా కనపడుతున్న ప్రపంచంలో లీలగా పోచయ్య ముఖం కనపడింది. ఆ ముఖంలో నవ్వు లేదు. విషాదం లేదు. అసహ్యం (నామీదో-వాళ్ళు నమ్మే దేవుడి మీదో నాకు తెలియదు) ప్రస్ఫుటంగా కనపడింది. అయినా గొంతులో ఏమీ ధ్వనించ లేదు. నిర్లిప్తంగా చెప్పేడు.

'అమ్మాయిగారు పోయారు. యామిని అమ్మగారు స్పృహలేకుండా పడిపోయారు.'

నీరజా!

యామిని ... అయ్యో యామిని!

నాకు కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది.

యామిని — నేను.

డార్లింగ్ — డియర్.

మోనా నృత్యం ... డార్లింగ్ కళ్ళు ... ఆశాభావం...

యామిని...నేనా రానా? ... ఆ కళ్ళో భావం...

డార్లింగ్...యామిని !

డార్లింగ్ కళ్ళల్లో ఆ పూట నేను వెతుకున్నా తోచని జవాబు తెలిసింది.

'నేనూ రానా?'

అంతే.

డార్లింగ్ మూగగా అన్నదిదే.

'డియర్! నాకు తెలుసు. నేను నీతో వచ్చి ఈ కాస్త 'విషం' గొంతులో పోసుకునే నాగరికత నీచేత తక్కువ తాగించేందుకు నటిస్తూ వుండకపోతే నువ్వు ఏమైపోతావో నాకు తెలుసు.

నిన్ను నేను కాపాడుకునేందుకు మోనా డాన్సుని. విషాన్నేకాదు—నాఎదుటే మరో స్త్రీనికోరే నీ వాంఛని నూపి భరించగలను.

నిన్ను పోగొట్టుకోలేను. అందుకే నీవెంట నీడలా వుంటాను.

నువ్వు నాకు కావాలి. నానుంచి జారిపోకు.

నాభర్తవేకాదు—నా బిడ్డవూ నువ్వే!'

పెద్దకథ:



(గత సంచిక తరువాయి)

మర్నాడు మధ్యాహ్నం సరళ మామూలుగా జడ అల్లుకుని మొహం కడుక్కుని బొట్టు పెట్టుకున్నాక,

'ఈ చీర కట్టుకో' అంది సావిత్రమ్మ చీర ప్యాకెట్టు సరళచేతి కందిస్తూ.

తను వూరికి వెళ్ళిపోయేరోజున ఆ చీరకి పసుపు పెట్టి ఇస్తుందేమో అనుకున్న [illegible]

ఆ మాటవిని తెల్లబోతూ, 'ఇప్పుడా' అంది.

'అవును. కట్టుకో—కాస్సేపటిలో కావ లాగానే మూర్తి వాళ్ళింటికి వెళ్తారుగా.'

'వాళ్ళెవ్వరూ నాకు తెలియదత్తయ్యా —కొత్తచోటికి వెళ్ళటం అంటే నాకేమిటో బిడియంగా వుంటుంది' మెల్లిగా అంది సరళ.

'కొత్తేమిటి? నిన్ను ఆ అమ్మాయి [illegible]

కుండా తమ్మని మరీ మరీ చెప్పి వెళ్ళింది ...నువ్విలాగే సిగ్గుపడి రానంటావేమోనని మోహన్ ప్రొద్దుటే చెప్పి వెళ్ళాడు... అసలు మాలతి చాలా కలుపుగోలు మనిషి, మనింటికి వచ్చింది రెండుమూడుసార్లే అయినా నాతో ఎంతో చనువుగా అభిమానంగా మాట్లాడుతుంది. ఆ పిల్లతో కబుర్లు చెప్తుంటే నీకు కొత్తచోటుకి [illegible]

చెప్పాంటేనే వీధిలో స్కూటరు ఆపి మోహన్ లోపలికి వచ్చాడు.

'అదుగో వాడూ వచ్చేశాడు. నువ్వు త్వరగా తెములు. వాడు మొహం కడుక్కొని బట్టలు మార్చుకుని వచ్చేలోగా నేను కాస్త కాఫీ కలిపి తెస్తాను.' అని మరోసారి మేనగోడల్ని హెచ్చరించి వంటగదిలోకి వెళ్ళిపోయింది సావిత్రమ్మ.

స్కూటరుదిగి మోహన్ వెంట లోపలికి వెళ్తూంటే సరళ కాళ్లు తడబడ్డాయి. అసలు మొదటిసారిగా స్కూటరుమీద బావ వెనక కూర్చోటం అంటేనే ఆ అమ్మాయి కెలాగో అనిపించింది. 'నీకేం భయంలేదు. ఇవాళ కొత్త గనక కాస్త నెమ్మదిగానే తీసుకువెళ్తాడు లే.' అని సావిత్రమ్మ అభయం ఇచ్చి మరీ పంపించింది.

చివరికి ఎలాగో ఇల్లు చేరుకున్నాం అని స్కూటరు దిగి ధైర్యంగా వూపిరి పీల్చుకోబోతున్న తరుణంలో ఇక్కడ బర్త్ డే పార్టీ సినిమాలలో చూపించే పార్టీలాగే వుంటుందేమో అన్న ఆలోచన వచ్చి సరళ మనస్సు ఎలాగో అయిపోయింది. అయినా పైకి ఏమీ అనకుండా అడుగులో అడుగులేసుకుంటూ మోహన్ వెంటే లోపలికి వెళ్ళింది.

వీధి గదిలోనే ఎదురయిన మూర్తి వాళ్ళని ఆదరంగా ఆహ్వానించి లోపలికి తీసుకువెళ్లాడు.

లోపల హాల్లో మాలతి కాక మరో ఆరుగురు అమ్మాయిలున్నారు. అంతా బల్లచుట్టూ కుర్చీలలో కూర్చుని ఖబుర్లు చెప్పుకుంటూంటే టేప్ రికార్డరులో రవిశంకర్ సితార్ వాయిద్యం వింటున్నారు. వీళ్ళని చూడగానే మాలతి ఛెంగున లేచి వచ్చింది.

మోహన్ తనచేతిలో ప్యాకెట్టు ఆ అమ్మాయి కందిస్తూ శుభాకాంక్షలు చెప్పాడు. మాలతి మిలమిల మెరుస్తున్న కళ్ళతో అతనివంక చూస్తూ ప్యాకెట్టు అందుకుని కృతజ్ఞతలు చెప్పింది. ఆ తరువాత సరళ చెయ్యిపట్టుకుని తన స్నేహితురాళ్ల దగ్గరికి తీసుకువెళ్ళి అందరికీ పరిచయం చేసింది— ఇంతలో వంటగదిలో ఏర్పాట్లు చూస్తున్న తల్లీ ఇవతలగదిలో వున్న తండ్రీ కూడ మోహన్ మాట వినిపించి హాల్లోకి వచ్చారు. సరళని వాళ్ళ

నేనం మహాలం...

క్కడ పరిచయం చేసింది మాలతి. కాస్సేపు ఆ ఖబురూ ఈ ఖబురూ చెప్పుకున్నాక మాలతి వంటగదిలోకి వెళ్ళి, అదివరకే తల్లి సర్దివుంచిన ప్లేట్లు పట్టుకొచ్చి బల్లమీద పెట్టింది.

'రండి!' అంటూ అందర్నీ వచ్చి టిఫిన్ తీసుకోమని ఆహ్వానించింది మాలతి తల్లి.

'ఇంకా ఎవరైనా వస్తారేమో వెయిట్ చేద్దాం.' అన్నాడు మోహన్.

'ఇంకెవ్వరినీ పిలవలేదు—మరీ దగ్గరి స్నేహితులని కొద్దిమందినే పిలిచాం. చాలా సింపుల్ పార్టీ' అన్నాడు మూర్తి.

ఎంతమంది వస్తారో, ఎంత ఆడంబరంగా అట్టహాసంగా వుంటుందో అనుకున్న సరళకి రవంత నిరాశే కలిగినట్టయింది. పైగా మాలతీ, ఆమె స్నేహితురాళ్ళూ కూడ సరళ వూహించినట్లు వింతగానూ అతిగానూ అలంకరించుకోలేదు. అందరూ వాళ్ళ అంతస్తుకీ అభిరుచికీ తగినట్లు చీరలూ జాకెట్లూ ధరించి వున్నారు.

అంతా సరదాగా ఖబుర్లు చెప్పుకుంటూ ఫలహారం చెయ్యటం మొదలు పెట్టారు.

మాలతి ప్రక్కన కూర్చున్న సరళ మౌనంగా మోహన్ మాటలని వింటూ అతన్ని పరీక్షగా గమనించసాగింది. అతను మూర్తితోనూ, వాళ్ల అమ్మా నాన్నలతోనూ, కూడ చాలా చనువుగా మాట్లాడుతున్నాడు. కాని మాలతీ అతనూ మాట్లాడుకునే తీరునిబట్టి వాళ్లిద్దరిమధ్యా కేవలం స్నేహం ఒకటే కాకుండా మరేదో ఆకర్షణ వుంది అనిపించింది సరళకి.

'అసలు బావకీ ఈ మూర్తికీ స్నేహం ఎప్పటినుండి. మాలతికీ ఇతనికీ వున్న పరిచయానికి నిర్వచనం ఏమిటి? బావ నన్ను కావాలని ఇక్కడికి విందుకు తీసుకవచ్చినట్టు? అత్తయ్యకి వాళ్ళ వ్యవహారం బొత్తిగా తెలియదా? తెలిసికూడ నాకు అర్థం అయేలా చెప్పాలని ఇలా పంపించిందా? ఈ విషయం వాళ్ల నోటితోనే చెప్పకుండా నన్ను ఎందుకిందులో ఇరికించినట్టు?' సరళ మస్తిష్కం అంతా ప్రశ్నలతో నిండిపోయింది. అంతరంగంలో వుడుకుమోత్తనం, ఉద్వేగం అలలు అలలుగా ఎగిరెగిరి పడసాగాయి—కావాలని ఇలా తీసుకవచ్చి తనని పరాభవించినంత బాధ కలిగింది. కాని భావాలలో ఏ ఒక్కటీ పైకి వ్యక్తం కాకుండా మాత్రం జాగ్రత్త పడింది.

'అదేమిటి? మీరసలు ఏమీ తినటం లేదు?' హఠాత్తుగా ప్రక్కనుండి వచ్చిన ప్రశ్నకి ఉలిక్కిపడింది.

'ఏమిటంత పరధ్యానంగా వున్నారు? మా ఖబుర్లు బోర్ కొట్టటంలేదుకదా?' మళ్ళీ మాలతే అడిగింది.

'అహ అదేంలేదు. ప్రొద్దుటేనుండీ తల నొప్పిగా వుంది ఏం తినాలనిపించటంలేదు' నసిగేసింది సరళ ఆమాత్రంగా కూడ వెలితిపడిపోయినందుకు సిగ్గుపడుతూ.

ఓరగా ఆ అమ్మాయివంక చూసిన మోహన్ కి ఆ అమ్మాయి అంతరంగం అవగతం అయిపోయినట్లే అనిపించింది. ఆ వూహతో అతని అంతర్యం అదొక లాంటి హాయినీ తృప్తినీ అనుభవించింది. తరువాత కాఫీ కూడ తీసుకుని, మరి కాస్సేపు కూర్చుని, వచ్చినవాళ్ళంతా ఇళ్ళకు బయలుదేరారు.

* * *

మధ్యాహ్నం రెండుగంటలవేళ. వీధి తలుపు చప్పుడయితే సావిత్రమ్మ వెళ్ళి తలుపు తీసింది.

"అన్నపూర్ణ"

కం. అబ్బ నీకెంత నిబ్బర మబ్బ
అధికార్భాటావేశాలేల కలిగెన్
అసూయత దగ్ధమవును
అజ్ఞాని, వృథా ప్రేలక వ్యర్థ నీకెంత
కోపంబు.

కం. అబల, చంచల, చపల, చిత్త
అత్యంత క్రోధాగ్ని జ్వాలయొదహించు
వైచున్.
అత్యాచార నిమగ్నమై
అనుతాపములు, త్యజింపు ముందు సర
స్వతి గిరినై.

కం. అణగ ద్రొక్కెద, అబల నెల్లన్
అపరిమిత మధుర మరాళి మృదు
హృదయున్
అణచి వైచెద దావాగ్నిని
అరపులకు బెదర, ప్రచండ భక్తితత్పరనై.

—శ్రీమతి సరస్వతీగిరి

రాజశ్రీయొక్క నిజమైన యిష్టములు



సహాయనిధి కార్యక్రమానికి హాజరైన రాజశ్రీని మీ జీవితములో సంతోషమిచ్చే యిష్టములను చెప్పండని కోరేము.

'ఓ, నాకు చాలా యిష్టాలున్నాయండోయ్!' అన్నారు ఆవిడ గమ్మత్తుగా.

'మద్రాసు పట్టణం అంటే నాకు యిష్టం.'


'ఇంకా, దీపావళి పండుగ రంగులు, చప్పట్లు అంటే నాకు సరదా. మరేమో, జ్యోతిషము యిప్పుడిప్పుడే నేర్చుకొంటున్నాను. దానితో నా స్నేహితుల లోటుపాటులు బాగా తెలుస్తాయి.'

మీరు అంత అందముగా ఉండడములోని రహస్యము ఏమిటని అడిగితే

'ఆ కిటుకు ఏదో లక్స్‌లో ఉందండి.' అన్నారు

'లక్స్ ఎంతో సౌమ్యమైనది, అది నన్ను కవ్విస్తుంది. నా ఉద్దేశములో అందరూ లక్స్‌ను వాడి చూడాలి.'

K. Raja Sree



హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి.

"ఆంటే, అవాళ మీకిచ్చిన మాట చెల్లించటంకోసం వచ్చాను' నవ్వుతూ అంటూ సావిత్రమ్మవెంటే లోపలికి వచ్చింది మాలతి.

ఆదరంగా ఆ అమ్మాయిని పలకరించి వాళ్ళవెంట గదిలోకి దారితీసింది సరళ.

ముగ్గురూ ఖబుర్లలో వడ్డారు. సావిత్రమ్మ కావాలనే సంభాషణని మోహన్ చిన్నతనంవేపుకి మళ్ళించి చెప్పటం మొదలు పెట్టింది.

మోహన్‌కి ఏడాది నిండిందో లేదో వాళ్ళ నాన్నగారు పోయారు. మాది పెద్ద కుటుంబం. ఇద్దరు బావగార్లు తోటి కోడళ్ళూ మేమూ అందరం కలిసే వుండే వాళ్ళం. మా అత్తగారు అంతకుముందే ఎప్పుడో పోయారు; ఆ సంవత్సరమే మా మామగారు పోయారు. ఇంక ఆస్తి పంచేసుకుందాం అనుకుంటుండగా నాలుగు రోజులు జ్వరంవచ్చి హఠాత్తుగా మోహన్ వాళ్ళ నాన్నగారు పోయారు. దాంతో మా బావగార్లకి కాస్త దుర్బుద్ధిపుట్టింది. వాళ్ళకి బోలెడుమంది పిల్లలూ, పెద్ద సంసారాలూనూ, నాకు వీడొక్కడే—ఇంతఆస్తి దీనికెందుకు పోనివ్వాలి అనుకుని ఆస్తి పంపకం దగ్గరకి వచ్చేసరికి లేని అప్పులు, చెయ్యని ఖర్చులూ చూపించటం మొదలు పెట్టారు. ఆడదాన్ని ఆ విషయాలన్నీ నాకెలా తెలుస్తాయి? మా ప్లీడరుగారికే అది అన్యాయం అనిపించి మా అన్నయ్యకి వుత్తరం వ్రాశారు—మావారు పోయినప్పుడు వచ్చినప్పుడు మా అన్నయ్యకీ ఆయనకీ పరిచయం అయింది. ఆ పరిచయంతోనే వున్న విషయం అంతా వ్రాశారాయన—అన్నయ్యవచ్చి చూశాడు. పరిస్థితంతా అర్థం అయింది—ఇది న్యాయంకాదు అని మెమ్మదిగా చెప్పిచూ మా బావగార్లు వినలేదు. చివరికి వ్యవహారం కోర్టుదాకా పోయింది... అలాంటి వాతావరణంలో నన్నూ పిల్లవాడినీ వదిలివుంచలేక అన్నయ్య మా ఇద్దరినీ తీసుకువచ్చేశాడు...కోర్టుకి ఎక్కిన విషయం రోజుల్లోనూ నెలల్లోనూ తేలుతుందా—మా ఆస్తి అంతా మాచేతికి వచ్చేసరికి దాదాపు పది సంవత్సరాలు పట్టింది. ఈలోగా మాపోషణా, ఖర్చులూ అన్నీ అన్నయ్యనెత్తినే వడ్డాయి. అయినా అన్నయ్య గాని వదినగాని ఒక్కనాడు కూడ విసుక్కో లేదు. నన్ను నిరాదరణ చెయ్యలేదు. ఆనాడు వాళ్ళు అలా ఆదరించకపోతే నేను మా బావగార్లు దయా ధర్మం క్రింద ఇచ్చిందేదో తీసుకుని తృప్తిపడేదాన్ని. అప్పుడు మోహన్ ఏదో సామాన్యమైన చదువుతో సరిపుచ్చుకుని మామూలు గుమస్తా వుద్యోగంలో స్థిరపడి పోయేవాడు... అదంతా తలుచుకుంటూంటే నా కిప్పటికీ అన్నయ్యా వదినలపట్ల కృతజ్ఞతా భావంతో కళ్ళు చెమరుస్తుంటాయి. వాళ్ళ ప్రోత్సాహమే లేకపోతే మోహన్ బెనారస్‌వెళ్ళి ఇంజనీరింగు చదవటం ఆతరువాత ఈ వూళ్ళో ఈ వుద్యోగం దొరకటం ఏమీవుండేవికావు. వాళ్లఋణం నేనీజన్మలో తీర్చుకోలేనని పిస్తుంది.

మోహన్‌కి అయిదేళ్లప్పుడు ఈ సరళ పుట్టింది. ఇది పుట్టిననాడే వాడికి భార్య పుట్టింది అనుకున్నాం మేమందరం...దీనికి పన్నెండేళ్ళు వచ్చిందాకా ఇద్దరూ ఒక్కదగ్గరే పెరిగారు. చిన్నప్పటినుండీ ఒకరంటే ఒకరు ఎంతో అభిమానంగా ప్రేమగా వుండేవారు—మధ్య మధ్య చిలిపి కజ్జాలాడ కునేవారు. అలా గడిచిపోయింది వాళ్ళ చిన్నతనం—తరువాత వాడు చదువుకి బెనారస్ వెళ్ళిపోయినా ఏడాదికోసారి శలవలకి వచ్చేవాడు—వాడికి సరళ అంటే అపరిమితమైన అభిమానం. అత్తయ్యా మామయ్యా అంటే గౌరవమూ ఆప్యాయతా... మోహన్ ఇంజనీరింగు పూర్తయింది. సరళ చదువూ ఆ వూరిలో వున్నంతవరకు అయిపోయింది. ఆ ఏడే ఆ శుభకార్యం జరిపించేద్దామనుకున్నాం... ఉద్యోగం దొరకందే పెళ్ళేమిటి అన్నాడు వీడు—సరే పరీక్ష ప్యాసు కాగానే ఆట్టే ఆలశ్యం కాకుండానే ఈ వుద్యోగం దొరికింది. ఇంక ఈ మాఘమాసంలోనయినా ఆ మూడుముళ్ళూ వేయించేసెయ్యాలి...' ఓసారి సరళవంకా మరోసారి మాలతి వంకా చూస్తూ వాళ్ళ మొహాలలో చెలరేగే భావాలని అర్థం చేసుకుంటూ తను చెప్ప దలచుకున్నదంతా ఏకబిగిని చెప్పేసింది సావిత్రమ్మ.

ఆవిడ చెప్పటం ఆపేసింది అన్నసంగతి కూడ గ్రహించుకోలేనట్లు బొమ్మల్లా కూర్చుండిపోయారు వాళ్ళిద్దరూ. ఇద్దరి మొహాలల్లోనూ అదోకలాంటి బాధ ఉదాసీనత తిష్ట వేసుకున్నాయి. అది చూస్తూ ఇంక మీ ఆలోచనలలో మీరువడి. కొట్టుకోండి నావని తీరిపోయింది అన్నట్లు 'కాఫీచేసి తీసుకొస్తా' అంటూ వంటగదిలోకి వెళ్ళిపోయింది సావిత్రమ్మ.

అయిదునిమిషాలలో ఆవిడ కాఫీ కప్పులతో తిరిగి వచ్చేలోపున వాళ్ళిద్దరూ మర్యాదగ రెండుమాటలు మాట్లాడుకున్నా ముభావంగానే వుండిపోయారు. కాఫీత్రాగి 'ఇంక వెళ్తానండి.' అంటూ లేచింది మాలతి.

'అప్పుడేనా, ఇంకాస్సేపు కూర్చో,' సావిత్రమ్మ మర్యాద చెయ్యబోయింది.

'లేదండి వెళ్ళాలి 'ఇంట్లో పనివుంది' అని ఆవిడకి సమాధానం చెప్పి, మీ పెళ్ళికి మీ తరఫునుండి కూడ శుభలేఖ పంపించటం మరచిపోకండి.' అని సరళతో చెప్పి వీధిలోకి దారితీసింది.

వచ్చేటప్పుడు ఎంత వుత్సాహంగా, లేడిపిల్లలా చెంగుచెంగున నడుచుకుంటూ వచ్చిందో వెళ్ళేటప్పుడు అపిల్ల అడుగులు అంతబరువుగా పడుతున్నాయి. కళ్ళలో తిరగబోతున్న నీళ్ళు తమ కంటపడకుండా మొహం ప్రక్కకి తిప్పేసుకుంది అని సావిత్రమ్మ సరళకూడ గ్రహించారు.

'దారిలో ఎక్కడయినా రిక్షా చేసుకుంటాను' అని చెప్పి ఆ అమ్మాయి గేటు దాటి నడచి వెడుతూంటే గేటుదగ్గరే నిలబడిపోయిన ఆ ఇద్దరికీ ఆ అమ్మాయి అంతరంగంలో చెలరేగుతున్న అలజడి అల్లకల్లోలం అర్థం చేసుకునే శక్తి తమకి లేదు అనిపించింది. అంతేకాదు మీ పెళ్ళికి ఆహ్వానం పంపించండి అన్నమాట ఏ వుద్దేశ్యంతో అన్నట్లు అని ఎవరికి వారే తర్కించుకుంటూ ఆమాట పైకి చెప్పుకోవటం ఇష్టంలేనట్లు మౌనంగా వుండిపోయారు.

ఇద్దరూ లోపలికి వచ్చారు; మరి కాస్సేపు గడిచిపోయింది.

హఠాత్తుగా తలతిప్పి అలమారులో గడియారంవంక చూసిన సావిత్రమ్మ, 'మూడుదాటింది. నేనింక టిఫిన్ ప్రయత్నంలో పడతాను. నువ్వు జడా అదీ వేసుకుని బట్టలుమార్చుకో,' అంది.

సరళ కళ్ళురెండూ వెడల్పు చేసుకుని అయోమయంగా మేనత్తవంక చూసింది. ఇవాళ అత్తయ్య మాట్లాడేతీరు చిత్రంగా అనిపించింది ఆ అమ్మాయికి. అది గ్రహించినదానిలా సరళదగ్గరగా వచ్చి ఆపిల్ల వీపుమీద అనునయంగా నిమిరి మళ్ళీ చెప్పటం మొదలుపెట్టింది.

'చూడు—కొద్దిరోజులుగా నేను ఎంత దిగులుతో కృంగిపోతున్నానో ఎవ్వరికీ తెలియదు...అప్పుడు పరీక్షలవగానే లగ్నం పెడతాం అంటే వుద్యోగం దొరకాలిఅని పట్టుపట్టాడుకదా—సరే ఉద్యోగం దొరికింది. అందులో చేరిననాడే ఈ మూర్తి పరిచయం అయాడు. అతని సహాయంవల్లే ఈ ఇల్లూ కుదిరింది. బావ వుత్తరం వ్రాయగానే మీనాన్న నన్ను తీసుకొచ్చి ఇక్కడ దిగవిడిచి వెళ్ళాడు నీకూ తెలుసుగా ...ఆ వచ్చినప్పుడే మీనాన్న అడిగాడు మళ్ళీ; పెళ్ళిమాట. అంత తొందరేమిటి ఉద్యోగం పెర్మనెంటు కానీ అన్నాడు వీడు—సరే అన్నాం. రోజులు గడుస్తున్నాయి. మూర్తికీ వీడికి బాగా స్నేహం కలిసింది. తరుచు అతను మనింటికి వచ్చేవాడు వీడూ వాళ్ళింటికి వెళ్ళేవాడు. అక్కడే ఈ మాలతితో పరిచయం అయినట్టుంది. మొదట్లో నాకూ తెలియదు. అయితే నేను మళ్ళీమళ్ళీ పెళ్ళిమాట ఎత్తినప్పుడు మాత్రం అదివరకులా మరి కొన్నాళ్ళు ఆగమని అనకుండా ఎలాగో వుంటూ వచ్చాడు—ఉద్యోగం పెర్మనెంటు కూడ అయిపోయింది. ఇంకా అభ్యంతరం ఏమిటి అని ఆమధ్య మీనాన్న వ్రాసిన వుత్తరానికి ఏం సమాధానం వ్రాయమన్నావు అని ఎంత అడిగినా ఏదో చెప్పి తప్పించుకున్నాడే కాని నాకు సరి అయిన మాట చెప్పలేదు... అంతేకాదు మనం ఇక్కడికి వచ్చి రెండేళ్ళు కావస్తోంది ఒకసారి సెలవుపెట్టి మామయ్యగారి వూరు వెళ్ళివద్దాం అని ఎన్నిసార్లు చెప్పినా చెవిని పెట్టలేదు...వాళ్ళ వుత్తరాలకి సరిఅయిన సమాధానం వ్రాయటంలేదనీ పెళ్ళి విషయంలో జాప్యం చేస్తున్నాననీ అన్నయ్యకీ వదినకీ నామీద చిరాకుగా వుంటోందని నాకు తెలుసు. కాని ఏం చెయ్యను. ఎలాచెప్పను. అసలు నాకే అనుమానంగా వున్న విషయం ఇంకొకరిముందు ఎలా బయటపెట్టను—వీడి ధోరణీ, పెళ్ళిమాట చెప్తే మొహం ముడుచుకోటం చూసి నాలో నేనే మధనపడి పోతుండేదాన్ని.


చివరికి ఏమనుకున్నాడో రెండునెలల క్రిందట ఓరోజు మూర్తినీ మాలతినీ వెంటబెట్టుకు వచ్చాడు. మూర్తి అదివరకు చాలాసార్లు మనింటికి వచ్చాడు, నాతో చనువు మర్యాదగా మాట్లాడుతూంటాడు.

'మా చెల్లాయి' మాలతి. బియ్యే ప్యాసయింది మొన్ననే' అంటూ అతనే నాకు ఆ అమ్మాయిని పరిచయం చేశాడు. కాస్సేపు కూర్చుని కాఫీ అదీ తీసుకుని వెళ్ళిపోయాడు. తరువాత పదిరోజులకే మళ్ళీ ఇంకోసారి వచ్చాడు. మొదటిసారే నాకు కొంచెం అనుమానం కలిగింది. రెండోసారితో అది రూఢీఅయింది. అలాగని ఇక్కడ వాళ్ళిద్దరూ పకపకలూ కికకికలూ అవీ ఏం లేవనుకో. కాని ఏమిటో ఈ అమ్మాయిని దృష్టిలో పెట్టుకునే మొదటి నుండీ అనుకుంటున్న సంబంధం పట్ల విముఖత పెంచుకున్నాడనిపించింది- నాకెందుకో వెర్రిబాధ వచ్చింది. ఈ మాలతిలో ఎంచతగ్గలోపం వుందనికాదు—చిన్నప్పటినుండి ఆస్థఆశలు పెంచుకున్న నీకు అన్యాయం జరుగుతుందే అని బాధపడ్డాను. అన్నాళ్ళు దగ్గర పెట్టుకుని అన్నివిధాల ఆదరించిన అన్నయ్యా వదినల పట్ల కనీసం కృతజ్ఞత అయినా చూపించుకునే అవకాశం పోగొట్టుకుంటున్నాం అనిపించేది—నాలుగురోజులు అహోరాత్రాలు ఆలోచించాను—చివరికి నీచేతేవాడిని అడిగిస్తే, ఏం సమాధానం చెప్తాడో చూద్దామనిపించింది—అందుకే నిన్ను పంపించమని వ్రాశాను...నా ఆలోచనలో తప్పు ఏమీ నాకు కనిపించటంలేదు. చిన్నప్పటినుండి కలిసి పెరిగారు కలిసి తిరిగారు. జ్ఞానం వచ్చిన దగ్గరనుండి ఒకరి మనసు ఒకరు ఇచ్చి పుచ్చుకున్నారు – ఇవాళ వాడు అదంతా మరిచిపోయి అదోలాంటి వ్యామోహంలోపడి పోతూంటే వాడిని మళ్ళీ నివాడిని చేసుకునే హక్కు నీకువుంది...'

మేనత్తమాటలు వింటూ సరళ చటుక్కున తల తిప్పుకుంది. రోషంతోనూ అవమానంతోనూ ఆ పిల్ల కనుకొలుకులు చమర్చాయి.

'నువ్వు ఈ గొడవ లేపి ఎత్తవద్దు. 'నీ దగ్గరనుండి ఎంతకీ వుత్తరం రాకపోవటంతో నాన్న నాకు మరో సంబంధం చూడాలనుకుంటున్నారు' అని చెప్పి దానికి వాడేం సమాధానం చెప్తాడో విను. ఇంక తరువాత ఏం మాట్లాడతావో నీ ఇష్టం—అయినా నీ అంతట నువ్వు మనస్సు విప్పి మాట్లాడితే కాదనే స్థితికి వాడింకా రాలేదనే నా నమ్మకం...' సావిత్రమ్మ మాటలు ముగియకుండానే గుమ్మందగ్గర స్కూటరు శబ్దం వినవచ్చింది.

'అడుగో వాడువచ్చాడు— నేనింకా కాఫీ టిఫినూ చెయ్యనే లేదు...నువ్వు కాస్త మొహం కడుక్కురా...' అని హడావిడిగా చెప్తూ తలుపు తియ్యటానికి వెళ్ళింది.



కాస్సేపటి తరువాత కాఫీ గ్లాసుతో గదిలోకి వచ్చిన సరళని చూసి, 'అదేమిటి ఇక్కడికెందుకు తెచ్చావు. నేనే వంట గదిలోకివచ్చి తాగేవాడినిగా'..అన్నాడు మోహన్.

'అసలే ఆలస్యం అయిపోయింది అని అత్తయ్య ఇచ్చి రమ్మంది' అంది సరళ కాఫీ గ్లాసు బల్లమీద పెడుతూ.

'అలా వున్నావేం' కాఫీ గ్లాసు నోటి ముందు పెట్టుకోబోతూ సరళ మొహంలోకి చూస్తూ అన్నాడు.

'ఎలావున్నాను' అని నవ్వుతూ ఎదురు ప్రశ్నవేసి, 'నేనింక యింటికి వెళ్ళిపోతాను. నాలుగురోజుల్లో నన్ను పంపించేసేయి' అంది.

'అమ్మకి చెప్పావా?'

'లేదు. చెప్తాను' అంది తలవంచుకుని బల్లమీది పుస్తకాలు సర్దుతూ.

కాస్సేపటి తరువాత ఖాళీ గ్లాసు తీసుకుని ఇవతలకివచ్చిన మేనగోడలిని ఒళ్ళంతా కళ్ళుచేసుకుని చూసింది సావిత్రమ్మ.

తను ఆశించిం మార్పేమీ కనిపించలేదు ఆ పిల్ల మొహంలో మరో పదినిముషాల్లో మోహన్ బయటికి వెళ్ళిపోయాక.

'ఏమన్నాడే' అని అడిగింది వుండబట్టలేక.

'చాలా బాగుందిట.'

'ఏమిటి బాగుంది?'

'కాఫీ.'

'నా నెత్తి—నేను అడగమన్న మాట అడగలేదూ' బాధగా, చిరాగ్గా ఆ పిల్ల వంక చూసింది.

'లేదత్తయ్యా' అనేసి ఆవిడ మరోమాట అనే అవకాశం ఇవ్వకుండా మరో గదిలోకి వెళ్ళిపోయింది సరళ.

* * *

మర్నాడు రాత్రి తొమ్మిదిగంటలు కావస్తోంది. సాయంకాలం షికారుకని బయలుదేరిన మోహన్ యింకా ఇంటికి రాలేదు.

'ఇవాళ ఇంత ఆలస్యం అయిందేమిటో, ఎప్పుడూ ఎనిమిదిగంటలకల్లా వచ్చేసే వాడు' అంది సావిత్రమ్మ గడియారం వంక చూస్తూ.

'సినిమాకి వెళ్ళాడేమో' అంది సరళ.

'ముందుగా చెప్పకుండా అలా వెళ్ళడు.'

'ఏమో ఏ స్నేహితుడైనా బలవంతం చేస్తే వెళ్ళాడేమో.'

'అయితే ఇంకా అరగంటపైనే అవుతుంది. వాడు రావటానికి పోనీ నువ్వైనా అన్నం తిందువుగాని...'

'ఎందుకత్తయ్యా—బావని కూడా రానీ, ఏకంగా ముగ్గురం తిందాం.'

వాళ్ళు అలా మాట్లాడుకుంటుండగానే మోహన్ వచ్చాడు.

'సినిమాకి వెళ్ళావేమో—ఇంకో అరగంట దాకా రావనుకుంటున్నాం' అంటున్న సావిత్రమ్మ కొడుకు మొహం చూసి గతుక్కుమంది. అతని మొహం జేవురించివుంది.

కళ్ళు రోషావమానాలతో కణకణ లాడిపోతున్నాయి.

సావిత్రమ్మ ఏదో అడుగుదామనుకునే లోపలే అతను గదిలోకి వెళ్ళిపోయాడు. తరువాత బట్టలు మార్చుకుని బాత్‌రూమ్ లోకి వెళ్ళి కాళ్ళూ ముఖం కడుక్కు వచ్చాడు.

ఈలోగా సరళ వంటగదిలో ముగ్గురికీ కంచాలూ మంచినీళ్ళూ పెట్టింది సావిత్రమ్మ వడ్డనకి ప్రయత్నించింది.

అతను ఎంతకీ రాకపోవటంతో 'వడ్డించేశామురా' అని ఓ కేకపెట్టింది అక్కడ్నుంచే.

'నాకు ఆకలిలేదు—మీరు తినండి' గదిలోంచే సమాధానం చెప్పాడు మోహన్.

సావిత్రమ్మా సరళ మొహామొహాలు చూసుకున్నారు.

'వాడు అసలు ఎలాగోవున్నాడు. ఏం జరిగిందో కనుక్కువస్తాను' అని లేచి వెళ్ళింది సావిత్రమ్మ.

మోహన్ రగ్గు ముసుగు పెట్టుకుని పడుకున్నాడు. ఆవిడ రగ్గు కాస్త వత్తిగించి అతని నుదిటిమీద చెయ్యివేసి చూస్తుంటే,

'నాకేం జ్వరం రాలేదు' అన్నాడు మోహన్ కాస్త విసుగ్గా.

'మరి. ఆకలెందుకులేదు.'

'ఇందాకా హోటల్లో టిఫిన్ తిన్నాను—ఇంకిప్పుడన్నంవద్దు.'

'ఎంతో వద్దు. కాస్త మజ్జిగ అన్నం తిను.'

'అబ్బ—నన్ను విసిగించకమ్మా—నాకేం వద్దని చెప్పటంలో' కొడుకు కంఠంలోని కరకుదనానికి విస్తుపోయిందావిడ.

'నువ్వు టిఫిన్ తినటం. ఆకలివెయ్యకపోవటం ఇవేవీ నిజంకాదు...ఎందుకిలా వున్నావు. నాతో చెప్పకూడదా.'

తల్లి బ్రతిమాలుతున్న కొద్దీ మోహన్ చిరాకు మరీ ఎక్కువైయింది. అయినా కొంచెం తమాయించుకుని,

'నేనిప్పుడేమీ చెప్పలేను—నన్ను మాట్లాడించకు. వెళ్ళు—సరళ కనిపెట్టుకుని వుంటుంది. మీరిద్దరూ అన్నం తినండి.' అనేసి ప్రక్కకి ఒత్తిగిలిపడుకున్నాడు.

చిన్నబోయిన మొహంతో వంటగదిలోకి వెళ్ళిపోయిందావిడ.

'వాడికి ఆకలిలేదుటమ్మా—ఏమిటో ఎలాగో వున్నాడు. నాకూ ఏం తినాలనిపించటంలేదు—నువ్వు తిను' అంటూ రెండు కంచాలలో ఆధరవులు మళ్ళీ గిన్నెలో పెట్టేసేయబోతుంటే.

'నాకూ తినాలనిలేదు. నా కంచంకూడా తీసేయి' అంటూ పీటమీదనుంచి లేచిపోయింది సరళ.

అప్పటికి సావిత్రమ్మకి తనుచేసిన పొరబాటు తెలిసివచ్చింది—మనస్సులో ఏదో పెట్టుకుని తల్లి కొడుకులు నస్తుంటూంటే చుట్టం చూపుగావచ్చిన పిల్ల భోజనం అరగిస్తూ కూర్చుంటుందా.

'నువ్వు లేవకు. నేనూ తింటాను' అని గబగబా తన కంచంలోనూ సరళ కంచంలోనూ అన్నం వడ్డించింది ఆవిడ.

ఇద్దరూ ఏదో తిన్నామనిపించి చేతులు కడుక్కున్నారు. ఆ రాత్రి ముగ్గురూ సరిగ్గా నిద్రపోలేదు. అయితే తెలవారి లేచిన మోహన్ మొహం ఎప్పటిలా ప్రశాంతంగా వుండటం గమనించి ఆ ఇద్దరూ తేలిగ్గా వూపిరి పీల్చుకున్నారు.

ఆవాళ ఆదివారం. అందుచేత హడావిడిగా ఉదయం ఎనిమిదిగంటలకే వంట చెయ్యాల్సిన పనిలేదు.

క్రితం రాత్రి సంఘటన గురించి అడగకుండా ఇంకేవో కబుర్లుచెప్తూ తాపీగా వంట ముగించింది సావిత్రమ్మ. పదకొండు గంటలవేళ అందరూ తృప్తిగా భోజనం చేశారు

తరువాత మోహన్ తన గదిలోకి వెళ్ళిపోయాడు. సరళ పుస్తకం చదువుకుంటూ మధ్య గదిలో కూర్చుంది. సావిత్రమ్మ వంట గది సర్దుకునివచ్చి సరళ ప్రక్కన చాపమీద నడుంవాల్చింది. చదువుకుంటూ కూర్చున్న సరళకి రాత్రి నిద్రలేకపోవటంతో కళ్ళుకూరుకు రాసాగాయి. పుస్తకం ప్రక్కన పడేసి మేనత్త ప్రక్కనే చోటు చేసుకుని పడుకుంది.

(ముగింపు పైమాసం)

కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములు

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

ఒక రోగికి పథ్యాపథ్యములను నిర్ణయించవలసివచ్చినప్పుడు— అతను నివసిస్తున్న ప్రాంతం — ఆ ప్రాంతంయొక్క శీతోష్ణస్థితిగతుల —అక్కడ పండేపంటలు— ఆ ప్రాంతీయులు ఆహారపు టలవాట్లు యిటువంటివి కూడా దృష్టిలో ఉంచుకోవాల్సుంటుంది.

మన ప్రాచీన వైద్యశాస్త్రజ్ఞులు ఎన్నో పరిశోధనలు చేసి అనేక రోగాలకు పథ్యాపథ్యలను నిర్ణయించేరు. మన ఆయుర్వేద వైద్య శాస్త్రాన్ని యీనాడెంతోమంది విదేశశాస్త్రజ్ఞులు ఎంతో ఆసక్తితో పరిశోధిస్తూండడం గమనార్హమైన విషయం!

ఆయుర్వేద వైద్యవిధానం ప్రకారం కొన్ని కొన్ని వ్యాధులకు 'లంఘనం' పరమవుషధం!.. దీనిని కొంతమంది అలోపతి వైద్యులు అంతగా అంగీకరించడంలేదు అయితేయిప్పుడీ విధానాన్ని రష్యాలోని ఆస్పత్రులలో అవలంబిస్తున్నారు మాస్కోలోని మానసిక వ్యాధుల పరిశోధనా సంస్థల ప్రొఫెసర్ డాక్టర్ వై. యస్. నికొలయేవ్— రోగిని నిరాహారంగా ఉంచడం వల్ల శారీరక వ్యాధులేకాక మానసిక వ్యాధులు కూడా నయమవుతున్నవని చెప్పారు! ఈ సంస్థలో అయిదువేలమంది రోగులకు 'లంఘనం'తో చికిత్స చేయగా 80 శాతం పైగా రోగులపై అది బాగా పనిచేసిందని ఆయన చెప్పేరు. శ్రీ నికొలయేవ్ 1927లో ఒక భారతీయ యోగిని కలుసుకొని ఈ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ విధానంపై ఆతను యింకా పరిశోధనలు చేస్తున్నారు.


మన దేశీయవైద్య విధానాన్ని చిన్నచూపు చూసి నిరసించేకంటే— నేటి నవీన సాంకేతిక పరిజ్ఞానంతో — మన ప్రాచీన వైద్య శాస్త్రవేత్తలు రూపొందించిన దేశీయవైద్య విధానాన్ని మరింత కూలంకుషంగాను, నిశితంగాను, సమగ్రంగాను పరిశోధించి — విస్పష్టమైన వైద్యవిధానాన్ని రూపొందించి —ప్రపంచ పరివ్యాప్తం చెయ్యాల్సిన అవసరం ఎంతయినాఉంది. మన ప్రాచీన వైద్యశాస్త్రవేత్తలు మన దేశీయుల ఆహారపు టలవాట్లను దృష్టిలో పెట్టుకొని— కొన్ని వ్యాధులకు పథ్యాపథ్యాలను నిర్ణయించేరు. అయితే యివి సామాన్య పథ్యాపథ్యములు మాత్రమే! రోగికి పథ్యాపథ్యాలను నిర్ణయించవలసి వచ్చినప్పుడు —రోగి యొక్క బలాబలాలను, శరీరతత్వాన్ని జీర్ణశక్తిని, కాలాన్ని, రోగికిచ్చే అవుషధాలను, తదితర కాంప్లికేషన్సుని దృష్టిలో ఉంచుకోవలసుంటుంది. రోగి పరిస్థితినిబట్టి అపథ్యములుగా పేర్కొనబడిన వాటిని ఒక్కొక్కప్పుడు పథ్యములుగా నిర్ణయించ వచ్చును. అట్లాంటి విశేషపథ్యాలను మంచి అనుభవజ్ఞానం గల వైద్యుల సలహాపైననే తీసుకోవలసినుంటుందని రోగులు గమనించాలి. ఎంత అమోఘమైన అవుషధాలను వాడుతున్నా తగిన పథ్యం చెయ్యకపోతే రోగం శీఘ్రంగా నయం కాదు. రోగం శీఘ్రంగా నయమయేటందుకు పథ్యం చెయ్యడం ఎంతైనా అవసరం. మన యీ బీదదేశంలో ఏ వ్యాధీలేని సంపూర్ణారోగ్యవంతులు జనాభా చాలా తక్కువ!.... అందుచేత కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములేవిటో అందరూ తెల్సుకోడం వల్ల ప్రయోజనముంటుందనే ఉద్దేశ్యంతో యీ సేకరణాంశాలను మీముందు ఉంచుతున్నాను.

—సేకరణ కర్త

జ్వరపీడితులకు పథ్యాపథ్యములు

పథ్యములు:— వాత, విషమ, న్యుమోనియా, సన్నిపాత జ్వరపీడితులకు జ్వరం కాస్తున్నప్పుడు లంఘనమే శ్రేయస్కరం. అయితే అభిఘాత, ఆగంతుక, పైత్యమేహ, జీర్ణజ్వరాలకు లంఘనం చెయ్యనవసరంలేదు. అభిఘాత జ్వరానికి (అతిశ్రమ, మార్గాయాసం, దెబ్బలు తగరలడం మొదలగువానివే కలిగిన జ్వరానికి) పప్పూ నెయ్యి అన్నం, అభ్యంగనం, మద్యపానం, మాంసయుక్తమైనభోజనం, దివానిద్ర యివన్నీ పథ్యాలే!.... ఇకపోతే తదితర జ్వరపీడితులు జ్వరం కాస్తున్నంతసేపూ సాన్‌రొట్టె, గోధుమరొట్టె, మైదారొట్టె తినవచ్చును. కాఫీ, గ్లూకోజు, వేయించిన నూకల జావ, బార్లీజావ త్రాగవచ్చును. ద్రాక్ష, దానిమ్మ, ఆపిల్, తియ్యని బత్తాయిపళ్ళు తినవచ్చును. జ్వరం తగ్గేక మంచి పాతబియ్యపు అన్నంలో మిరియాలచారు కలుపుకొని తినవచ్చును. పొట్లకాయకూర, బీరకాయకూర, పొట్టికాకరకాయకూర, నక్కదోసకాయకూర, ఉస్తికాయకూర, చిర్రికూర, కొయ్యతోటకూర, కసింద ఆకుకూర, చెంచలికూర, ఉత్తి ఆకుకూర బాగా పచనంచేసి తినవచ్చును. కందికట్టుగాని, పెసరకట్టుగాని, ఉలవకట్టుగాని అన్నంలో కలుపుకొని తగుమాత్రం ఆవునెయ్యి వేసుకొని తినవచ్చును. మేక, దుప్పి, జింక, కుందేలు వీని యొక్క మాంసములు— లావుకపక్షి, తిత్తిరిపక్షి మొదలగు అడవి పక్షుల మాంసములు తినవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన నీళ్ళు త్రాగుతూండాలి. బాగా నీరసం తగ్గేటంత వరకూ శ్రమతో కూడిన పనులేవీ చెయ్యకుండా విశ్రాంతి తీసుకోవాలి.

అపథ్యములు:— ఏ రకమైన జ్వరమైనా బాగా తగ్గి బాగా కోలుకొనేటంత వరకూ మైథునం మానెయ్యాలి. ఇకపోతే వైద్యుడు చెప్పేటంత వరకూ అభ్యంగనంగాని, మామూలు స్నానంగాని, చెయ్యకూడదు. చలిగాలిలోను, మంచులోను తిరగకూడదు, పడుకోకూడదు. జ్వరం బాగా తగ్గిన తరువాత కొన్నాళ్ళ వరకూ భోజనానంతరం పగటివేళ నిద్రపోకూడదు. వ్యాయామం చెయ్యకూడదు. జ్వరారంభంలో కాని, జ్వరం ఉంటూండగా గాని విరేచనాలు కావించే అవుషధమేదీ తీసుకోకూడదు. మాంసం, మినుము తినకూడదు. జ్వరం తగ్గేక కొన్నాళ్ళ వరకూ క్రొత్తబియ్యం అన్నం, చల్లన్నం తినకూడదు. పథ్యములలో చెప్పినవి కాక మిగిలిన ఆకు కూరలు, కాయగూరలు, మాంసములు తినకూడదు. కొన్నాళ్ళ వరకూ దుంపకూరలు తినకూడదు. నెయ్యి, నూనెల వంటల్ని వాడకం బాగా తగ్గించెయ్యాలి. నూనె పిండివంటల్ని, నేతిపిండి వంటల్ని కొన్నాళ్ళ వరకూ తినకూడదు. తెలకపిండి, పూరుబిండి మొదలగునవి తినకూడదు. వృష్టికర, శీతలకర, విదాహకర, గురుత్వరకర పదార్థాలను బాగా కోలుకొనేటంతవరకు తినకూడదు. పెరుగూఅన్నం, మజ్జిగాఅన్నం తినకూడదు. దోస, కరుబూజ, నారింజ, పనస మొదలగు శీతలకర ఫలములు తినకూడదు. శ్రమకరమైన పనులేవీ చెయ్యకూడదు. కోపాన్ని అణచుకొని ఉల్లాసంగా ఉండేందుకు ప్రయత్నించాలి.



జరిగిన కథ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్టే — ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ — చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒకరకమైన భయం. తీరా అతను కూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్ళముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షి మీదకి మనసు పోయింది. ఇదంతా జ్ఞాపకం వచ్చి కాస్సేపు ఆ వాతావరణాన్ని మరచిపోయాడు. విశాల శ్రీనివాస్ భార్య అని తెలుసుకున్న సూర్యం తన గమ్యాన్ని నిర్ణయించుకుంటాడు. శెట్టిగారు పదివేలు రొక్కం, తన దగ్గర వున్న రామం బాధ్యత సూర్యంకు వప్పచెపుతారు. విశాల బాధ్యతని సూర్యానికి అప్పగిస్తాడు శ్రీనివాస్. విశాల తన కోసమే జీవిస్తున్నట్లుగా విని ఆశ్చర్యపోయాడు శ్రీనివాస్.

15

ఆ వారం రోజుల్లోనే అమ్మా నాన్నా అనుకోకుండా వచ్చారు. ఎప్పుడో ఒకసారి ఇద్దరూ కలిసి వచ్చి ఒక నెల రోజులుండమని రాస్తే ఇప్పటికి తీరుబడి అయ్యిందేమో? వాళ్ళ రాక సూర్యం మనసులో యేవేవో క్రొత్త ఆలోచనలకు చోటు యిచ్చింది. ఈ ప్రశాంత వాతావరణం తండ్రికి నచ్చింది. అంగట వరండాలో పది గంటల రాత్రి వరకు అమ్మా నాన్న తనూ కుటుంబంలోని విషయాలనెన్నో మాటాడుకునేవాళ్ళు. వాళ్ళ కుటుంబానికి తన తృప్తు వర్తన, హోదా యెంత వెలుగు తెచ్చిందో సూర్యం తెలుసుకొని విడివడని బంధాలను మళ్ళీ అల్లుకొన్నాడు. తను తల్లి ఒడిలో నున్న బిడ్డలాంటి అనుభూతినే అమ్మ యెదరగా పొందాడు. ఈ తలిదండ్రులూ, తమ్ముళ్లూ, చెల్లెళ్ళూ వీళ్ళందరూ అంతా ఒక చెట్టులోనివారు. ఒక గుంపులోని పిట్టలు—ఒకే రకం పక్షులు— ఈ యేనుగుల సమూహాన్ని వదిలి వేరే తను వెళ్తే ఒంటిగా పట్టుబడి మావటీవాని శూలం పోటులకు గురి కావలసిందే!

తొందరపడి తన జన్మకూ, తన బాగోగులకూ, తను యిలా మనిషిగా ఆలోచిస్తూ గర్విస్తూ కదలడానికి కారకులైన తల్లిదండ్రులకు యెడబాటు కాలేదు. అలాంటిది జరిగేటప్పుడు భూమి సూర్యుని చుట్టూ కట్టుబాట్లు వదలి తిరగదు. ఈ కట్టుబాట్లు ధర్మ సమ్మతమైనవి. ధర్మం పాలించబట్టే యెండా, వానా, వెన్నెల, చలి వగైరా అన్నీ మనుషులు అనుభవించి ఆనందించగలుగుతున్నారు. తను ధర్మం విడిచిపెట్టి ఆత్మీయులైన వాళ్ళను నవ్వులపాలు చేస్తే లోకం హర్షించదు. తన్ను తానే హర్షించుకోలేడు. తనలో గర్వం చచ్చిపోయిందెప్పుడో. తన వెన్నెముక విరిగిపోతుంది. జీవితంలో యిక మిగిలింది నిరాశ. నిరాశతోనే బ్రతికే అవసరం వుండదు. నిరాశలో ఆశను చూడలేని మనిషి జీవచ్ఛవం. అంచేత విశాలను తల్చుకుని విడివడుతున్న బంధాలు తల్లిదండ్రుల రాకతో మళ్ళీ గట్టి పడ్డాయ్.

వచ్చిన వారం రోజుల వరకు అంతా సవ్యంగా జరిగిపోగానే సూర్యంకు తృప్తి కలిగింది. సాయంకాలం తండ్రి షికారుకు వెళ్లిపోయాడు. తల్లి వంట వేగిరం పూర్తి చేసింది. వంటమనిషి లాన్‌లో రెండు వాలు కుర్చీలు వేసాడు. దగ్గరగా పూలతో నిండిన నిద్రగన్నేరు చెట్టు సాయంత్రం కాగానే ఆకులన్నీ ముడుచుకున్నాయ్. వలపు పూలను పండించ లేని పచ్చని (క్రోటన్స్) మొక్క సంధ్యాకాంతులను యిముడ్చుకొని గాలికి ప్రక్కనే వున్న సూర్యకాంతం మొక్కవేపు వంగి వెక్కిరిస్తోంది. బంగారు ఛాయతో పూలనిండా వలపులను పండించి అందని వన్నెకాడు కోసం అర్రులు చాచి చివరకు నిస్పృహతో తల వంచిన సూర్యకాంతం మొక్క ఆ వెక్కిరింపుకు సమాధానం చెప్పలేక పోతోంది. తీసుకుంటే ప్రకృతిలో ప్రతి మొక్కా ప్రతి కీటకం, పక్షీ, వస్తువూ మనిషికి సంబంధించిన సందేశం యిస్తూనే వుంటుంది. మనిషికోసమే ఇవన్నీ బ్రతికి వున్నట్లు మనిషి చుట్టూ తిరుగుతుంటయ్.

అలాంటి ప్రశాంతమైన వాతావరణంలో అమ్మ సూర్యం పెళ్ళి ప్రసక్తి తెచ్చింది. తొందర లేదమ్మా అన్నాడు.

'చూడు నాయనా! కుటుంబం పేరు చెప్పి నిన్నన్ని రోజులింకా కట్టుబాట్లతో బంధిస్తాం. వయసులో కలిగిన కొడుకువు, నువ్వుండబట్టే మీ నాన్న బతుకు పంచు

కొన్నావు: అలాగే నీకూ వుండొద్దా? చాలా సమ్మంధాలు వస్తున్నాయ్ కానీ ఒక సమ్మంధం నచ్చింది.'

'అప్పుడే పిల్లను కూడా చూసేసారా?'

'మీ నాన్న—నేనూ వెళ్ళి చూసాం — చక్కని పిల్ల నాయనా. విశాలలాగనే వుంటుంది. ఒక విధంగా విశాలకంటే మెరుగే గాని తరుగు కాదు.'

'విశాల బ్రతు కేమైందో తెలుసా?' అన్నాడు.

ఈ ప్రశ్న తడబడుతూనే వేసి ఎందుకు వేసానని నొచ్చుకున్నాడు.

'ఏమైంది నాయనా—ఏమైంది?'

'భర్త పోయాడు'

'రామరామా— వింత ఘోరం జరిగింది' ఆమె కళ్ళల్లో కన్నీరు తిరిగి పోయింది. కాస్సేపయ్యాక చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంటూ 'ఇప్పుడెక్కడుంది నాయనా?'

'ఈవూర్లోనే'

'ఏం చేస్తోంది?'

'చదువుకుంటోంది'

'ఎవరా పుణ్యాత్ములు నాయనా. చదివిస్తున్నారు. భర్త యేమైనా వదలి పోయాడా?'

'ఏమీలేదు'

'అయ్యో రాత — ఒకసారి చూడాలని వుంది'

విశాల విషయంలో పడ్డ విచారంతో సూర్యం సమ్మంధం మాటలు ఆనాటికి ఆగిపోయాయ్. మరుచటిరోజు సాయంత్రం కారుచేసి అమ్మను విశాల వద్దకు తీసుక వెళ్ళాడు. అప్పుడే విశాల కాలేజీనుంచి వచ్చి చూసింది. సూర్యం తల్లిని చూడగానే ఆమె కాళ్ళమీద పడిపోయింది. విశాలను లేవనెత్తి గట్టిగా కౌగలించుకుని కన్నీరు కార్చింది. విశాల కూడా ఆమె మీదపడి యేడ్చింది. ఆమె యేడుపు చూడలేక సూర్యం బయటకు వచ్చేసాడు.

'ఊరుకో తల్లీ! దేముడు నీపై యింత ఆక్రోశం చూపించడానికి నివ్వేం తప్పు చేసావ్? కర్మ— మనచేత యేం లేదు — ధైర్యం తప్పించి...ఎలాంటి మాణిక్యానికి



విశాల బొట్టు ఆమె మీదకు అంటు కుంది. ఇద్దరూ చాపమీద కూర్చున్నారు.

'నిన్నటి వరకు అబ్బాయి చెప్పాడు కాదు. బాబు పెళ్లి విషయమై వచ్చాను. నిన్ననే చెప్పాడు. ఈ మాట విని నిజాశ్చర్య పోయాను.'

విశాల ఆమె ఇల్లు వదిలే వరకూ, తలెత్తి మాటాడలేదు, చూడలేదు.

అమ్మ త్రోవలో అంది.

'చిన్నపిల్ల — దాని ముద్దు ముచ్చటలేం తీరాయి!'

సూర్యం ఆలోచనలో పడి జవాబు చెప్పలేదు. అయినా తల్లి యింకా చెప్పుకు పోతోంది.

'అంత చక్కటిది మోడై పోవల సిందేనా?'

'సంఘం కట్టుబాట్లు అలావుంటే యింకేమౌతుంది?'

'లేదు నాయనా—ఆ చక్కదనం అడవిని కాసిన వెన్నెల కాకూడదురా! చూడు మీ స్నేహితుల్లో యెవరైనా ముందుకొస్తే— విశాలకు మళ్లీ పెళ్లి చెయ్యిందీ నాయనా?'

'అమ్మా — నివ్వేనా యీ మాటలంటు న్నావ్?' ఆశ్చర్యంగా ఆశతో సూర్యం అవగానే 'తప్పేం వుంది నాయనా!'

'మన గౌరికి చెయ్యగలిగావా?'

'గౌరి కడుపు పండింది. ఆ బిడ్డ ఒక దీపమై వెలుగు చూపిస్తుంది. కానీ విశాల కదేదీ లేదు. ఎవరూ 'నా' అన్న వాళ్లులేరు. మనిషి బ్రతుకే ముండి నాయనా?—అంధకారం. ఈ అభిమానాలు వెలుగులా ముందుకు పోనిస్తాయ్. ఎవరెంత అభిమానం చూపించినా రక్తసంబంధమైన అభిమానానికి మించింది యింకొకటి లేదు. ఆ అభిమానమే నీతో లేకపోతే మేం యింతగా గర్వించేవాళ్లమా నాయనా?'

సూర్యం తల్లి పిల్లడు, ఆమె యేమన్నా అతని ఒళ్లు పులకరిస్తుంది. ఆమె పేరెత్తితే ఒళ్లంతా భక్తి భావంతో ప్రణ మిల్లుతుంది. ఇంత యెదిగినా యింకా తను తన తల్లిదగ్గర నున్న బిడ్డడినే అనుకుంటాడు. అలాంటి తల్లి యింత ముందడుగు వేస్తుందని తను నమ్మలేక పోయాడు. ఇలాంటి అమ్మకో తన వుద్దేశం చెప్తే యేమంటుందో? అను

నాలుగు మరచాలు

కున్నాడేగానీ సమాధానం తల్చుకుని చెప్పలేకపోయాడు. విశాల తనది కాకండా యింకొకరిది కావటం తను సహించలేడు. మూడు ముళ్లు పడకపోయినా విశాలకూ తనకూ యేనాడో బాంధవ్య మేర్పడింది. వాళ్లిద్దరికి దేవలోకంలోనే దివ్యుల యెదరగా పెళ్లయిపోయింది. ఆ పెళ్లికి వాగిన బాజాభజంత్రీలు నరులకు వినిపించవు. వాళ్ల ప్రేమను చూడటానికి యీ కళ్లు పనికిరావు; అర్థంచేసుకోడానికి యీ మనసు చాలదు.

మరుచటి రోజు సాయంత్రం లాన్‌లో రెండు కుర్చీలు కావు, మూడు కుర్చీలు న్నాయ్. తండ్రి వేగంగా తిరిగివచ్చి వాళ్లతో పాటు కూర్చున్నాడు. ఈ వేళ తను వేగంగా తిరిగివచ్చా డెప్పుడో మళ్లీ పెళ్లి ప్రసక్తి వస్తుందని తనకు తెలుసు.

'మీ అమ్మ చెప్తేవుంటుంది. ఈ వైశాఖం దాటితే మళ్లీ ముహూర్తాలుండవు.'

'నా పెళ్లికి తొందరేం వచ్చింది?

'మనకు లేకపోవచ్చు. వాళ్లు ఆతృత వాళ్లకుండదూ?'

'నాకి పెళ్లి వద్దు'

సౌజామృత దధి

కావలసినవి:—

పుల్లటి పెరుగు —	1000	గ్రాములు.
ఏలక్కాయులచూర్ణం—	5	గ్రాములు.
దాసించెక్క చూర్ణం—	5	గ్రాములు.
తేనె ——	20	గ్రాములు.
మిరియాల చూర్ణం —	15	గ్రాములు.
పటికబెల్లంచూర్ణం—	400	గ్రాములు
పచ్చకర్పూరం —	2	గ్రాములు.

విధానం:—

పచ్చకర్పూరం తప్ప మిగతా వన్నీ కలిపి బాగా పిసికి వడగట్టి, ఆరసములో పచ్చ కర్పూరం కలిపి ఉంచుకోవాలి. రోజూ ఒక గ్లాసు చొప్పున పుచ్చుకోవచ్చును. మనస్సు కాహ్లాదాన్ని కలిగించడమే గాక ఆరోగ్యాన్ని రక్త వృద్ధినీ చేస్తుంది. సౌజామృత దధి అగ్నిమాంద్యాన్ని హరించి అనారోగ్యాన్ని దూరం చేస్తుంది.

—మూర్తి శ్రీ జయసౌజన్య

'మతిపోయిందిరా?' తండ్రి కాస్త కటువుగానే అన్నాడు.

'ఆ వచ్చిన ఆడది వూరుకుంటుందా?'

'ఏంచేస్తుంది? నీకాభయం అక్కర్లేదు.'

'ఏం చేస్తుందా? నేను చూస్తునే వున్నాను—నా యిరుగు పొరుగున జరుగు తున్నవి, నేను పెళ్లిచేసుకుంటే నా యింట్లోనే జరుగుతాయ్. నా జీతం దాని చీరలకీ వేషాలకీ సరిపోతుంది. తమ్ముళ్ల చదువులు చెల్లెళ్ల పెళ్లిళ్లు అయేవరకూ నాకు పెళ్లివద్దు.'

'అంతవరకు వూరుకుంటే ఆవయసుతో సరియైన పిల్ల దొరకటం కష్టం నాయనా!' అని తల్లి అందుకుంది. తండ్రి కాస్త కోపంగానే 'నీ అభ్యంతరం అంతా నీమాటలుబట్టి తమ్ముళ్ల చదువు విషయమే కదా! చెల్లెళ్లు యిద్దరిలో ఒకదాని సంబంధం స్థిరమైపోయింది—ఇంకొకర్తి చిన్నది కదా. మిగతా వాళ్లు దాని పెళ్లి కైముకు కలసివస్తారు—నీ పెళ్లం అంతా వెచ్చ పెట్టినా ఫరవాలేదు.'

'తమ్ముళ్ల చదువు సాగదు'

'పోనీ నీకాభయంవుంటే వాళ్లిస్తామన్న కట్నం వాళ్ల చదువుకని బ్యాంకులోవేస్తే సరిపోతుంది'

'అంతకట్నమే—!'


'మనం ఒకరికి యిస్తున్నప్పుడు ఒకరి దగ్గర పుచ్చుకోవటంలో తప్పేం వుంది. నేనేం వారిని యింత యిమ్మని దండించ లేదు. వాళ్లిస్తామన్నదే పుచ్చుకుంటున్నాను. ఆవిడ మమ్మల్ని దూరంచేసినా — నివ్వు మమ్మల్ని చెయ్యవనే విశ్వాసం మాకుంది.'

'కొడుకు మా చేతిలోవుంటే కోడలేం చేస్తుంది' అంది తల్లి.

'కొండమీదనించి దిగివచ్చిన కోతిని నమ్మలేం అమ్మా.'

'అలా అనకు నాయనా. అన్ని విధాలా నీహోదాకు, రూపుకు తెలివికీతగ్గ సమ్మంధం. మనం మళ్లీ వెతికినా దొరకదు. చెయ్యి వదలుకోవటం యిష్టంలేదు. ఒకసారి అమ్మాయిని చూడటానికి రావాలి. వారం రోజులు శలవుపెట్టి యింటికి వచ్చావంటే అక్కడనించి వెళ్దాం. నీకు తప్పక నచ్చు తుంది' తల్లి మాటలకు సూర్యం మౌనంగా వూరుకున్నాడు.

'మౌనం అంగీకారమేనా?' ప్రశ్నించాడు



“అవును, జానకి. నాకు తెలిసిన మంచి ఆరోగ్యవంతమైన కుటుంబాలన్నీ ‘హార్లిక్స్’ తాగుతాయి—అది పుష్టిని చేకూర్చడానికి ప్రధాన సాధనం

అంటారు జానకియొక్క డాక్టరు గారు

‘హార్లిక్స్’ యొక్క విశిష్టమైన ఆహార విలువ ఆయనకు తెలుసు. ‘హార్లిక్స్’లో మంచి సత్తువనియ్యగల మాంసకృత్తులు, ఉత్తమైన పూర్తి మీగడగల పాల పుష్టినిచ్చే సారము, గోధుమ, మాల్టు చేయబడిన బార్లీ వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థములు ఇమిడి ఉండుట కారణముగా అది సర్వ శ్రేష్ఠమైనది. ఉదాహరణకు, ‘హార్లిక్స్’ పాల యొక్క పుష్టి నిచ్చే శక్తిని రెండింతలు పెంచుతుంది.

జానకి తన కుటుంబములోని వారందరికీ ప్రతి రోజూ ‘హార్లిక్స్’ నిస్తుంది. దాని ప్రయోజనం కనిపిస్తూనే ఉంటుంది. వారు ఎంతో ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా ఉంటారు. అది ‘హార్లిక్స్’ పుష్టి నుంచి వచ్చినది. కుటుంబము యొక్క పుష్టికి సంబంధించి ఇంతవరకు ఎవరికీ ‘హార్లిక్స్’ను మించి మరొకటి తెలియదు.



‘హార్లిక్స్’ రిజిస్టరు కావింపబడిన ట్రేడ్ మార్కు.

‘హార్లిక్స్’—మంచి పుష్టికరమైనది

తండ్రి:

'నన్ను బలవంత పెట్టకండి'

'అల్లాడే వేధించాడు అనుకున్నాను...'

'నాన్నా!' సూర్యం ఆవేశపడ్డాడు. తండ్రి అక్కడనుంచి లేచి వెళ్లిపోయాడు. అతను యింకా అక్కడ వుంటే అతనికోపం అల్లకల్లోలం చేస్తుందని కాబోలు లేచి వెళ్లిపోయాడు.

'అమ్మా' అన్నాడు. తల్లివేపు చూడగానే సూర్యం కళ్లల్లోనే నీళ్లు పేరుకున్నాయ్.

'అమ్మా—నేను వేధిస్తున్నానా?'

'అతని కోపం యెప్పుడో వున్నదేగా! మనసులో యేమీ వుండదు. నేను ఇన్నాళ్లూ పడుతున్నది నువ్వు ఒక్కసారి పడలేవురా!'

'ఒక్కసారి కాబట్టే కష్టమనిపిస్తోందమ్మా!'

'అతని భయం అతనిది నాయనా! నీతో యేం తప్పు చెప్పు? పొరపాటున యే తప్పటడుగు వేస్తావో అని అతని భయం. చెయ్యి కాలాకా ఆకులు పట్టుకోవటం వలన లాభమేం వుంది?'

'ఆ భయంతో నా శక్తి మీరు అనుమానిస్తారెందుకమ్మా'

నాలుగు మంచాలు

'అనుమానించే అవకాశం యిచ్చావు'

'నేనే యిచ్చానా? ఎవరన్నారమ్మా?'

'మీ నాన్నగారు యేదో గాలి కబురు విన్నారు. ఎవరో అమ్మాయి నీ యింటికి వస్తోందని!' కాస్త మెల్లగా.

'పోనీ నీకాపిల్ల నచ్చిందా? మనజాతి పిల్లేనా? నీకు నచ్చితే మనజాతి పిల్లయితే వాళ్లకేం లేకపోయినా చేసేస్తాను. నువ్వు సంతోషంగా హాయిగా వుండటం నాక్కావాలి'

సూర్యం జవాబు చెప్పటానికి తటపటాయిస్తుంటే తండ్రి తిరిగి వచ్చాడు. కూర్చుంటూ

'నీ యిష్టమొచ్చినట్లు చెయ్యి. చిన్నవాడివి కాదు. పెద్ద ఆఫీసరువు. ఒకరు వేలెత్తి చూపించేటట్లు చెయ్యకు.'

'వాడికి తెలియంది యేముందండి' అని తల్లి అందుకుంది.

'మా వంశంలో డబ్బులేక పోయినా మర్యాదకు కొదవ లేదు ఎలాంటి వంశాన పుట్టాడు! ఆ మర్యాదను నిలపడమే కాదు—మరింత వృద్ధి చెయ్యాలి.'

'చుట్టరికాలు చేసుకున్నప్పుడు సంప్రదాయం చూశారు గాని డబ్బు చూశారు? ఇప్పటికీ మచ్చలేకుండా పోతున్నాం.'


'అమ్మా—' ఆవేశంతో సూర్యం పిల్చాడు. 'ఎక్కడకు నేనే మచ్చ తెస్తున్నట్లు బాధపడ్తున్నారు. మీ సాంప్రదాయానికి, గౌరవానికి భంగం తెచ్చే యేపని చెయ్యనని మాట యిస్తున్నాను. తండ్రికి తగ్గ కొడుకు, తాతకు తగ్గ మనుమడినని నిరూపించుకుంటానమ్మా!'

ఈ మాటలు అన్నాక సూర్యం అలసిపోయాడు. కళ్లల్లో నీళ్లు పేరుకున్నయ్. గతం అంతటినీ ఆ కన్నీటి తెర కప్పేసింది. మళ్లీ క్రొత్తజన్మ యెత్తినట్లనిపించింది.

* * *

తల్లీ తండ్రీ వెళ్లిపోయినా ఆరోజు సాయంత్రం జరిగిన సంఘటన హృదయంలో మరం వేసుకుని కూర్చుంది. ఒక యోగనిష్ఠలో వున్న ఋషి పుంగవునిలా సూర్యం యింకే విషయాన్నీ పట్టించుకోలేదు. ఏకాగ్రత కోసం పెనుగులాడి విశాల యెదరకు నెలరోజుల వరకు పోలేదు. విచిత్రమేమంటే ఆమె కూడా తన దగ్గరకు రాలేదు. అతని ధ్యానంలో దేనికి బదులు ఆమె ప్రతిబింబం ప్రత్యక్షంకాగానే కళ్లు తెరచేవాడు. కంటికి యింకేవో కనిపించినా మనసులో విశాల విహరించేది. ఆమె వేరు, తను వేరని యెంత ప్రయత్నించినా నిర్ణయించుకోలేక పోతున్నాడు. వసంతంలో చెట్లు ఆకులు రాల్చటం యెలా కాదో యౌవ్వనంలో ప్రేమ తలపులను రాల్చటం సాధ్యంకాదు. చిగురించిన వలపు పుష్పించి పలకబారి పండుగా రాలితేనే చెట్టుకు తృప్తి. తనకు యెన్ని వున్నా యేం చేసినా తృప్తి లేకపోవటానికి కారణం తను కాలానుగుణ్యంగా, ఒక రీతిగా నడవక పోవటమే.

నెల రోజులు కట్టడితో మనసును గొలుసులతో బంధించేసాడు. తరవాత మరి యెంతకాలమో యీ బలవంతపు బంధాలను వదుల్చుకోకుండా వుండలేక పోయాడు. సహజంగా అల్లుకున్న పూల తీగల్లాంటి ఆమె వలపు తీగల దరికి చేరకుండా యెలా గడపగలడు? ఒక్కనాడు తెగించి వెళ్లాడు. విశాల గుమ్మంలో ఉన్నా అతనిని చూచి చాటుకు వెళ్లిపోయింది ఏదో పరాయివాడికి మన్నన చేసే ఇల్లాలుగా ఆమె సంచరిం



టటం తనకు కష్టమనిపించింది. ఎన్నెన్నో మాటాడుదామని యేవేవో చెప్పుకుందామని వచ్చాడు. అతని కంటిలో నీరు వెంటనే బయట పడటానికి సిద్ధంగా వుంది. అతని ఆవేశం అప్పటికే నొక్కబడ్డ స్ప్రింగులా ఉంది. అతను స్ప్రింగు వదలటానికి సిద్ధంగా వచ్చాడు. ఆమె ప్రవర్తనతో అతని మనసు చివుక్కుమన్నది.

మూగపోయినది ఆమె గొంతుకే కాదు—మనసు—ఆ విశాల నేత్రాలు. నెల రోజులు రాలేదన్న అలుక అలా చేసిందేమోనని "ఇన్నాళ్ళూ పని తొందరల వలన రాలేక పోయాను విశాలా!"

దీనికీ ఆమె జవాబు యీయలేదు. తను అబద్ధం ఆడినట్లు ఆమె పోల్చుకుంది. ఈ నెలరోజుల్లో ఆఫీసు పనిమీద ఒకయ్యేదుసార్లైనా పట్నం వెళ్ళాడు. రెండుసార్లు రామంకంట పడ్డాడు. రామం విశాలతో చెప్పేవుంటాడు. ఆమె యెప్పటికీ యిదివరకున్న విశాల కాలేదు. ఏదో అవమానం అతని మనసులో చొచ్చుకపోయింది. ఆమె నగుమోము చూడాలన్న కోరిక తీరలేదు. ఆమె తేనె పలుకులు విని అర్రులుచాచి ఆవేశపడాలన్న వూహ చచ్చిపోయింది. తిరిగి యింటికి వచ్చాక మనసు పరిపరి విధాలపోయింది. ధర్మాధర్మ విచారణ చేసుకున్నాడు. దోషి న్యాయాధిపతిగా తనే రెండు భాగాలై విమర్శించుకుని తీర్పు చెప్పుకున్నాడు, విశాలను తను కట్టుకోలేనప్పుడు తనకేం అధికారం వుంది? తన తప్పానికి తగ్గట్టే తను మెసలుతున్నాడని తట్టింది.

మళ్ళీ మరుచటి రోజూ వెళ్ళాడు. ఆమె స్వభావంలో మార్పురాలేదు. కోపంతో తిరిగి వచ్చినా నాల్గోరోజూ మళ్ళీ వెళ్ళాడు. ఆమె యీసారి యింకా లోనికి వెళిపోయింది. మార్యం యేవేవో నిష్టూరాలాడాలనుకున్నాడు. కాని ఒక్కమాటా దుఃఖంతో బయటకు రాలేదు. ఇలా ఆమె యింత బిగిరం మారటానికి కారణం అడక్కుండా పోదల్చుకోలేదు.

'ఏం అదోలా వున్నావు' వెళిపోయేముందు అడిగాడు.

'ఏం? బాగనేవున్నాను' జవాబు చాటు మంచే వచ్చేసింది.

ఒకసారి యిద్దరూ యిూ శనివారం

కాకూడదూ ?'

'ఎక్కడికి?'

ఈ ప్రశ్న సూర్యంని చకితుని చేసింది.

'ఎక్కడికో—ఎక్కడికీలేదులే—వస్తాను'

అంటూ వెళిపోవబోయాడు. అతను వెళ్ళిపోయాక ఆమె వెక్కి వెక్కి యేడవ నారంభించింది. ధైర్యంగా నున్నవాళ్ళు అధైర్యాన్ని మనసులో ఒకచోట కట్టిపెట్టారు. ఒకోసారి ఆకట్లు తెగి అధైర్యం విజృంభించి కన్నీటిని కార్పిస్తుంది. ఆమె మళ్ళీ ధైర్యాన్ని తెచ్చుకునేసరికి చాలా సేపయ్యింది.

సూర్యం పంతంమీద యింటికి వచ్చాడు. ఆ తొందరలో కాగితం కలం తీసాడు.

'మీకు యీ వుత్తరం యింత త్వరలో రాస్తున్నందుకు క్షమించండి. మీ అభిమానాన్ని, మంచితనాన్ని నా స్వలాభంకోసం వద్దనుకున్నా వినియోగించుకుంటున్నాను. ఈ ఋణం యెలా తీరుస్తానో నాకేం అర్థంకావటం లేదు. ఏ హోదాలేని వాడికి ఒకహోదా యిచ్చారు. ప్రస్తుతానికి యే ఆశా లేనివాడికి ఒక ఆశాకిరణం ప్రసరిస్తేగానీ బ్రతకాలనే వాంఛ పోతుంది. ఆ ఆశ మీదగ్గరలో వుంటే వస్తుందని నమ్మకం. ఇక్కడవున్న నాపై ఆఫీసరును కాదని డిపార్టుమెంటు పెద్దయ్యైన మీకే నాబాధ విన్నవించుకున్నందుకు నన్ను మన్నిస్తారని ఆశిస్తాను. ఇక్కడి నుంచి నేను వీలైనంత వేగిరంగా కదిలేటట్లు చేస్తారని యెదురుచూస్తుంటాను.

మీ విధేయుడు.

సూర్యం'

వెంటనే కవరులో పెట్టి సర్కారు టప్పను రాసాడు. ఆ రాత్రంతా తర్జన భర్జన చేస్తూనే వున్నాడు. ఇక్కడ నుంచి దూరమైతేగానీ విశాలకు చదువు కూడా అబ్బదు. చదువు అబ్బనిది ఆమె డాక్టరెలా అవుతుంది? ఆమెను తను పెళ్ళి చేసుకోలేనని దృఢంగా తట్టింది. వ్యవహారం యిటో అటో తేల్చటం బుద్ధిమంతుల లక్షణం. లేనిపోని ఆశలు యిప్పటికే రేకెత్తించాడు. ఆమె యీ ఆశలను పెంచి పెద్దచేసిన ఒక్కసారి అవి అడియాసలని తెలుసుకోగానే ఆత్మహత్యకు సిద్ధపడవచ్చు. దగ్గరగా వుంటే యే అఘాయిత్యమైనా జరగవచ్చు. ఏ తొందరపాటు వల్లనైనా ఆమెను బలవంతంగా చెయ్యవచ్చు. తన కాలు జార్చితే తండ్రి అసలే ఆవేశపరుడు. తెగించి యేమైనా తొందరలో ఘోరమైన సాహసానికి పడిగట్టే అతని మూలాన తన తల్లికి, కుటుంబానికి తీరని అపచారం జరుగుతుంది. కొంత కాలం దూరంగా వుంటే మనసులో తొందరపాటు తగ్గుతుంది. సావకాశంగా ఆలోచించి పనులు నెరవేర్చటం జరుగుతుంది.

ఇంకా యెన్నెన్నో విధాల తల్చుకున్నాడు. విశాల ముఖం చూడకుండా యెలా వుండగలడు? ఆమె యింత సన్నిహితంగా యింకెప్పుడూ లేదు. ఇద్దరూ కలసి నివసిస్తున్నట్టే తను వూహించుకొంటాడు. ఆమె కోసమే తను బ్రతికున్నానన్న తలపు ఆ వుత్తరాన్ని పోస్టు చెయ్యకూడదని చెప్పింది. మళ్ళీ తండ్రి తల్లి జ్ఞప్తికి వచ్చారు. విశాల శ్రీనివాస్ భార్య, ఆమె అతని దగ్గరే కొన్నేళ్ళు వుంది. మనసులు దూరమైనా శరీరాలు దగ్గరనే వున్నయ్. ఉప్పొంగిన యౌవ్వనం ఒకోసారి యిష్టాయిష్టాలతో సంబంధాలు త్రెంచుకొని కోరికలను తీర్చుకొంటుంది.

ఏనాడు విశాలను కాదన్నాడో ఆ నాటితోనే ఆమెకూ తనకూ యెడబాటైంది. మళ్ళీ లోకం వేలెత్తి చూపించే పరిస్థితి తనెందుకు తీసుకరావాలి? ఆమెను ఎంతగా ప్రేమించినా ఆ ప్రేమలో ఒక మారు మూల మాలిన్యం కొద్దిగా కలిసేవుంటుంది. అలాంటి మాలిన్యం ఆమె యెవర్నీ పెళ్ళాడకండా తనలానే వుండిపోతే వుండకపోయేది. ఆమె తనపై ఆశ పెట్టుకుందంటే అతని మాలిన్య రహితమైన ప్రేమపై విశ్వాసం ఉండబట్టే ఈ విశ్వాసాన్ని తనలోనూ చొచ్చుకునే మనోనిబ్బరం నిర్మలత్వం వచ్చే వరకూ దూరంగా ఉంటేనే మంచిదని ఉత్తరాన్ని పోస్టు చేసాడు.

పది రోజుల్లో జవాబుకూడా వచ్చింది. ఈలోగా ఎంతో ఆరాటపడిపోయాడు. చివ్వరి రోజుల్లో విశాలను చూడటానికి వెళ్ళాడు. ఆమె మార్పు అతనికి భరించరానిదైంది. కారణం అడుగుదా మనుకున్నాడు దానికి జవాబు.

'నేనింకా యెంతకాలం యీ ఒంటరి బ్రతుకు భరించలేనని' అంటే తను జవాబు చెప్పలేడు. అందుకే కారణం అడగటానికి సాహసించ లేకపోయాడు. సర్కారు నించి ఉత్తరం వచ్చాక విశాల దగ్గరకు వెళ్ళాడు.

'నాకు బదిలీయైంది!'

'ఎక్కడకు ?'

'ఢిల్లీ !'

'ఒంటిగానే వెళ్తున్నారా?'

'హాఁ...మా అమ్మ రాలేదు.'

ఈ మధ్య ఆమె తొలిసారి కన్నెత్తి అతని కళ్ళల్లోనికి చూడగానే అతని హృదయం ఉప్పొంగింది.

'ఇంత వేగిరం బదిలీ వచ్చింది. కావాలని చెయ్యించుకోలేదుగా?'

ఈ ప్రశ్నకు తను మౌనం దాల్చగానే

'దూరాన వుంటారు. ఎప్పుడో చూడాలని మనసు పుట్టినా రావటానికి కాదు'

'దగ్గర వుండగా వచ్చాను. రమ్మని కోరితే యెక్కడికని అడిగావుగా?'

'క్షమించండి. మీ మనసు కష్టపెట్టాను. దూరంగా వెళ్ళిపోతున్నారు. ఎలా వుండటమో...ఏమిటో...'

సూర్యం ఆమె కన్నీరు కారుతున్న కళ్ళ వేపు చూసాడు. ఆమె ఆ నీరు తుడుచుకోడానికి ప్రయత్నించలేదు. ఇంకెంతో సేపూ అలా చూస్తూ వుండలేక పోయాడు. ఆమె దగ్గరగా చేరి ఆమె చీర కొంగే పట్టుకుని కన్నులు తుడవగానే ఆమె వెక్కి వెక్కి యేడుస్తూ అతని భుజం పై తల ఆన్చేసింది. అతను అంతా మరచిపోయి ఆమెను గట్టిగా కౌగలించి,


'వూరుకో...విశాలా...వూరుకో' అతనూ యేడవటానికి వుపక్రమించాడు. కాస్సేపటికి గానీ యిద్దరూ యీలోకాన పడలేదు — ఏదో తప్పుచేసినట్లు మళ్ళీ బాధపడసాగారు.

'వస్తాను' అన్నాడు సూర్యం.

ఆమె మౌనంగా అతనిని గుమ్మం వరకు అనుసరించింది. ఆవేశాలు అణిగాక ఆ మధురమైన ఘట్టాలు వేరే అర్థాలను యిచ్చాయి. ఎందుకు తొందరపడ్డానని అతడు విసుక్కున్నాడు. కానీ ఆ ఘట్టం తుడిచిపెట్టే సాహసం లేక పోయింది.

(ఇంకా వుంది)

చదివారా! జబ్బుపడ్డారా!



కె. రామలక్ష్మి

నా చిన్నప్పుడు స్కూలుకి వెళ్ళాలని లేకపోతే తలనొప్పి వచ్చేది. కడుపు నొప్పి వచ్చేది. గిలగిలలాడిపోయేదాన్ని. ఏ లెక్కల పరీక్షో వున్నరోజైతే—ఒళ్ళు తెలియక పడిపోయేదాన్ని. మా యింట్లో అత్తయ్యకి తప్పించి నామీద నమ్మకం మిగిలిన వాళ్ళకి తక్కువ. అంచేత అంతా "స్కూలుకి వెడితే అదే పోతుంద'ని వాదిం చుకుంటున్నంతసేపూ బాధతో విలవిల్లాడే దాన్ని. లేదా అత్తయ్య 'పోనీయండ్రా నిజంగా ఒంట్లో బాగులేదేమో' అన్న మరుక్షణంనుంచీ నా బాధ కొంచెం తగ్గు ముఖం పట్టినట్టుండేది!... నేను పెద్ద దాన్నయిన దగ్గరనుంచీ — యీ సంగతే ఆలోచిస్తూండేదాన్ని—మన రోగాల్లో ఎన్ని ఊహాజనితాలు? ఎన్ని వాస్తవాలు ? అని. ఈ రోజుల్లో అయితే - రోగాలను గురించీ, లక్షణాలను గురించీ చదివి చదివి, వినివిని, జెరోమ్ కె. జెరోమ్ 'త్రిమెన్ ఇన్ ఏ బోట్'లో లాగా ప్రతి రోగలక్షణం మనకి ఉన్నట్టే అనిపిస్తుంది. అనిపించడం ఏం కర్మ. ఉన్నట్టే ఉంటుంది!

రోగాలను గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్షుణ్ణంగా తెలుసుకో వలసినదే. కాని అవన్నీ తమకున్నాయని బాధపడిపోవడంతోనే వస్తుంది చిక్కు. గోకుడు పుండు కాన్సరనుకోడందాకా మన ఆలోచనలు వెళ్ళిపోతే ఎలా?

'పేపర్లో ఏదో రోగం ప్రబలంగా ఉం దని వచ్చిన మర్నాడు—ఆరోగం ఉందేమో ననుకుని నన్ను చూడవచ్చే జనానికి అంతుండదింక.' అన్నారొక డాక్టరు. ఇంతెందుకు. జాండిస్ ఉందని చదివి డాక్టర్ల దగ్గిరకి పరుగెత్తేంగాని తక్షణం నీళ్ళు కాచుకుని తాగడం ప్రారంభించలేదు— ఇది కదా ముఖ్యం. చిన్న విషయాలలో శ్రద్ధ తీసుకోకుండా చావుకి ఆలోచించు కోవడం మామూలు మనిషి స్వభావం. 'అడ్డదిడ్డంగా పడుకుని నడుం పట్టేస్తే 'లంబాగో' అంటాడు మావాడు. ముద్ద పప్పు ముక్కల పులుసూ అప్పడాలూ వడియాలూ దట్టించి అజీర్ణంచేస్తే— అల్సర్స్ ఉన్నాయేమో! అంటాడు సాలో చనగా మావాడు! మా డాక్టరుగారు ఏమంటారో తెలుసా? 'పిల్లల విషయం లోనే అశ్రద్ధ చెయ్యకు. వాళ్ళు గోల చేస్తూంటే ఏం ఫరవాలేదు. కొంచెం నిశ్శబ్దంగా ఉంటే డాక్టరుకోసం, అస్సలు ఉలక్క పలక్క వుంటే ఏంబులెన్సు కోసం పంపించు' అంటారు. పిల్లల విషయం సరే. ఇక మన పద్దతే అస్సలు సమస్యలు. అనారోగ్యం ఊహించుకున్నంత సులభంగా లాటరీలో టిక్కెట్టు వస్తుందనికూడా వూహించం. కొందరు లబోదిబో అంటూ డాక్టర్లదగ్గిరకి పరుగెడుతారు. కొందరు సైలెంటుగా వూరుకుని కుళ్ళిపోతూ 'యీ చిన్న విషయానికి డాక్టరుగారి నెందుకు తొందర చెయ్యడం' అంటూ వూరుకుంటారు. అప్పలిలాంటి వాళ్ళు వెడితే ఒక్కమాటతో అనుమాన నివృత్తి అయి పోతుంది.

పెద్దరోగాల చిన్నలక్షణాల దగ్గిరనుంచీ అంతా తెలుసుకోవడం ఎంతైనా మంచిది. కాని వాటికోసం ఎదురు చూడ్డం అర్థం లేని పని! ఇలాంటివన్నీ యింత జాగ్రత్తగా పట్టించుకునే ప్రజలే—అసలు వెన్నుపోటు పొడిచే—మందులూ మాకులూ, వి.డీలూ కప్పిపెడతారెందుకు? అర్థం కాదు. ముఖ్యంగా కుర్రవాళ్ళకి పబ్లిసిటీచేసి చెప్ప వలసినవి—యివే. అతితెలివి, డేర్ అని నల్లమందు, భంగు, మార్జువానా లాంటి వన్నీ ప్రయోగం చేయడం, మగతనానికి నిదర్శనన్నట్టు జడ్డవైన తిరుగుళ్ళా తిరగడం—యివెంత అనర్థమో విశదం అయేలా—తెలియచెప్పాలి. కాని రొంపకి మందుకి బదులు అదెన్ని రోగాలకి నాందో చెప్పడం అనవసరం! రొంప పడితే ఓ క్షణం — రాబోయే రోగాలను తలచుకుని చచ్చాను నేను. మరుక్షణం మిరియాలచారు తాగేసు — అది వేరేసంగతి! కాని చదివి చదివి యీ క్షణ క్షణం చావుకోరుకోవడం దండగ తెలుసుకోవడం ముఖ్యంగాని అను భవించడం కాదు— ●



గుడ్ 'గుడ్‌న్యూస్!...' అంటూ ప్రవేశించాడు మా శర్మ.

పుస్తకాలు చదువుతున్నవాళ్ళు, పత్రికలు తిరగేస్తున్న వాళ్ళు, ట్రాన్సిస్టర్సు వింటున్నవాళ్ళు అంతా ఒకసారి వాడివైపు చూచారు ఏమిటన్నట్లు ?...

వాడేం వురుకులు పరుగులమీద వచ్చాడేమో, రొప్పుతూ రొజుతూవచ్చి నాపక్కనే బెడ్డింగ్ మీద కూలబడుతూ మంచినీళ్ళు అన్నట్లు సైగచేశాడు. వెంటనే మా రెడ్డి కూజాలో నీళ్ళు వంచి తెచ్చియిచ్చాడు. గ్లాసులో నీళ్ళన్నీ గటగటా తాగేసి, గ్లాసు రెడ్డిచేతి కందించి, నావైపుతిరిగి, 'ఒరేయ్ మూర్తీ!... కొంచెం వక్కపొడి అందుకో.' అన్నాడు. నాకు ఒళ్ళు మండిపోయింది. వస్పెన్సు అంటే నాకు తలనొప్పి. ఆ సస్పెన్సును భరించలేకనే పత్రికల్లో సీరియల్స్‌ను చదవను. శర్మగాడి యీ వెధవ సస్పెన్సును చూస్తుంటే నాకు పిచ్చికోపం వచ్చి, చేతిలో వెలుగుతున్న సిగరెట్ సూటిగా గురిచూసి వాడిమొహంమీద కొట్టాలనిపించింది. అయితే మావాడు చౌధరి యిలాంటి ఆలస్యం భరించలేడు. దానికి తోడు వాడిదగ్గర ఎప్పుడూ 'వొక్కపొడి స్టాకు వుంటుంది. వాడు పొట్లం చించి, యిరవై పైసల వొక్కపొడి మొత్తం వాడిచేతిలో పోసి, యిక చెప్పమన్నట్లు చూశాడు.

శర్మ తీరిగ్గా వొక్కపొడి నములుతూ మరోగ్లాసు మంచినీళ్ళకు సైగచేసి, 'మరే ...మరి...' అంటూ నాన్చుతుంటే నాకు వొళ్ళుమండి,

'యిక అఘోరించవోయి.' అన్నాను పళ్ళు పటపట లాడిస్తూ.

'అసలు కాఫీ యిస్తేనేగానీ పెదవి కూడా విప్పనంతటి 'గుడ్‌న్యూస్'ని ఏదో యీవేళప్పుడు ఫ్లాస్కు పుచ్చుకుని తగలడ లేరులే అని కన్సెషను యిస్తే ఏమిట్రా వళ్ళు కొరుకుతావ్ ?' అన్నాడు మాశర్మ.

వాడు నాన్చేకొద్దీ మాకు కుతూహలం పెరిగి, యింతదాకా పూరికే వింటున్న మాశాస్త్రి కల్పించుకుని, 'శర్మా!... యింతకీ ఏమిటా గుడ్‌న్యూస్ ?' అని అడిగాడు. మా లాడ్జిలో అందర్లోకి శాస్త్రి కాస్త పెద్దవాడే కాకుండా, కొంచెం రిజర్వుడుగా వుంటాడు. అందుకని మా అందరికీ అతడంటే గౌరవం ఎక్కువ

శాస్త్రి అడిగాడంటే తప్పక చెప్తాడు శర్మ. అందుకని, రవి, రాజా, నేనూ అప్పారావు అంతా ముందుకు జరిగి కూర్చున్నాం.

అప్పటికి రెండోసారు మంచినీళ్లు తాగటం పూర్తిచేసి, 'అదేరా...వాడు... మనవాడు...ప్రేమించి పెళ్లిచేసుకో బోతున్నాడురా...' అన్నాడు; అప్పటికీ వివరాలు చెప్పకుండా.

'మనవాడంటే ?... సురేఖను ప్రేమిస్తున్న సుబ్బారావా ?... శశిరేఖను లవ్వాడుతున్న సతీషా ?... విద్యుల్లతతో ప్రేమాయణం సాగిస్తున్న వీర్రాజా ?...మనవాళ్లు బోలెడుమంది వుండిరి...ఎవరో వివరంగా ఏడవకపోతే ఎట్లారా?' అని కోప్పడ్డాడు రవి.

'అబ్బే వాళ్లెవరూ కారురా...సూర్యం... మన సూర్యంగాడురా ... హాకీ సూర్యం.' అన్నాడు శర్మ...

'ఆఁ !...' అన్నాం మేమంతా నోళ్ళు వెళ్లబెట్టి, ఎవ్వరికీ నమ్మ శక్యంకాని వార్త యిది ! అలాగే ఒకక్షణం గడిచిన తర్వాత ...

'ఒరేయ్ మూర్తి! వాడ్ని గిచ్చిచూడు... వాడేం నిద్రపోతున్నాడో మెళుకువతో వున్నాడో?...' అన్నాడు గాభరాగా రాజా.

'ఒరేయ్ శర్మా ! ... మా అందరిలోకీ నువ్వు మంచివాడివనుకుంటిమి కదరా ...యీ బాటిల్ అలవాటు ఎప్పుడు చేసుకొన్నావురా ...ఒరేయ్ ఎందుకన్నా మంచిది ఆబక్కెట్టు నీళ్ళు యిట్లాపట్రారా దిమ్మరిద్దాం...' అంటూనే వచ్చి వాడి మూతిదగ్గర మూతి పెట్టి వాసన చూస్తున్నాడు అప్పారావు.

'వీడికి 'సోమ్నాంబ్యులిజమ్' వుందని తెలుస్తే...ముందుగానే డాక్టరుకు చూపించేవాళ్ళంగదరా...' అన్నాడు చౌధరి దిగులుగా.

'ఓరి నాయనోయ్ ... జాగ్రత్తగా కనిపెట్టి వుండమని, మొన్న మావూరెళ్లినప్పుడుకూడా వాళ్ళ నాయన మరీ మరీ చెప్పాడురా...ఇప్పుడు ఏం చెయ్యాలిరా?... ఒరేయ్ శ్రీధర్...ఆ రైల్వేగైడుతీసి వాళ్ళూరుకు బండెప్పుడుందో చూడరా ... కనీసం టెలిగ్రాము కొట్టైనా 'కాచ్'వేద్దాం' అన్నాడు ఏడుపుగొంతుతో మా రెడ్డి,

'అది కాదురా...అసలీ కండిషన్‌లో వీణ్ని తీసుకుని మనమేం పోగలం...ఈమధ్య మన జనరల్ హాస్పిటల్లోకూడా యీ వార్డు పెట్టారట. కాస్త నయంగావుంటే అప్పుడు వాళ్లేరు తీసుకెళ్ళొచ్చు. అరేయ్ వీర్రాజూ ...అర్జంటుగా ఒక రిక్షా పిల్చుకురారా...' అన్నాను అప్పుడే లోపల కడుగుపెడుతున్న మా వీర్రాజుతో...

'అవునుగానీ...యీ ఏడుగంటల వేళప్పుడు ఆ గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకెళ్తే, ఆ డాక్టర్లు వుంటారో వుండరో... వున్నా ఏ స్థితిలోవుంటారో... అందుకని... ఎందుకైనా మంచిది... సుబ్బారావ్ !... నువ్వెళ్లి ఓ రెండు డజన్లు నిమ్మకాయలు పట్రా...ఇదుగో సీడొక్కు సైకిల కాదు... రాజుది 'ర్యాలీ' వుంది ... తీసుకెళ్ళు ... సతీషూ !...నువ్వు మన షాపుకెళ్ళి అక్కడున్న మంగల్ని అర్జంటుగా వెంటబెట్టుకు వచ్చెయ్' అంటూ అప్పుడే వస్తున్న సుబ్బారావునీ, సతీషునీ పురమాయించి అప్పటికే బక్కెట్టు నీళ్ళతో ప్రత్యక్షమైన అప్పారావును, 'కాస్సేపు ఆగు ... ఆ జుట్టు తీయించి, నిమ్మకాయలు మర్దనాచేయించి, ఆనకపోద్దాం నీళ్ళు' అని ఆపి, మావైపు తిరిగి, 'మీదగ్గరెవరిదగ్గరన్నా బెడ్షీంగులు తాళ్ళుంటే పట్టుకు రండి...ఎందుకైనా మంచిది. కాళ్ళూచేతులూ కట్టేద్దాం.' అన్నాడు శాస్త్రి.

శాస్త్రి ఆజ్ఞను నిముషాలమీద అమలు జరపబోతున్న మమ్మల్ని చూచి, 'ఓరి బాబురోయ్ ! నాకు పిచ్చిపట్టలేదురా... అరేయ్ నిజంగానే సూర్యం పెళ్ళాడబోతున్నాడురా...' అంటూ మా చేతుల్లోనుండి గింజుకోసాగాడు శర్మ.

'ఒరేయ్ శర్మా... ఆడపిల్లల నీడపడితే అదిరిపడి పారిపొయ్యే మన సూర్యం, వాళ్ళు ఒక గేటునుండివస్తుంటే యింకో గేటులోంచి జారే మన సూర్యం ... కాలేజిలో 'మిస్ కాలేజి' అని ఎవర్నంటారో... 'జ్యోతిర్లక్ష్మి' అని ఎవరికి పేరో, 'రాకెట్' ఎవరి నిక్‌నేమో తెలియని ఆడద్వేషిని మనందరిచేతా బుష్మ్యత్వంగుడనిపించుకున్న సూర్యంగాడు...హాకీగ్రౌండును పెళ్ళాడేసి అక్కడే మకాంపెట్టేసిన మన సూర్యంగాడు ... లవ్వాడి పెళ్ళాడబోవడమనేది మాతున్న వాళ్ళు నమ్మరటూ?' అన్నాడు రెడ్డి.

'ఇదుగో రెడ్డీ...ఆ పరిస్థితిలో వాడితో మాటలేమిటిరా?...ముందునే చెప్పినట్లు చెయ్యండి.' అని మందలించాడు శాస్త్రి. దాంతో మేమంతా వాడ్ని కదలకుండా పట్టుకుంటే, రెడ్డి అప్పారావు వాళ్ళంతా తాళ్ళేసి కట్టేశారు, శర్మగాడు తిట్టిపోస్తున్నా పట్టించుకోకుండా...

ఈలోపల పొదితోసహా ప్రత్యక్షమయ్యాడు మా ఆస్థానమంగలి. మావాడి స్థితి చూసి కళ్ళంట నీళ్ళుపెట్టి, యిది వరలో తను ఎంతమందికి యీ విధంగా నిమ్మకాయలు మర్దనాచేసి మతితెప్పించాడో చెబుతూనే కత్తి నూరుతున్నాడు. అతనికి చెంబుతో నీళ్లివ్వడానికి నేను లేచాను. రెడ్డి, సుబ్బారావు తెచ్చిన నిమ్మకాయలు తరుగుతున్నాడు. చౌధరి నీళ్ళగదిలోవున్న స్టూలు తేవడానికి వెళ్ళాడు. ఆ అదనుచూసి మా శర్మ పారిపోడానికి లేచాడు. అయితే వెంటనే మా మిగతా వాళ్ళు పట్టుకుని బలవంతాన కూర్చోపెట్టారు. వెంటనే మా మంగలికి, వాడు ఎన్నాళ్ళనుండో ముచ్చటపడి పెంచుకున్న 'సైడ్‌లాక్స్' లాగేస్తుంటే యింత గుండె నిబ్బరంకల నాకే కళ్లంట నీళ్ళొచ్చాయి. వాటినిచూసి నేను 'జగత్‌పట్టీలు' అనిపిలుస్తుండేవాడిని ! ...

'అయ్యో ! వాళ్ళ నాయన సంబంధాలు కూడా చూస్తున్నాడురా వీడికి. నేను ఆయనకు ఎట్లా మొహం చూపించాలి.' అంటూ వాపోతున్నాడు రెడ్డి.

'ఒరేయ్ మీకందరికీ దణ్ణం పెడతానురా...కావాలంటే సూర్యం వచ్చేదాకా ఆగండిరా. వాడొచ్చాక, వాడు అబద్ధమంటే... మీరు చెప్పమండలతో కొట్టినా పడతానురా ...ఒరేయ్ ఆర్నెల్లకుగానీ మళ్ళీ యింత జుట్టు పెరగదురా' అని శర్మ ప్రాధేయపడుతుంటే నాకు జాలేసింది. అందుకని, 'శాస్త్రి !...పోనీ సూర్యంకూడా హాకీనుండి వచ్చే టైమయింది కదా. కాస్సేపు చూద్దామా?' అన్నాను.

'సరే.'నన్నాడు శాస్త్రి...ఈలోపల మా సూర్యంగాడి డొక్కుసైకిల్ చప్పుడు కావడం, రవి పరుగెత్తుకుంటూవెళ్ళి అడగడం జరిగిపోయింది. దాంతోవాడు నృసింహావతారం ఎత్తి, 'అరేయ్ శర్మిగా! ఎవ్వరితో చెప్పొద్దని చెబితే...నువ్వు వూరువూరంతా టాంటాంవేస్తావ్రటా?' అంటూ పులిలాగా వాడిమీద లంఘించాడు.

శర్మది అసలే బక్కప్రాణం ... సూర్యమేమో హాకీ కెప్టెను. ఆరడుగుల పొడవు. అందుకని మేమంతా అడ్డపడి శర్మను సూర్యం చేతిలోంచి విడిపించి యిక వాడిమీద యుద్ధానికి బయలుదేరాం... 'హాల్ట్ !'

పెళ్ళి ప్రెజంటేషను

మాకు తెలియకుండా, గా నల్లపోలు, సహా యాలు తీసుకోకుండా యింతపని చేసింది కాక...పాపం వాడిమీదకు పోతావా?' అంటూ చుట్టూ ముట్టి గందరగోళంచేశాం.

ఆ తర్వాత అసలు కథ చెప్పమని మేమంతా గొడవచేస్తే వాడుటూకీగా చెప్పిన కథ యిది...

వాడు హైద్రాబాద్‌లో స్టేటుకు ఆడేటప్పుడు సువర్చల వచ్చిందిట. సువర్చలకు ప్లేయర్సంటే మహా ఎడ్మిరేషన్‌ట! ...గ్రౌండులో వాడి ఆటచూసి వాణ్ణి కంగ్రాజ్యులేట్ చెయ్యడానికి వచ్చిందిట. ఆతర్వాత హైద్రాబాద్‌లో వుంటున్న వాళ్ళ అన్నయ్యగారింటికి 'టీ'కి పిలిచిందిట. అలా అలా వృద్ధిపొందిన స్నేహం యిప్పుడు యిలా మొగ్గ తొడిగిందిట...అదీ వాడు చెప్పింది!...

'ఇంతకూ ఆ సువర్చ లెవ్రరా?' అన్న నా ప్రశ్నకు మావాళ్ళంతా ఏకగ్రీవంగా ఖస్సుమంటూ లేచారు. 'అరేయ్ ఫూల్! సువర్చల తెలియదూ టా. మన కాలేజి మ్యూజిక్ కాంపిటీషన్సులో ఫస్టు ప్రైజు తెచ్చుకున్న మధురగాయని తెలియదంటే నవ్వుతారుగానీ...చిట్టితండ్రి!... నీ యిగ్నోరెన్సును కాస్సేపు దాచిపెట్టుకు.' అన్నారు.

'అరేయ్ సూరిగా!...ఆడవాళ్ళ పొడ గిట్టదంటూనే...ఎట్లాంటిపిల్లను కొట్టేశావురా!... భేష్!... పదముందు మా అందరికీ చపాతీ కుర్మా పెట్టించి ఆతర్వాత పిక్చరు చూపించాలి నువ్వు.' అన్నాడు రెడ్డి.

'ఒరేయ్ సూరీ!... నీ పెళ్ళికాదుగానీ ...కష్టపడి పెంచుకున్న నా స్లైడ్‌లాక్స్ కాస్తా పోయినయిరా...నాకు కనీసం ఒక స్వీటూ, ఒకహాటున్నా యిప్పించాల్రా?' అన్నాడు శర్మ చంపలు తడిమి చూసుకుంటూ.

'అసలిదెబ్బతో ఆహిప్పీజుట్లు గూడా గొరిగించి పారెయ్యక ఎప్పుడో అనుకున్నావీడికి? ...పని పిచ్చుకలు గూళ్ళు కట్టుకోవచ్చు ఆ జుట్టులో... సరిపోరి! దేన్నొస్తున్న వచ్చి వీడికి 'క్రూకట్' చేసిపో.' అని ఆర్డరు పడేశాడు సూర్యం.

'బంగారంలాంటి నా స్లైడ్ లాక్స్ తీయ్యాక క్రూకట్ అయితేనేం?...తిరుపతి కట్ అయితేనేం?.' అంటూ గొణిగాడు శర్మ.

అప్పటికే 'పోది' అంతా సర్దుకున్న మా మంగలి, 'బాబూ!... రేపొద్దున్నే నేవస్తాగానీ...తమరువ్రాతం. ఆ పెళ్ళి బాజాలు మాకే దయచేయించండి...మా తమ్ముడు, బావమరిది...అంతా వున్నాం... ఏ సిన్మాపాట కావాలంటే ఆపాట వాయించేస్తాం...తమరు దయుంచాలి...మీ లాడ్జి కనిపెట్టుకొని వున్నవాళ్ళం...' అంటూ చేతులు కట్టుకు నిలబడ్డాడు...

'పెళ్ళంటే...యీ బాజా భజంత్రీల పెళ్ళికాదు ప్రమాది...పూలదండల పెళ్ళితే ...లాభంలేదు.' అని చెప్పి పంపేశాడు సూర్యం.

మేమంతా నోళ్ళు వెళ్ళబెట్టి, 'అదేమిట్రా!?' అన్నాం.

'అంతేలే...' మామూలు పెళ్ళయితే మావాళ్ళకు తెలుస్తుంది వద్దు అన్నది. అందుకని పూలదండలు మార్చుకుందామనుకున్నాంలే...'

'అది కాదు ... పోనీ రిజిస్టరు మారేజి...'

'ఏమోరా...అవేవీవద్దు...' పూలదండలు మార్చుకుందాంచాలు! అంది... 'సరే' అన్నాను. ఈ ఆదివారం కాక పైవచ్చే ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు తన ఫ్రెండును తీసుకుని మన లాడ్జికి వస్తానంది ... అరేయ్...మీలో ఎవడన్నా ఒకడు రెండుగులాబీ దండలకు ఆర్డరివ్వండిరా... రేపు నేను గ్రౌండుకు వెళితే మర్చిపోతా నీసంగతి.' అన్నాడు సూర్యం.

ఆతర్వాత వాడు స్నానం చెయ్యడానికి వెళ్ళిపొయ్యాడు. వాడు వెళ్ళాక శాస్త్రి మమ్మల్నందర్నీ సమావేశపర్చి, 'ఈ సూర్యానికి ఏమీ తెలియదుగానీ ... ఎందుకైనా మంచిది... ఆరోజున కనీసం ఒక పెద్ద మనిషి నెవర్నన్నా పిలిచి, ఆయన ఆధ్వర్యంలో యీ శుభకార్యం జరిపించడం ఉత్తమం. కనీసం ఎవిడెన్సుగా వుంటుంది. ఏమంటారు?' అన్నాడు.

శాస్త్రి ఎట్లాగైనా లాయరుగారి బిడ్డ ...అతడి సలహాకు తిరుగేమి వుంటుంది! అయితే ఆ పెద్ద మనిషిగా ఎవర్ని పిలవాల అనే విషయం దగ్గర మళ్ళీ ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క నిలపోయిచ్చారు. సమితి ప్రెసిడెంటుగారబ్బాయి సుబ్బారావు స్థానిక జిల్లా పరిషత్ ఛెయిర్మెన్‌ను పిలుద్దామన్నాడు. కాదు కలెక్టరుగానీ, ఆర్. డి. ఓ. గార్ని గానీ పిలుస్తే బాగుంటుందన్నాడు డిప్యూటీ తహసీల్దారుగారి అబ్బాయి రవి. 'ఫిల్మ్ యాక్టరును పిలుస్తే పోదా?' అన్నాడు లోకల్ ఫిలిం ఫాన్స్ ఎసోసియేషను సెక్రటరీ అప్పారావు. 'పోనీ ప్రిన్సిపాల్‌ను పిలిస్తే' అని ఒకడంటే, 'సూర్యం పోకీ ఆడతాడాయె. వాళ్ళ పి. డి.గార్ని పిలిస్తే సరిపోదా?' అని యింకోడన్నాడు.

'ఇక చాల్లే వూరుకోండ'ని అందర్నీ ఒక గదమాయింపు గదమాయించి, 'మనవూళ్ళో లక్ష్మీనారాయణగారున్నారు. ఆయన పెద్ద సంఘసంస్కర్త. ఆయన్ని పిలుద్దామని వుంది...ఏమంటే— ఆయన లాయరు కాబట్టి ఎటొచ్చి ఎటుపోయినా ఏలిటిగేషను వచ్చినా ఆయనే సమర్థించుకుంటాడు' అని నచ్చచెప్పాడు శాస్త్రి.

'సరే'నన్నాం అంతా. ఇక అంతా లేచి వెళ్ళబోతుంటె నేనే అన్నాను.

'అది సరే...మరి... మనం ఏదన్నా ప్రెజంటేషను యివ్వద్దుటరా వాడికి?'

'అవును...నిజమే.. ఏమిద్దాం?' అంటూ ఎదురుప్రశ్న వేశాడు శాస్త్రి.

ఒక్కడు ఫ్లాస్కు అంటే...యింకోడు టేబిల్‌లైటు అని... యింకోడు పుస్తకాలని...మరొకడు వెండిగ్లాసని తలా ఒకటి సూచించారు మా వాళ్ళంతా.

'అరేయ్!...అవన్నీ వాడికి దండగరా... వాడికి యిప్పుడే ఫ్లాస్కు, టేబిల్‌లైటు యిలాంటివివున్నయి. అందరూ పిచ్చిగా అవే కొనుక్కువస్తే ఏంచేసుకుంటాడువాడు?... పెళ్ళయ్యాక యిక ప్రెజంటేషన్సు షాపు పెట్టుకోవాలి' అంటూ నేను చెబుతుండగా మా రెడ్డి అడ్డువచ్చి, 'అబ్బ! యిక నీ వుపోద్ఘాతం ఆపి అసలు సంగతి అఘోరించవోయి' అన్నాడు విసుగ్గా.

'అది కాదు. నేచెప్పే విషయం జాగ్రత్తగా వినండి. సూర్యం ప్రేమ వివాహం చేసుకోబోతున్నాడు. ఆ అమ్మాయి ఎవ్వరికీ చెప్పనద్దంది అంటే ఆమె తల్లిదండ్రులు పెళ్ళికి వొప్పుకోరన్నమాట. ఆ పరిస్థితుల్లో సూర్యంగాడి తల్లిదండ్రులు కూడా యీ పెళ్ళికి విముఖులుగా నే

వుంటారు. కాబట్టి...ఏడి పెళ్ళయి కాపురం పెట్టుకోవాలంటే సంసారానికి సరిపడే సారెపెట్టే వాళ్ళు ఎవ్వరూ వుండరు. అందు కని యీ బహుమతులన్నీ కాకుండా కొత్త కాపురానికి కావల్సిన సామాన్లు కొంటే బాగుంటుంది' అన్నాను నేను.

నిజానికి నాకు ఎన్నాళ్ళనుండో యీ సరదావుంది. పెళ్ళంటే యిష్టంలేదుగానీ, పెళ్ళిచేసుకునే వాళ్ళకు చక్కగా వుపయోగ పడే వస్తువులు ప్రెజెంట్‌చెయ్యడం నాకిష్టం. విదేశాల్లో యిలాగే వధువునూ వరుణ్ణీ సంప్రదించి వాళ్ళకు కావల్సినవి కొని పెడ్తారని విన్నప్పటినుండీ నాకలా కొనా లని సరదా. మా అన్నయ్య పెళ్ళికి అలా చేద్దామంటే మా నాన్నగారు తిట్టారు. మా మామయ్య కూతురు పెళ్ళికి స్టీలు సామాను తీసుకెళ్దామంటే, 'స్టీలుసామాను అంటూ యిసకబొచ్చెలు వదిలిస్తావురా.' అంటూ కోప్పడింది అమ్మ, మా చిన్నప్పటి ఫ్రెండు పెళ్ళికి, 'ఏంగావాలానీకు ?' అని వాణ్ణే అడిగితే... 'వాచ్ ఆఫోరింబావ్. పెళ్ళివేళకు తగలదులే చాలు.' అంటూ కోప్పడేసరికి. నాకు ఒళ్ళుమండి నిజంగానే వుత్తచేతుల్తో వెళ్లాను పెళ్ళికి.

నా సూచన మా ఫ్రెండ్సు అందరికీ నచ్చింది. 'అయితే ... కొత్త కాపురానికి ఏం వస్తువులు కావల్సి వుంటాయి ?' అని అడిగాడు రాజా.

'ఆఁ...ఏముంటాయి ?... ఒక మంచి పిల్లకూజా...మగ్గూ, రెండుగాజుగ్లాసులు ...యింతే...' అని అప్పారావు అంటుండ గానే సురేష్ అందుకుని, 'ఆఁ...ఆఁ... షేవింగ్‌సెట్టూ, యాష్‌ట్రేకూడా కావా లట కొత్త కాపురానికి !' అంటూ వెగతాళి మొదలెట్టాడు.

'అయితే ఏం కొనేటట్టురా మరి ?'

'ఒరేయ్...యిదుగో మనదా...బ్రహ్మ చారులమతం...అందుకని యింకెవర్నన్నా అడిగి కొనడం వుత్తమం.' అని సూచిం చాడు ఒకడు.

'పోనీ సూర్యాన్నే అడిగితే సరిపోదూ?'

'సర్లే... వాణ్ణడిగితే ... హోకేస్టుకప్పూ, బూట్లూ, టైపిన్‌బాయ్‌నబ్బా అంటాడు.'

'నిజమేరా ... యీ గొడవలన్నీ మనకు తెలియదుకానీ ... ఎవర్నన్నా ఆడవాళ్లను అడిగితే బాగుంటుందిరా' అన్నాడు రెడ్డి.

పెళ్లి ప్రెజెంటేషను

'అయితే అది యింకొళ్ళ నెవర్నో అడ గడం అందుకు ?... మన సూర్యం ఫ్రెండ్‌బీనే అడిగితే సరిపోతుందిగా.' అని సూచిం చాడు శర్మ.

'అది కాదురా...మనకా అమ్మాయితో పరిచయం లేదుగదా ... మనం వెళ్ళి... 'అమ్మాయి నీ పెళ్ళికి ప్రెజెంటేషన్ని ఏం కావాలో కోరుకో.' అంటే చెప్పుచ్చుకు లాగి కొట్టదురా ?' అనే సందేహం వెలి బుచ్చాడు రవి,

'చావొచ్చి పడిందిరా నాయనా ... ఈ రోజుల్లో పెళ్ళిళ్ళ సమస్యకంటే పెళ్ళి ప్రెజెంటేషను ఎంచడం పెద్ద సమస్య అయిపోయిందిరా ... ఒరేయ్ మూర్తీ... కూర్చున్నట్టే కూర్చుని ఎంత పెద్ద సమస్య తెచ్చావురా నెత్తిమీదికి ?' అన్నాడు చౌదరి.

'ఇదుగో మూర్తీ ... అసలీసమస్యను తెచ్చింది నువ్వేకాబట్టి...సూర్యాన్నే అడుగు తావో... వాడి ఫ్రెండ్‌బీనే అడుగుతావో, అదంతా మాకు తెలియదు. మనవాళ్ళందరి దగ్గరా 'మనీ' కలెక్ట్‌చేసి పెళ్ళినాటికి ప్రెజెంటేషన్ను రెడీ చెయ్యడం నీవంతు. ఒరేయ్ నీ రాజా...నువ్వు గులాబీదండలు రెండు...రెండు చెమ్కీదండలు ... వచ్చిన అతిథులకు పంచడానికి కాంఫర్‌స్టిక్స్... వీటికి ఆర్డరివ్వడం నీవంతు. ఇక పెళ్ళ య్యాక...అందులోనూ 'ఎవిడెన్సు'గా ఒకపెద్ద మనిషిని పిలుస్తున్నప్పుడు మన లాడ్జిలో చేస్తే స్థలం చాలదు. కనుక అరేయ్ రవీ, రాజా మీరిద్దరూ ప్రిన్సిపాల్‌గార్ని అడిగి కాలేజి ఆడిటోరియం తీసుకుని ఛెయిర్సు అవీ అరేంజి చేయించడం మీ వంతురా ... యిక యింతమందిని ఆహ్వానించిన తర్వాత డిన్నర్ యివ్వకపోతే పోనీ కనీసం పార్టీఅన్నా యివ్వకపోతే బావుండదు. కనుక కాలేజీ కాంటీన్ వాళ్ళతో మాట్లాడి పార్టీ అరేంజిమెంట్సు రెడ్డీ, చౌదరి చూసుకుంటారు. ఇక నేనూ, శర్మా లక్ష్మీనారాయణగార్ని ఆహ్వానిం చడం అదీ చూసుకుంటాం' అంటూ శాస్త్రి మా అందరికీ డ్యూటీస్ 'ఎస్సైన్' చేశాడు.

ఇన్నాళ్ళకు పెళ్ళి ప్రెజెంటేషన్సు సెలక్టుచెయ్యడంలో నేనుకోరిన స్వేచ్ఛ దొరికినందుకు నాకు సంతోషంగావున్నా యీ గడ్డుసమస్యను ఎలా పరిష్కరించాలో మాత్రం బుర్ర బద్దలుకొట్టుకున్నా తోచడంలేదు. చివరికి ధైర్యంచేసి సూర్యం దగ్గిర యీ విషయం కదిపి, అలా చేసి నందువల్ల కలిగే లాభాలన్నీ వూదరగొట్టి వివరికట్టాక్కతేనే సువర్చలకు నన్ను పరి చయం చెయ్యడానికి ఒప్పించాను. మర్నాడు సాయంత్రం కాలేజి వదలగానే సూర్యం పాకికి చెక్కెయ్యకుండా పట్టుకుని వాడ్ని తీసుకెళ్ళి సువర్చలకు పరిచయం చేయించు కున్నాను.

'సువర్చలా...వీడు మూర్తి...నా ఫ్రెండ్ ...నీతో ఏదో మాట్లాడాలట ... అరేయ్ మాట్లాడరా...నేవెళ్తాను మళ్ళీ గ్రౌండ్‌కు వెళ్ళాలి' అని చెప్పి వెళ్ళిపొయ్యాడు.

వాడు వెళ్ళాక నాకు నోట మాట రాలేదు. దానికి కారణం సువర్చలకాదు. ఆవిడ పక్కనున్న సరోజ. కాలేజిలో నాకు పేరు తెల్సిన ఆడపిల్ల ఒక్కసరోజ మాత్రమే.

వేసవిలో ఢిల్లీ

రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగి పోవు మళ్లీ
ఇక్కడ ఆదిత్యుడు ఐదుగంటలకే వస్తాడు
పదిగంటలకల్లా నిప్పులు కురిపిస్తాడు
ఎండలోకి వెళ్ళావా కళ్ళు బైర్లు కమ్ముతాయి
బస్సుకోసం నిలుచుంటే కారు బైర్లు నవ్వుతాయి

రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగి పోవు మళ్లీ
ఆ అంటే ఈ అంటే నోరు ఎండిపోతుంది
బయట నడిచి పోతుంటే వొళ్ళుమండి పోతుంది
ప్రతి రాయీ సాయంత్రం పెనంలాగ కాలుతుంది.
ప్రతిచెట్టూ రాత్రిపూట నిట్టూర్పులు విడుస్తుంది
కావాలన్నా ఎక్కడా కనబడదు మనఇందిరా గాంధీ
వద్దన్నా ఇక్కడ వస్తుంది దుమ్ము నిండిన ఆంధీ
రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగిపోవు మళ్లీ

—నూరతు రజనీకాంత్

దానిక్కారణం లేకపోలేదు. కాలేజీలోగాని మరే యితర డిబేటింగ్ ఎసోసియేషన్సులో గానీ నాతోబాటు డిబేట్స్‌లో పాల్గొం టుంది. 'స్త్రీలకు వున్నతవిద్య అవసరమా? కాదా! వరకూ అన్ని టాపిక్స్‌మీద నాకు ఎగ నెస్బుగా మాట్లాడుతుంది. కాలేజీలో అబ్బాయిలందరకూ ఆమె నుమా స్తే భయం. అందుకే అందరూ కలిసి 'ఆడ పులి' అని నామకరణం చేశారామెకు.

ప్రస్తుత పరిస్థితుల్లో యీ ఆడ పులిని అక్కడ చూడగానే నాకు 'ప్రాణం బులున్ తావుల్ దప్పినవి. నెరవేరక నెర వేరక యిన్నాళ్ళకు నా ఆశలు నెరవేర బోతుంటే యీ అమ్మాయి తారసపడటం దేమిటిరా భగవంతుడా...అనుకున్నాను. పోనీ యివ్వాళ చెప్పకుండా వుందామంటే రేప యినా సువర్చల ఒంటరిగా కనబడుతుం దన్న నమ్మకమేమిటి?...అందుకని తప్పని సరిగా చెప్పాల్సి వచ్చింది.

నా సూచన విని సువర్చల సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ, 'ఉహూ...అలాంటివి ఏం వద్దు. అలాంటివి ఏమీసెట్టొద్దు' అన్నది.

నా కసలు 'ఆడవాళ్ళతో మాట్లాడ్డ మంటేనే భిడియం. పైగా యిలా మెలి కలు తిరిగిపొయ్యే ఆడవాళ్ళతో మాట్లాడ్డ మంటే యిక చెప్పనక్కరలేదు.

'కాదండీ...కాదండీ...' అంటూ నసు గుతూ నిలబడ్డాను. ఏం మాట్లాడాలో తెలియక.

'అదేమిటి వర్చలా...వొద్దేమిటి?... వాళ్ళందరూ అంత అభిమానంగా ప్రెజం టేషన్ యిస్తామంటే వొద్దనడమేమిటి?' అంది సరోజ.

నా చెవుల్ని నేను నమ్మలేకపొయ్యాను. ఇది మాట్లాడింది సరోజేనా అనిపించింది. లేకుంటే ఎగతాళిగా అంటోందా?... అని అనుమానం వచ్చి ఆవిడ మొఖంలోకి చూశాను. అహా...ఎగతాళి కాదు!... చాలా సిన్సియర్‌గానె అంటోంది పైగా నేను సూర్యంకు నచ్చచెప్పినట్లే. ఆవిడకూడా తన ఫ్రెండ్‌కు నచ్చచెబుతోంది. 'ఇందులో సిగ్గుపడాల్సిందేమీలేదు. విదేశాల్లో అంతా యిలాగే చేస్తారుట.'

నేను 'కలయో వైష్ణవ మాయయో' అంటూ పాడబోయి ఒంటివిూదికి తెలివి తెచ్చుకుని, కళ్ళు నులుముకొని చూసే టప్పటికి, 'మా వర్చల ఎప్పుడూయింతే మూర్తిగారూ...విూకేం ఫర్వాలేదు. నేను లిస్టురాసిస్తాను తెండి కావల్సిన సామాను.' అని నకు భరోసాయిచ్చింది. 'బతుకు జీవుడా!' అంటూ బయటపడ్డాను. లాడ్జికి వెళ్ళగానే నా డ్యూటీ ముప్పాతిక మూడుపాళ్ళు అయిపోయినట్లే అని గొప్పగా చెప్పకుంటుంటే, 'అరేయ్ కొయ్యకురా... యిల్లలకంగానే పండగవుతుందా?... సామాన్లలిస్టు అందగానే కొనేసినట్లు చెబుతున్నావే...అసలు యీ వూళ్ళో... పాత్రసామాన్లు స్టీలుసామాన్ల కొట్లు ఎక్కడున్నయ్యో నీకు తెలుసున్నటా?' అని నిగ్గదీశాడు శర్మ.


నిజమే నాకా కొట్లూ తెలియవూ బేరాలూ తెలియవు. ఇక ఏం చెయ్యడానికీ పాలుపోక ఆ సాయంత్రం సరోజగారు సామాను లిస్టు యిచ్చేప్పుడు ధైర్యంచేసి అడిగాను. 'విూకు...విూకు...అభ్యంతరం లేకపోతే...నాకసలు కొట్లు ఎక్కడున్నయ్యో కూడా తెలియవు. విూరు ఒక్కసారి రాగలిగితే...' చెమటలు పోస్తుంటే అర్థం అయీకాకుండా అడిగాను.

'దాందేముంది!... అలాగే వస్తాను పదండి,' అంటూ బయలుదేరింది. నేను నాదగ్గరున్న డబ్బు మొత్తం ఆవిడ చేతిలో పెట్టేశాను. స్టీలుసామాను కొట్లో జాగ్రత్తగా అన్నీచూసి, ఏరి, గంటసేపు దగ్గరుండి తూకపించి, సామానంతా పాక్ చేయించింది ఆవిడే. ఆ సామాను చూసే టప్పటికి నేను నిరుత్తరుణ్ణి పొయ్యాను. సూర్యంకు ప్రెజెంటేషను కొనడానికి మేము తలా పదిరూపాయలు వేసుకున్నాం. ఆ డబ్బుతో చాలా సామాను వస్తుందను కున్న నాకు ఆ సామాను చూడగానే నిరాశ కలిగింది. కానీ ఏం చెయ్యను?... యిది కాక పెళ్ళి ఏర్పాట్లకు మళ్ళీ వేరుగా తలా కొంచెం వేసుకోవల్సి వచ్చింది!

అప్పటికే చీకటిపడింది. పాపం ఆవిడ కాఫీకూడా తీసుకోకుండా కాలేజీనుండి యిటే వచ్చేసింది. అందుకే ముఖమంతా పీక్కుపోయి నీరసంగా కనబడుతోంది. అందుకనే సాహసించి, 'విూరు మరేమీ అనుకోనంటే అలా హోటలుకు వెళ్ళి కాఫీతీసుకుని పోదాం.' అన్నాను మెల్లిగా.

తలనొప్పిగా వుందేమో కణతలు నొక్కు కుంటున్న సరోజగారు, 'సరే పదండి.' అంది. ఆతర్వాత ఆవిడ హాస్టలుకు వెళ్ళి పోయింది. నేను లాడ్జికి తిరిగి వస్తుండగా మా క్లాస్‌మేట్ గోపీ కన్పించి, 'ఏం గురో ...నువ్వూ ఆ ఆడపులీ కలిసి కాఫీతాగే దాకా వచ్చిందేమిటి కథ?' అంటూ నిలేశాడు.

నేను మొదట నివ్వెరపొయ్యాను. తర్వాత యిక లాభంలేదని జరిగిందంతా సవిస్తరంగా చెప్పాను. చివరికి. 'బాబ్బాబు ...సూర్యంగాడి పెళ్ళి చాలా రహస్యంగా



పెళ్లి ప్రెజెంటేషను

జరగాలిట్రా...యిది రెండో వాడికి తెలియనీకు..,నీకు పుణ్యముంటుంది.' అని ప్రతిమాలుకున్నాను. వాడు సరేనన్నాడు.

మర్నాడు ప్రొద్దున నాకు బ్యాంకికి వెళ్లాల్సిన పనివుండి కాలేజీకి వెళ్లలేదు నేను. మధ్యాహ్నం వెళ్ళేసరికి సూర్యం పెళ్ళికి ప్రెజెంటేషన్సు కొనమని డబ్బిచ్చారు. యిదుగోరా.' అంటూ డబ్బులు చేతిలో పెట్టాడు గోపీ.

'ఎవ్వరికీ చెప్పవద్దంటిని కదరా గోపీ,' అన్నాను మదురు కొట్టుకుంటూ.

'నువ్వు నిశ్చింతగావుండు...చూస్తూ చూస్తూ మన సూర్యం పెళ్లి చెడగొడతామా ?... బయటికి పొక్కనివ్వంలే గురూ.' అన్నాడు.

క్లాసంతా తలా ఐదురూపాయలు వేసుకున్నారో ఏమో చాలా మొత్తం వచ్చింది. ఆ 'ఎమౌంటు' చూడగానే చాలా సామాను కొనచ్చని హుషారు వచ్చిందిగానీ...మళ్ళీ ఏమి కొనాలన్న సమస్య ఎదురైంది. దాంతో చేసేదేమిలేక, ఏమనుకుంటే అనుకుంటుందని, ఆ సాయంత్రం సరోజగారికి పరిస్థితి అంతా వివరించి మళ్ళీ కాస్త సాయం చెయ్యమని అడిగాను. ఏకళనున్నదో వెంటనే ఒప్పుకుందావిడ. ఇదే విధంగా మర్నాడు ఎలా తెలిసిందో ఏమో సువర్చల క్లాసు అమ్మాయిలకు తెలిసి వాళ్ళూ అలానే డబ్బు తెచ్చి సరోజగారి దగ్గర యిచ్చారు. ఆతర్వాత యీ విషయం కాలేజి మొత్తం పాకిపోయింది. కాలేజీలో ఛాంపియన్ సూర్యంగానీ, గానసరస్వతి సువర్చలగానీ తెలియనివాళ్ళులేరు. పైగా మా లాడ్జిలో అన్నిక్లాసులవాళ్ళూ వుండడంతో అందరూ తలా కొంచెం వేసుకుని మొత్తం మా ఫ్రెండ్స్‌ద్వారా అంతా నాకే పంపించారు. ఆతర్వాత యీ విషయం తెలిసి స్టాఫ్ మెంబర్సు కూడా చాలా సంతోషించి, వాళ్ళూ కొంతడబ్బు పోగుచేసి నాకే యిచ్చారు. ఇలా ప్రతిరోజూ సాయంత్రం ఏదో షాపుకు వెళ్లడం నిత్యకృత్యమైంది మాకు,

ఇక పెళ్లి రెండురోజు లుందనగా... అప్పటికి అన్నీ కొనడం పూర్తయి ఏ బిల్లుకు ఆ బిల్లు అన్నీ జాగ్రత్తగా చూపి సామాను లెక్కపెట్టుకుంటున్నాను' సువర్చలకు కొన్న ప్రెజెంటేషన్సు (వాళ్ల ఫ్రెండ్స్ యిచ్చినవి) టీసెట్, టాయ్‌లెట్ బాక్స్, మిల్క్ బాయిలర్, స్టీలులో దీపారాధన కుంది, కుంకుమ భరిణె, అగరువత్తుల స్టాండు, పూజాపాత్ర, లక్ష్మీదేవి పటం యివన్నీ సరోజగారి దగ్గర వున్నాయి. పెళ్లిరోజున ఆవిడే తీసుకువచ్చి, కాలేజి అమ్మాయిల తరపున చదివించడానికి నిశ్చయించుకున్నాం. అందుకని వాటి కన్నిటికీ టిక్ పెట్టేశాను. ఆతర్వాత నాదగ్గరవున్న సామానంతా చూసుకున్నాను. సైజులవారీగా ఆరుస్టీలు గిన్నెలు, రెండు కంచాలు, రెండు పళ్లాలు, రెండుగ్లాసులు, రెండు చిన్నగిన్నెలు, ఒకస్టీలు జగ్గు. ఒక నేతి జారీ, ఆరుచెంచాలు, నాలుగు గరిటెలు, నాలుగు మూతలు, రెండు యిత్తడి గిన్నెలు, ఒక మామూలు బకెట్, ఒక ప్లాస్టిక్ బకెట్, ఒకడేగిశా, ఒకబిందె, ఒక గాడ్రేజి 'టేబిల్' రెండు ఫోల్డింగ్ గాడ్రేజి ఛేర్స్ ఒక టేబిల్‌లైటు. ఒక అలారం టైంపీసు...ఆఖరికి అల్యూమినియం పోపులపెట్టె, అల్యూమినియం బాణలితోసహా అన్నీ లెక్క చూసుకుని తృప్తిగా నిట్టూర్చాను. ఆ సామానంతా చూసి మా శాస్త్రి చాలా సంతోషించాడు. 'మూర్తీ!... నీ అయిడియా బ్రహ్మాండంగా వుంది. నిజంగా నిన్ను ఎప్రీషియేట్ చెయ్యాలోయ్.' అంటూ షేక్ హాండు యిచ్చాడు.

నాకు సరోజగారు జ్ఞాపకం వచ్చింది. అయిడియా నాదే అయినా ఆచరణలో పెట్టడానికి సాయపడి, సామానంతా మంచివి ఏరి, బేరం చేసిపెట్టింది...

'అన్నీ అమర్చావుకానీ... 'ఎన్. ఐ. ఆర్. ఒ. డ. హెచ్' కూడా ఒక పాకెట్‌కొంటే సరిపోయేదిగా.' అన్నాడు నవ్వుతూ సుబ్బారావు.

'ఊరుకోండోయ్. అలాంటిదేమీ పెట్టకండి. అసలేయిది యింటర్‌కాస్ట్ మారేజి. ఏడాది తిరిగేలోగా పండంటి పిల్లాడన్నా పుడితే, పిల్ల తల్లిదండ్రులూ; వాళ్ల తల్లిదండ్రులు దారికిరాక ఎక్కడికి పోతారు.' అన్నాడు శాస్త్రి.

ఆ మాటకు అందరం నవ్వుకున్నాం. నేను ప్రెజెంటేషన్సు అన్నీ ఎత్తి కాడ

తాళ్లో పాక్‌చేస్తుంటే, సహాయంచేస్తూ పక్కన కూర్చున్నాడు సురేష్. అసలు యీ రెండు మూడురోజుల్నుండి, మా లాడ్జీకే పెళ్ళికళ వచ్చేసినట్లుంది. ఎక్కడ చూసినా కోలాహలం. అంతా బిజీ బిజీ. ఇన్విటేషను కార్డ్సు అచ్చువేయించి, అవి స్టాఫు మెంబర్సుకు. క్లాసుకు ఒక్కొక్కటిచొప్పున ప్రతిక్లాసుకూ పంచివచ్చిన అప్పారావు, 'ఇక నా పని అయిపోయింది గురూ... ఇవి 'పాక్' చెయ్యడానికి నేనుకూడా సాయపడనా?' అంటూ నాదగ్గర కూర్చున్నాడు.

మా పాకింగ్ అయిపోతుండగవచ్చారు రెడ్డీ, చౌధరి. 'శాస్త్రీ!...ఒక స్వీటుకూ ఒక హాటుకు ఆర్డరిచ్చాం. కన్సెషన్ రేటుకు యివ్వకపోతే, యిక స్టూడెంట్స్‌ని ఎవర్నీ కాంటీన్‌కు రాకుండాచేస్తామని బెదిరించి గంటసేపు గొడవచేస్తే, అప్పటికి ఒప్పుకున్నాడు మన కాంటీన్ ఓనరు, మైసూరుపాక్...కాష్యూనట్...కాఫీ ... సరిపోతుందిగా అడ్వాన్సుకూడా యిచ్చేశాం.' అని చెప్పారు. అప్పుడేవచ్చిన రవీ, రాజూ, రంగుకాగితాల కట్టను క్రిందపడేస్తూ, 'శాస్త్రీ!... ప్రిన్సిపాల్‌గారితో మాట్లాడివచ్చాం. ఆడిటోరియం యిస్తామన్నారు. ఆదివారం పొద్దుటే వెళ్లి ఫ్యాన్స్ చేత కుర్చీలువేయించి, యీ కాగితాలు కట్టేస్తే సరిపోతుంది'. అంటూ రంగు కాగితాలు సైజువారీగా కట్ చెయ్యడం మొదలుపెట్టారు.

సమయానికివచ్చిన వీర్రాజు, చేతిలో పాకెట్ క్రిందపెడుతూ, 'గురూ!... యిదిగో కర్పూరపు కడ్డీలు. రెండువేలు తెచ్చాను. మన కాలేజి స్టెప్పింగ్స్ పద్దెనిమిది వందలుగదా...స్టాఫ్‌మెంబర్సు అంతా వచ్చినా సరిపోతయి. అన్నట్టు... గులాబీ దండలకుకూడా ఎడ్వాన్సు...' వాడి మాట పూర్తికాకుండానే పూడిపడ్డాడు శర్మ రొప్పుకుంటూ రొజుకుంటూ ...

వచ్చినవాడు తలుపుదగ్గరే కూలబడుతూ, 'కొంప మునిగిందిరా' అన్నాడు. అందరి గుండెలూ ఒక్కక్షణం కొట్టుకోడం మానేశాయి. ఆఖరి సామాను పాక్ చేస్తున్నవాడిని దాన్నలాగే వదిలేసి వాడివేపు గుడ్లప్పగించి చూస్తున్నాను నేను.

'సూర్యం పెండ్లి ఆగిపోయిందిరా.' అన్నాడు యింకా రొప్పుతూనే శర్మ.

'ఆఁ!...నిజమా...' అన్నాం అంతా ఒక్కసారే నిలువుగుడ్లతో వాడివేపు చూస్తూ.

'నిజంరా...నిజం...నేను మతుండే చెబుతున్నాను. ఒరేయ్ నా జుట్టు నేం చెయ్యకండిరా. యిప్పుడిప్పుడే పెరుగుతోంది. వెధవ...ఆ సూర్యంగాడు యిలాంటి వార్తలన్నీ నా చెవినేవేస్తాడు.' అన్నాడు ఏడుపు మొహంతో.


మా నవనాడులూ కృంగిపోయ్యాయి. ఎవ్వరికీ నోటమాట పెగలలేదు. చివరికి ఎలాగో పెగుల్చుకుని, 'ఎందుకనిటా?' అనగలిగాను నేను.

'ఎందుకంటే—సువర్చలను వాళ్ళ నాన్నగారు వచ్చి తీసుకెళ్ళిపోయ్యారుట. ఆ ఆ అమ్మాయికి వేరే సంబంధం చూశారట ఆయన.'

నాకు మళ్ళీ గుండెలు వేగంగా కొట్టుకున్నయి. 'ఈ విషయం వాళ్ళ నాన్నగారికి ఎలా తెలిసింది?' అన్నాను ఆరుచుకుపోతున్న గొంతుతో...ఒకవేళ నామూలానే తెలియలేదు గదా అన్న బాధ దహించేస్తుంటే.

'వాళ్ళ నాన్నగారు 'పెళ్ళిచూపులకు వస్తున్నారు రమ్మనిరాస్తే సువర్చల జవాబివ్వలేదుట. దానితో ఆయన స్వయంగా వచ్చారట తీసుకువెళ్ళడానికి. ఇక విధిలేక యీ విషయం బయట పెట్టేసిందిట ఆ అమ్మాయి. నానా గొడవాచేసి అప్పటికప్పుడు పెట్టె బేడాతో తీసుకెళ్ళిపోయ్యారట మధ్యాహ్నమే. వెళ్ళేటప్పుడు సూర్యంపేర ఒకఉత్తరం వ్రాసి ఆ ఆడపులి దగ్గరిచ్చి వెళ్ళిపోయిందిట.' అంటూ సవిస్తరంగా చెప్పాడు శర్మ.

నాకయితే ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్లుయింది. ఎదురుగుండా వున్న పాకింగ్స్ నా కళ్లకు కాటేసే తాచుల్లా కన్పిస్తున్నాయి. డబ్బులిచ్చిన వాళ్లందరికీ ఏమని జవాబు చెప్పుకోవాలి నేను?... ఈ ఆలోచనల్లోపడి మావాళ్లు ఏమంటున్నారో, ఏం చేస్తున్నారో చూసే వోపిక కూడా లేకపోయింది నాకు. ఆరాత్రి మా కెవ్వరికీ భోజనాలులేవు. సూర్యం అసలు కన్పించలేదు. మిగతావాళ్ళందరూ ఏం ఆలోచిస్తున్నారో ఏమోకూడా నాకు తెలియదు. నాతల దగ్గరున్న సామాను చూసినప్పుడల్లా నా గుండెల్లో దేవినట్టవుతోంది. 'అమ్మ యినపబొచ్చెలు పనికిరావురా.' అనేది స్టీలు సామాను ప్రెజెంట్ చేద్దామంటే...నేను యీ సామాను కొనబట్టే వాళ్ళ పెళ్లి యిలా అయిందేమోనన్న ఒక సందేహం నన్ను పీడిస్తోంది. నాకు నిద్రరావటంలేదు. ఆరోజేకాదు ఆ మర్నాడు కూడా నేను లేవలేదు. కాలేజీలో వాళ్ళందరికీ ఎలా మొహం చూపించాలో తెలియటంలేదు. దానికి తోడు ఆ మర్నాడు మా గుంపు మొత్తంలో ఒకరిద్దరు తప్ప



మునుపటి అలికిడీలేదు. ఆ వున్న వాళ్లిద్దరూ మొఖాలు వేళ్లాడేసుకుని వాళ్ల పనులు వాళ్లు చూసుకుంటున్నారు. ముఖ్యంగా శాస్త్రి, శర్మ, రెడ్డి, చౌధరి వాళ్లపత్తా లేదు, గుట్టుగా జరిగిపోవల్సిన దాన్ని 'ఎవిడెన్సు' అంటూ రట్టుచేసింది శాస్త్రిగా. అందుకనే బహుశా మొహం చాటేశాడేమో...పోనీ నేనూ ఎక్కడికన్నా వెళితే?...కానీ నే వెళ్తే యీ ప్రెజెంటేషన్సు మాటేమిటి?... వీటి బాధ్యత ఎవరికి అప్పగించాలి?...పోనీ సరోజగారి దగ్గరకెళ్ళి సలహా అడిగితే?... కాని ఆవిడ కూడా నేనున్న పరిస్థితిలోనే వుండుంటుంది. నాకేమని సలహా యిస్తుంది!... ఈ తర్జన భర్జనతోనే శనివారం వెళ్లిపోయి ఆదివారం కూడా వచ్చేసింది. గంటలు గడుస్తున్నాయి మధ్యాహ్నం మూడవుతుంది. లాడ్జిలో పిట్ట పురుగులేదు... అంతా ఏమైనట్లు?... పడుకొని ఆలోచిస్తున్న వాడినల్లా బయటరిక్షా ఆగిన చప్పుడైతే లేచి యివతల కొచ్చాను మా 'జనం' ఎవరన్నా వొచ్చారేమోనని...కానీ తీరా చూస్తే గుమ్మంలో సరోజగారు నిలబడివుంది!... నాలాగే బాధపడుతోందేమో ముఖమంతా పీక్కుపోయివుంది. ఎప్పుడూ మంచిమంచి చీరల్లో నీటుగా ముస్తాబయి వుండేమనిషి మామూలు తెల్ల చీరలో వెలాతెలా పోతోంది.

'రండి' అన్నాను చాలా మెల్లిగా కుర్చీ చూపిస్తూ.

పెళ్లి ప్రెజెంటేషను

'ఏంచేద్దామని నిర్ణయించు కున్నారు?' తనూ చాలా మెల్లిగానే అడిగింది.

'అదే నేనూ మిమ్మల్ని అడగాలనుకుంటున్నాను. మీరేం చెయ్యబోతున్నారు?'

'నేనా...ఆ పాకింగ్స్ తీసుకుని, ఆడిటోరియంకు వెళ్దామనుకుంటున్నాను.'

'వెళ్లి?'

'వెళ్ళి...ఆ పాకింగ్స్ అక్కడ పెట్టి వచ్చిన వాళ్ళందరకూ యీ కథ చెప్పి, 'ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎదిరించి పెళ్లాడగలిగే దమ్ములుంటేనే ప్రేమలో పడండి. లేదా...బుద్ధిగా మీ పెద్దలు చెప్పినట్లు వినండి. అంతేగాని యిలా మీరు అభాసుపాలయి మమ్మల్ని అభాసు పాలు చెయ్యకండి.' అని చెప్పి, యీ ప్రెజెంటేషన్సు తీసుకెళ్లి వేలం వేసుకుని, వచ్చింది తలా కొంచెం పంచుకోండి! అని చెబ్దామనుకుంటున్నాను. లేకుంటే మనం దొంగలమవుతాము.'

నాకూ అదే మంచిదనిపించింది. 'సరే పదండి.' అని బయలుదేరాను సామాను రిక్షాలో పెట్టుకుని కాలేజిలో అప్పటికే స్టూడెంట్స్ అక్కడక్కడా గుంపులుగా నిలబడి ఏవో గుసగుసలు చెప్పుకుంటున్నారు. మేము వంచిన తల ఎత్తకుండా సరాసరి ఆడిటోరియం ప్రక్కనేవున్న గ్రీన్‌రూంలోకి సామాను పట్టించుకొని వెళ్ళి అక్కడే రెండు కుర్చీలు లాక్కొని కూర్చున్నాం.

అనవసరంగా పాపం యీ గొడవలో యీమెను కూడా లాగావే అని నాలో నేను మధనపడుతున్నాను.

అవతల ఆడిటోరియంలో జనం నిండుతున్న సవ్వడి. గుసగుసలు క్రమంగా పెద్దవయి యీలలు గొడవగా మారుతున్నది... యివతల మా గుండెలు వేగంగా కొట్టుకుంటున్నయి. ఎంత ధైర్యంగా వున్నా మా ముఖాల్లో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు. ఇంతలో తలుపులదగ్గర చప్పుడయితే తలెత్తి చూశాం.

ఖద్దరు పంచే...వుత్తరీయం. ఆయనే లక్ష్మీనారాయణగారు కాబోలు. చూడగానే, 'హార్టీ కంగ్రాచ్యులేషన్సు' ... అని ప్రవేశించబోతుండగా ఎక్కడినుండివచ్చారో మా రవీ, రాజూవచ్చి, 'మాస్టారూ!... ఒక్కమాటు యిలారండి...' అంటూ తీసుకెళ్ళిపొయ్యారు. మేమిద్దరం ఒకరిముఖాలొకరు చూసుకుని చిన్నగా నిట్టూర్చుకున్నాం.

ఇంతలో బిలబిల్లాడుతూ వచ్చారు శాస్త్రీ, శర్మ, రెడ్డి, చౌధరి వస్తూనే శాస్త్రి నా చేతులు రెండూ పట్టుకుని, 'మీరు మా పరువు కాపాడాలర్రా?...' అన్నాడు ... అతడేమంటున్నాడో నా కర్థం కాలేదు. 'మేము మీ పరువు కాపాడ్డమేమిటి?' అన్నాను ఆశ్చర్యంగా.

'అవున్రా తప్పదు...అందరూ అందరూ వచ్చారు, లక్ష్మీనారాయణగారూ, ప్రిన్స్‌పాల్‌గారూ. యీ స్టూడెంట్సు వీళ్ళందరి ముందు మేము తలెత్తుకు తిరగాలంటే మవ్వూ సరోజా పెళ్ళిచేసుకోవాలి.'

అనుకోని యీ హఠాత్పరిణామానికి నేను షాక్ తిన్నట్లయి అయోమయంగా చూస్తున్నాను. అవతల హాల్లో యీలలు, పిల్లికూతలు, అరుపులు ఎక్కువవుతున్నాయి...ఇంతలో మైక్‌లో ఎవరిదో కంఠం... 'సభికులు క్షమించాలి ... యింకొద్ది నిముషాల్లో అనుకున్న ప్రకారం కార్యక్రమం కానున్నది ... అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల వధూవరులు మారారు ...ఇప్పుడు వధువు కుమారి సరోజాదేవి .. వరుడు శ్రీమూర్తి...వీళ్ళను కూడా మీకు పరిచయం చెయ్యడం హాస్యాస్పదంగానే వుంటుంది...వీరిద్దరూ మీకు పరిచితులే... వక్తృత్వపోటీల్లో ప్రథమ ద్వితీయ బహుమతుల్ని అందుకుంటుండే వీరు దంపతులు



మిమ్మల్ని నే కొనుక్కు రమ్మంది — ఐదు పొట్లకాయలూనూ ఒక్క గుమ్మడికాయనూ!!

కాబోవడం మనందరికీ ముదావహమైన విషయం...'

అవతల హాల్లో రెండువేలమంది చప్పట్లు ...నాకు ముచ్చెమటలు పోస్తున్నాయి... ఏమీ తేల్చుకోలేని స్థితి...ఇటు అవుననడానికిగానీ, అటు కాదనడానికిగానీ వీల్లేని పరిస్థితి ...

'త్వరగా లేవాలి మూర్తీ!... నువ్వు కాదనవన్న భరోసాతో అవతల ఎనౌన్స్‌మెంటు కూడా చేసేశారు... నీకేం భయం లేదు...మీ వాళ్ళనూ, వాళ్ళ వాళ్ళనూ సంప్రదించేవచ్చాం ... అరుగో వాళ్ళు కూడా వచ్చేస్తున్నారు...' శాస్త్రి అంటుండగానే మా నాన్నగారూ, ఆయనతోబాటు మరో ఆయనా లోపలికి ప్రవేశించారు. నా అనిశ్చిత పరిస్థితిలో ఆయన్ని చూసి లేవాలని కూడా అనిపించలేదు.


ఆయన వస్తూనే, 'ఏమ్రా ఏమంటున్నాడు మావాడు?... ఏరా మూర్తీ!... ఏమిటి అభ్యంతరం...అమ్మాయి లక్షణంగా వుంది...వీళ్ళుకూడా మనకు కావల్సిన వాళ్ళు...ఇక నీ ఆజన్మ బ్రహ్మచర్యమంటావా?...అదేదో వచ్చే జన్మలో నెరవేర్చుకుందువుగానీ... యిప్పుడో మీ అమ్మ ముద్దూ మీ ఫ్రెండ్స్ ముచ్చటా తీర్చేయి.' ఆయన సహజ హాస్యధోరణిలో చెప్పుకుపోతున్నారు.

అప్పటికీ నేనింకా అయోమయంలోంచి తేరుకోలేదు. ఏమీతోచక.

'ఆవిడను కూడా అడగండి.' అన్నాను.

'ఏవమ్మా చెల్లెమ్మా?...' అన్నాడు శాస్త్రి చొరవగా...అప్పటికే వాళ్ళ నాన్నగారు వెళ్ళి ఏదో చెబుతున్నారు తనతో... అంతా విని నెమ్మదిగా, 'మీ యిష్టం.' అంది తలవంచుకుని... ఆ చూపూ, ఆ సిగ్గూ భావం తెల్సిన శాస్త్రి, 'మంచిది శుభం...రండి.. రండి...' అంటూ మమ్మల్నిద్దర్నీ లాక్కెళ్ళి స్టేజిమీద కూర్చోపెట్టారు. ఆ సంభ్రమంలోంచి నేను తేరుకుని జరుగుతున్నది గ్రహించేసరికి మా యిద్దరి మెడల్లో గులాబీదండలు బరువుగా, యికముందు మోయ్యాల్సిన సంసార భారాన్ని గుర్తు చేస్తున్నాయి. అందరూ చదివిస్తున్న బహుమతుల పాకెట్లు కుప్పగా పక్కన పడుతున్నాయి. **ఎప్పుడు వచ్చాడో సూర్యం చేతిలో ట్రాన్సి**

పిల్లలు-ఆరోగ్యము



తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి గర్భవతిగా ఉన్నప్పటినుంచే తగిన జాగ్రత్తలని తీసుకోడం, వైద్య సహాయాన్ని పొందటం ఎంతైనా అవసరం.

గర్భిణిగా ఉన్న స్త్రీకి ప్రతినెలరోజులకొకసారి మూత్ర పరీక్ష, రక్తపుపోటు, రక్త పరీక్షలు చేయించాలి. కనీసం రెండు నెలలకి ఒకసారైనా నిపుణులైన డాక్టర్ల వద్దకి తీసుకొని వెళ్ళి పరీక్ష చేయించాలి. అలా పరీక్ష చేయించడం వల్ల ప్రసవ సమయంలో సంభవించగల ప్రమాదాలని నివారించవచ్చు.

ప్రసవానికి ముందు నెలలలో గర్భిణీ స్త్రీకి మంచి ఆహారం యివ్వాలి. కాల్షియం, ఇనుము, విటమినులు ఎక్కువగా ఉన్న పదార్థాలని బాగా యివ్వాలి. ఆకుకూరలు, పాలు, పళ్ళు ఎంత ఎక్కువగా పెడితే అంతమంచిది.

గర్భవతికి తగిన వ్యాయామం అవసరం. మామూలుగా యింటి పనులు చేసుకోవచ్చు.

కడుపుతో ఉన్నప్పుడు ముఖ్యంగా మలబద్ధం రాకుండా జాగ్రత్త పడాలి. దాని వల్ల నడుమునెప్పి, కాళ్ళనెప్పులు ఎక్కువ అవుతాయి. ఆకుకూరలు, ఎక్కువగా పెట్టడం, పాలు ఎక్కువగా యివ్వడంవల్ల మలబద్ధం రాకుండా చూడవచ్చు.

'ఇనుము, విటమినులు ఉన్న మందులని గర్భవతులకి వాడవచ్చు. మందులు వాడటం వల్ల పుట్టబోయే బిడ్డ గర్భంలోనే బాగా పెరగటం వల్ల ప్రసవం కష్టం అవుతుందని చాలామంది అనుకుంటారు. కానీ అది చాలా పొరపాటు.

ప్రసవించే రోజులు దగ్గర పడినప్పుడు ఆసుపత్రులలోగానీ, మంచి సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న నర్సింగ్‌హోమ్‌లలో కానీ చేర్పించే ఏర్పాట్లు చేయాలి. అటువంటి సౌకర్యాలు, అవకాశాలు లేనప్పుడైతే కనీసం బాగా అనుభవం కల మంత్రసానినైనా నియమించాలి.

ఆసుపత్రులలో అయితే ప్రసవ సమయంలో ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడితే నిపుణులైన డాక్టర్ల సహాయం వెంటనే లభిస్తుంది. మంత్రసానులకైనా ఏదైనా సందేహం కలిగితే వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకు వెళ్ళే ఏర్పాట్లు సిద్ధంగా ఉండేలా చూడాలి.

ప్రసవ సమయంలో లేక ఆ తర్వాత రక్తస్రావం ఎక్కువగా ఉంటే తక్షణ వైద్య సహాయం పొందాలి. ప్రసవించిన అనంతరం పది రోజులపాటు నిపుణులైన వైద్యుల చేత పరీక్ష చేయిస్తూ ఉండాలి. ఈ పది రోజులలో తల్లి శరీర ఉష్ణోగ్రత సరిగా ఉందా అన్న విషయాన్ని, గర్భాశయం తిరిగి మామూలు స్థితికి వచ్చిందా అన్న విషయాన్ని ముఖ్యంగా గమనించాలి. ప్రసవానంతరం పది రోజులలో రక్తస్రావం ఎక్కువగా ఉన్నా, జ్వరం వస్తున్నా, స్రావం దుర్వాసన వేస్తున్నా వెంటనే వైద్యులసలహా, సహాయాలని పొందాలి.

అహంభావము-అహంకారము



బులుసు వేంకటరమణయ్య. ధర్మపథం

అహంభావమన్నా, అహంకారమన్నా గర్వాన్నే తెలియజేస్తాయి. ఆ రెండిటికీ భేదం వున్నట్లు కానరాదు. కాని అహంభావమంటే గర్వమనీ, అహంకారమంటే దిక్కుమాలిన కోపమనీ లోకంలో వాడుకలో ఉన్నది.

వాస్తవానికి ఇవి మనుష్యునిలో ఉన్న అహాన్నే తెలియజేస్తాయి.

ఈ రెండింటికీ భేదం లేనట్లు కనబడినా, సూక్ష్మంగా చూస్తే తేడా కానవస్తుంది.

మానవుడై పుట్టినందుకు జీవి ఊరికే కూర్చోలేడు. మంచిది కాని, చెడ్డది కాని— ఏదో ఒక పనిని చేస్తూనే ఉండడం మానవుని స్వభావం. మానవుని దృష్టిలో తాను చేసిన పనులన్నీ సబబైనవిగానే తోస్తాయి. తన కృత్యాలలో చెడ్డ అనేది ఉండదనే అతని అభిప్రాయం; అతడు చేసే పనులలో తన మేలుకోసం చేసేవి ఎక్కువగానూ, ఇతరుల కోసం చేసేవి తక్కువగానూ ఉంటాయి. ఇది మానవుల సహజస్వభావం.

అయితే— మానవుడు తన పనిని నెరవేర్చుకోడానికి ప్రయత్నించేటప్పుడు... ఇతరుల పనులకు— తనతో పోటీపడేవారి పనులకు అడ్డుతగలడం అనివార్య మవుతుంది. దానివల్ల పాపం సంభవిస్తుంది. అందువల్ల స్వార్థంకోసం చేసే పనిలో తప్పక చెడుగు ఉంటుంది. పరార్థంకోసం చేసే పనులవల్ల పుణ్యం లభిస్తుంది. ఈ పాపపుణ్యాల సంగతి ఆ పనులుచేసేవారికి తెలియకపోతే తెలియకపోవచ్చునుగాని యితరులకు మాత్రం తప్పకుండా తెలుస్తుంది.

ఈ స్వార్థపరార్థాలనుబట్లే అహంభావ, అహంకారాలకు భేదాన్ని గ్రహించవచ్చును.

'నేను' అనే భావం స్వార్థపరత్వంమీద ఆధారపడకుండా నిస్స్వార్థతపయినే ఆధారపడి ఉన్నప్పుడు కలిగేది. స్వార్థపరులు కాని వారు మంచి అనుభూతులను పొంది, ఆధ్యాత్మిక పద్ధతిని అనుసరింపగలుగుతారు.

అహంకారమనేది స్వార్థపరత్వం పైని ఆధారపడి ఉంటుంది. అది మానవులను స్వకార్యములను నెరవేర్చుకొనడం కోసమే ప్రేరేపిస్తూ ఉంటుంది.

స్వార్థం కంటె పరార్థం ఉత్తమమైనదని అందరికీ తెలుసును. అందువల్ల అహంకారంకంటే అహంభావం మేలైనది. మానవుడు తరించడానికి ఈ రెండిటినీ దాటే పరిస్థితి ఏర్పడాలి. ఆ స్థితి కలగడానికి నిస్స్వార్థ పద్ధతిని అవలంబించడం ఉచితం. పరులకోసమయి కొంతవరకయినా పాటుపడేవారికి మేలు కలుగక తప్పదు. ●

స్టరులో స్టేజిమీదకు వచ్చి షేక్‌హేండ్ యిస్తూ, 'మూర్తీ!...అన్నీ కొన్నావు గానీ...యిదొక్కటీ మర్చిపోయ్యావోయ్.' అంటూ బహూకరించాడు. వాడి స్పోర్టివ్ స్పిరిట్‌ని ఎలా అభినందించాలో తెలియలేదు నాకు.

ఇంతలో సరోజ వాళ్ళ నాన్నగారు లేచి,

పెళ్లి ప్రెజెంటేషను

ఒక ప్లాను ప్రకారం స్నేహితులంతా యిలా వుపయోగపడే 'బహుమతులివ్వడం' చూస్తుంటే నాక్కూడా అమ్మాయికి అబ్బాయికి బహుమతులివ్వాలనిపిస్తోంది ...మా అమ్మాయి కట్నానికి, పెళ్లి ఖర్చులకుగాను వాటికనెలు బ్యాంకిలో వేశాను నేను. కట్నం తీసుకునేవాడ్ని పెళ్ళిచేసుకోనన్న మా అమ్మాయి పట్టుదలతో యిన్నాళ్ళూ ఏమీ చెయ్యలేక పోయాను. ఆడపిల్లకని తీసివుంచిన సొమ్ము ముట్టుకోడం భావ్యంకాదు...అందుకని అందులో యిరవైవేల రూపాయల చెక్కు యిస్తున్నాను. దానితో ఒక చిన్నయిల్లు అమ్మాయికి బహుమతి. ఇక చెప్పులరిగి పోయ్యేలా తిరక్కుండానే దొరికిన అల్లుడికి అడగకుండానే ఒక అయిదువేల రూపాయల చెక్కు యిస్తున్నాను. దానితో ఒక మోటారుసైకిలు బహుమతి.' అంటూ యిద్దరికీ చెక్కులు చేతిలో పెట్టాడు.

వెంటనే మా నాన్నగారు లేచి, 'ఈ క్రొత్త పద్ధతి చాలా బాగుంది...నా ఆశీర్వచనాలతో మా మూర్తికి, యీ వూర్లో పొగాకు కంపెనీలో కొత్తగా కొన్న షేర్లు యిచ్చేస్తున్నాను. ఈ సంవత్సరం బి. కాం. పూర్తి కాగానే ఆ కంపెనీ చూసుకుంటుంటాడు. ఇక మా మాడర్న్ కోడలుకి నేను పలకసర్లు మురుగుల జత బహుమతిగా యిస్తే విస్సిరి కొడుతుంది కనుక...అమ్మాయి యిదుగో...రెండువేల రూపాయలకు చెక్కు...దీనితో ఫ్రిజ్ కొనుక్కుంటావో, గాస్‌స్టవ్, కొనుక్కుంటావో, గార్డెజీబీరువానే కొనుక్కుంటావో ...నీయిష్టం.' అన్నారు.

ఇదంతా చూడగా చూడగా ఈ రెండు రోజుల్నుండి మాయమైన శాస్త్రీ వాళ్ళు చేసిన గూడుపుఠాణీలా అన్పించింది నాకు... ఆ వెంటనే సరోజ యీ పెళ్ళికి మన స్ఫూర్తిగా ఒప్పుకుందా లేదా అన్న సందేహం వచ్చింది ... అంతలో లక్ష్మీనారాయణగారు ఏదో వుపన్యాసం యిస్తున్నారు. నేను నెమ్మదిగా ఓరకంట సరోజ వైపు చూశాను. అంతదాకా నావైపే చూస్తున్నదేమో ఒక్కసారి తలవంచుకుంది. ఆ పెద్ద పెద్ద కళ్ళల్లోని మెరుపు, ఆ మన్నని బుగ్గల్లో పూసిన సిగ్గుల గులాబీలు చూశాక, ఈ ప్రెజెంటేషన్సు అన్నింటిలోకీ అనుకోకుండా లభించిన అమూల్యమైన బహుమతి ఏదో అప్పుడర్థమైంది నాకు!... ●

సీరియల్



రాగధార

విమలారామం

జరిగిన కథ

మాధవరావు ఆ ఊళ్ళోకి స్కూలు మాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను కుక్కకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని యింటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. రంగరాజు కొడుకు రాజారావు స్కూలికి ప్రెసిడెంటుగా వెళ్ళాడని ఆమె చాలా బాధపడింది. మాధవికి పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. రాజారావు రాధని నిర్బంధించాడు. మాధవరావుకు సంబంధించిన ఒక రహస్యాన్ని వెల్లడించాడు. రాధ నమ్మలేదు. రాజారావు అత్యాచారం చెయ్యబోగా ఆమెకి స్పృహ తప్పింది. మాధవరావు ఆమెని రక్షించాడు. దెబ్బలు తగిలిన మాధవరావు రాధ సపర్యలో కోలుకుంటాడు. మాధవరావు తల్లి విషాదగాథ రాధని కలచి వేస్తుంది. శశికళతో తన పరిచయాన్ని రాధకి వివరిస్తాడు మాధవరావు. అతని కథంతా చెప్పుకు వచ్చాడు.

18

వికృత మనస్కుడైన లోకనాథానికి పెంపుడుబిడ్డ శశికళ...కాని అతడు అక్రమంగా సంపాదించిన ఆస్తికంతటికీ వారసురాలు. ఆమె నాకు ప్రియాతి ప్రియమైన వ్యక్తి. ఎటువంటి సమస్యలో ఉన్నానో తలుచుకుంటే ఒక్కోసారి ఒళ్ళు గగుర్పొడిచేది.

శంభుతాత మా కుటుంబగాథ చెప్పిన నాడే ఒకనిర్ణయం చేసుకున్నాను. లోకనాథం మేనేజరు గిరీ స్వస్తిచెప్పి వెళ్ళిపోయినా నా నిర్ణయం మారలేదు. అతడన్యాయంగా సంపాదించిన ఆస్తిలో చిల్లిగవ్వనుకూడ నేను తాకకూడదు. శశికళను అతనినుండి కట్టుగుడ్డలతో తీసుకువెళ్ళి నాదాన్ని చేసుకోవాలి. కావాలంటే ఎత్తుకు పై ఎత్తువేసి అతడిని నాశనంచేసి ఆ ఆస్తిని నా స్వాధీనం చేసుకోగలను. కాని, అది నా ఉద్దేశ్యం కాదు, నాకు కావల్సింది శశి. ఆమెతోటి వచ్చే సంపదకాదు. నా కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన ఆస్తిని ఏవిధంగానయినా తిరిగి చేపట్టే దుస్థితి నాకక్కర్లేదు. అందుకనే, నా నిర్ణయాన్ని మరింత పటిష్టం చేసుకున్నాను.

లోకనాథం వెళ్ళిపోయాక పదిరోజుల వరకు శశికళ నాకు కనపడలేదు, నామనస్సు మనస్సులోలేదు. శశికళ శాశ్వతంగా నాకు దూరమైనట్లు బాధపడ్డాను. అదివరకు ఆమెతోటి అతిచనువు తగ్గించుకోవాలని ప్రయత్నించిన నేనే ఆమెనన్నాళ్ళు చూడక పోయేసరికి పిచ్చెక్కినట్లయిపోయాను.

ఒకనాడు కాలేజీనుండి కారులో వస్తూ బీచిదగ్గర నాకోసమే వేచిఉన్నట్లు నిలబడిన శశికళను చూసాను. దగ్గరకి పిలిచి 'శశీ! మా ఇంటికి రావటంలేదే ?' అని ఏమీ తెలియనట్లడిగాను.

నాకళ్ళల్లోకి చూస్తూ, 'నేనెందుకు రావటంలేదో నీకు తెలియదా ?' అని అడిగింది.

'ఏం, మీ నాన్నగారు వెళ్ళవద్దన్నారా ?...' అని అడిగాను.

'ఆవిషయాలిక్కడడక్కు...నిన్నొకసారి మానాన్నగారు తీసుకు రమ్మన్నారు.' అంది.

నేను గతుక్కుమన్నాను. 'ఇప్పుడుకాదు. మరెప్పుడయినా వస్తాను.'

"కాదు. నువ్విప్పుడేరావాలి...మివాళ్ళు నాన్నగారి ఉద్యోగం తీసేసారు. ముఖ్య నన్ను దూరం చేసుకుంటున్నావు...' అంది. ఆమె కన్నీళ్ళు చూసి చలించిపోయాను గ్రహించాను.

ఆమెను నొప్పించలేక అయిష్టంగానే చాలరోజుల తర్వాత వాళ్ళింట్లో అడుగు పెట్టాను. శంభుతాత నాకు మాకుటుంబ గాథ చెప్పిననాటినుంచి లోకనాథం గారింటికి నా రాకపోకలు తగ్గించేసాను. ఈ మధ్య కాలంలో అసలటు వెళ్ళటమేలేదు. శశికళ మా ఇంటికి రావటమో—నన్ను బీచిలో కలుసుకోవటమో జరిగేది. ఎంత ఇంటల్లుడిని కాబోతున్నా పెద్దవాడినయ్యాను కదా అని...అందుకనే తరచు రావటానికి సిగ్గుపడుతున్నానని వాళ్ళు సరిపెట్టుకుని ఉంటారు!

నేను పూర్వాపరాలు పొత్తిగా తెలియని చిన్నవాడిననే వాళ్ళ ఉద్దేశ్యం. అందుకనే గుమ్మంలో నన్ను చూస్తూనే వాళ్ళముఖాలు వికసించాయి. ఎంతో సహనంతో వాళ్ళ మర్యాదకు చిరునవ్వులతో సమాధానాలు చెప్పారు.

అవీ ఇవీ కబుర్లయ్యాక నాతో కొంతసేపు ఏకాంతంగా మాట్లాడాలని డాబా పైకి తీసుకు వెళ్ళాడు లోకనాథం. నాన్నగారు తనకు అన్యాయం చేసారని చెప్తూనే...నాకు మా యింట్లో చిన్నప్పటి మంచి జరిగిన అన్యాయాల్ని ఏకరువు పెట్టాడు, అతని కత్తికి రెండువైపులా

వచ్చింది! నాకోసమనే శశికళను దత్తు తెచ్చుకున్నానని, చిన్నప్పటినుంచి నా తల్లికి, నాకు జరిగిన అన్యాయానికి తానెంతో బాధపడ్డానని...తన పరిస్థితి బాగుండక పోయినా నాకు అన్యాయం చేసి ఆస్తి రాకుండా చేస్తారేమోనని ఇన్నేళ్ళు ఓర్పు వహించానని, తన వాక్చాతుర్యంతో రక రకాలుగా నాపై అభిమానాన్ని వ్యక్తం చేశాడు. అన్నయ్యను నిందిస్తూనే వాడు నాకు అన్యాయం చేసి ఆస్తంతా లాక్కోడానికి కుట్ర పన్నుతున్నాడని. దాని కడ్డుకున్నందుకే తన్ను ఉద్యోగంలోంచి తీయించేశాడని సమర్థించుకున్నాడు. అతడు చెప్పిన వాటికన్నిటికి ఊ కొట్టాను.

'ఆఖరికతను నాలుగు ముక్కల్లో తన జీవితాశయాన్ని చెప్పి ముగించాడు.'...నేను మీ నాన్నగారికి చేసిన సేవకు సరియైన ప్రతిఫలం పొందక పోయినా చిన్నప్పటి నుంచీ వెనక ముందులాలోచించి కొంచెం కూడబెట్టి అట్లాగే దాన్ని పెంచుకుంటూ వచ్చాను. ఈనాడు నాకు నువ్వు, శశి తప్ప మరెవ్వరూ లేరు. మీకిదంతా అప్పగించి కృష్ణా రామా అని కాలక్షేపం చేయాలని నాకోరిక...పిత్రార్జితంలో నీకు సరియైన వాటా రప్పించే పూచీ నాది. ముందు నీ మకాము ఇక్కడికి మార్చెయ్యి...' అన్నాడు.

'...ఏంతైనా ఆయన నాకు జన్మ ఇచ్చిన తండ్రి అనరే ఆయన ఆరోగ్యం బాగోలేదు. ఈ పెద్ద వయస్సులో ఆయన్ని వదలి రావటం ఏం బాగుంటుంది?' అన్నాను సమయోచితంగా.

'త్వరలో మీ ఇద్దరికీ పెళ్లి చేసేద్దా మనుకుంటున్నాను బాబూ! శశి అక్కడికి రావటంకంటె, నువ్వు ఇక్కడికి రావటమే మంచిదని నా ఉద్దేశ్యం! ఇక్కడయితే మీ రిద్దరూ స్వేచ్ఛగా ఉండవచ్చు... అన్న పూర్ణతోటి ఏ గొడవలు ఉండవు కూడ!'

పిల్లవాడిని లాయలంతో దుచ్చిక చేసు కున్నట్లుగా ఆయన మాట్లాడుతుంటే నాకు నవ్వు వచ్చింది. 'శశికి, నాకు ఇంటి చిన్నవయస్సే కదా...అప్పుడే పెళ్ళేమిటా



మామయ్యగారూ! అదీకాక — అన్నయ్య పెళ్ళయ్యే వరకు ఆగటం మంచిది. వాడెలాంటి వాడయినా నాకు అన్నయ్యకదా! ఈ లోపం నా బి. ఏ. పూర్తయితే బాగుంటుందని నా అభిప్రాయం...' అన్నాను.

'అంటే ఇంకా రెండేళ్ళాగ మంటావా?'

'రెండేళ్ళంతలో గడుస్తాయి?'

ఆయనింకేమీ మాట్లాడలేక పోయాడు.

ఆ విధంగా నాపథకాన్ని అమలు జరిపాను అయన్ని చెండనాడు కోలేదు. నేను లొంగి పోలేదు. శశికళకు అనుమానం రాకుండా ప్రయత్నించాను.

* * *

వేణూ, నేను ఇంటర్ ఫస్ట్‌క్లాసులో పాసయ్యాము. అతడు కోరుకున్నట్లుగా మెడిసిన్‌కి సీటు దొరికింది. నేను బి. ఏ. లో చేరాను. చదువుల్లో పడ్డాక రోజులు ఎలా గడిచిపోతున్నదీ తెలియలేదు. తరచు శశి, వేణు, నేను ఏ బీచీలోనే కలుసుకుంటూ ఉండేవాళ్ళం. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక గురి ఉంది. త్వరలో తాను డాక్టరు కానా లని వేణు పాటుపడేవాడు. వీలయితే ఎమ్. ఏ. వరకు చదివి ... నాకాళ్ళపై నిలబడి శశిని సొంతాన్ని చేసుకోవాలని నేను కృషి

రాగధార

చేసేవాడిని — శశి చదువు నిరాటంకంగా కొనసాగుతోంది. మా విషయాలిలా ఉండగా ఇంటిలో మరికొన్ని మార్పులు వచ్చాయి.

అన్నయ్య ఇంటి పెత్తనాన్ని తన హస్త గతం చేసుకున్నాడు, కొంతమంది నౌకర్లని మాన్పించేసాడు. అప్పులు పెరిగి ఆస్తిని మింగివేస్తాయని అటురెండో మేడకాని. ఇటు భూములు కాని అమ్మివేయాలని నాన్న గారితో చెప్పాడుట. మరి వాళ్ళిద్దరూ ఏమని ఆలోచించుకున్నారో ఆఖరికి అద్దెల వాళ్ళతో గొడవగా ఉందని ఆ మేడనే నలభై వేలకి అమ్మివేసారు. అప్పులు తీర్చి పాతకారుని అమ్మివేసి ఆ డబ్బుని, మేడ మీద మిగిలిన డబ్బుని కలిపి క్రొత్తకారు కొన్నాడు అన్నయ్య. మిగిలిన డబ్బు షాపు మీద పెట్టాడు.

కారు కొన్నరోజునే నాతో మొదటి సారిగా మాట్లాడాడు అన్నయ్య! లోకనాథం గారు వెళ్ళిపోయాక నాకు ఫీజులకి, ఇతర ఖర్చులకి అవసరమైన డబ్బంతా శంభు తాత ద్వారా అడిగి తెప్పించుకునే వాడిని. నేను వాడితో మాట్లాడుదామని ప్రయ త్నించిన బాల్యమంతా బాధాభరితంగా గడి చింది. ఇప్పుడు మాట్లాడనవసరం లేకుం డానే పని జరిగిపోతున్నప్పుడు వెళ్ళెత్తి మాట పలకని అన్నయ్యతో దేన్ని గురించి మాత్రం ప్రస్తావించను? అందుకని తర్వాత నేనెప్పుడూ ప్రయత్నించలేదు.

కాని, ఆవేళ అన్నయ్య నన్ను పలక రించేసరికి మొదట తెల్లబోయాను.

'నాకు, పైపనులన్నీ చూసుకోటానికి కారు అవసరంగా ఉందిరా మధూ!...పోనీ, నువ్వు స్కూటరు వాడుకోకూడదూ!' అన్నాడు.


తమ్ముడనే వాడున్నాడని అతడు గుర్తించినందుకే పరమానందపడిన నేను, 'అలాగే అన్నయ్యా!... నాకు మాత్రం కారుతో పెద్ద పనేముంది?' అన్నాను.

నా మాటలకి సంతోషించినట్టున్నాడు'... ఇకనుంచి నీకేది కావల్సివచ్చినా డైరెక్టుగా నన్నే అడుగుతూండు...' అన్నాడు.

అన్నయ్య నా మంచి చెడ్డలు చూడ టానికి నిశ్చయించుకున్నందుకు ఆనాడు నేనెంతయినా ఆనందించాను. అతడంతవరకు ఎన్ని పాపకృత్యాలు చేసినా నేను మన స్పూర్తిగా క్షమించాను. నాకు అన్నయ్య అయినందుకు ఇక ముందు అతన్ని గౌరవిం చాలని నిశ్చయించుకున్నాను.

ఆ తర్వాతయినా తను సక్రమ మార్గంలో నడిచి తన్ను బాగు చేసుకొని కుటుంబ గౌరవాన్ని నిలబెడతా డని ఆశించాను. కాని, నా అంచనాలు మళ్ళీ తలక్రిందులయ్యాయి.

లోకనాథం తెలివితేటల్ని పుణికి పుచ్చు కున్న అన్నయ్య ఒకవైపు వ్యాపారాన్ని అభి వృద్ధి చేసుకుంటున్నా...చిన్నతనంలోనే తాను వేసిన తప్పటడుగుల్ని దాటలేకపోయాడు. రజని దూరంగా వెళ్ళిపోయినా ఆ వయ స్సులో ఏర్పడిన స్త్రీ వ్యసనం నుంచి తప్పించుకోలేకపోయాడు. అందులో ఇంటి పెత్తనం చేతికివచ్చింది. వేలమీద డబ్బు చేతుల్లో ఆడుతోంది. ఇక కోరికలు తీర టానికి లోటేముంది? మిత్రద్రోహాలు కూడ కొందరు తోడయ్యారు. ఆ వ్యామో హంలోపడి కొన్నాళ్ళు పిచ్చివాడిలా తయా రయ్యాడు. కాని, ఒకరోజున అతని కేష్ బాక్సునుంచి రెండువేల రూపాయలు కాజే సాడు ఒక మిత్రుడు. దానితో అతనికి కొంత బుద్ధివచ్చిందనే చెప్పాలి. అదేసమ



యుంటా పెళ్ళిచేసుకోమని నాన్నగారు వాడిని ప్రతిపగాలటం జరిగింది. అతనికీ ఆ బ్రహ్మచారి జీవితంపై మోహం మొత్తిందో ఏమో పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. కాని, అతన్నిగురించి, మా కుటుంబాన్ని గురించి తెలిసిన వాళ్ళెవరూ పిల్లనిస్తామని రాలేదు. అప్పటికే తనను ప్రపంచం ఎంతగా అసహ్యించుకుంటోందో అతనికి తెలిసి వచ్చిందనుకుంటాను. అందులో తన బాధ్యత తీసుకొని పెళ్ళి సంబంధం చూసే పెద్దవాళ్ళెవరూ లేకపోయారు. ఆ నాడయినా, అతడు, నాన్నగారు జీవితంలో తొలిసారిగా తనవల్ల కుటుంబగౌరవం నాశనమయిందని పశ్చాత్తాపపడి ఉంటారు!

అన్నయ్య జీవితం ఇప్పటికయినా బాగుపడాలని ఆశించాను. దైవాన్ని ప్రార్థించాను. నా ప్రార్థన దేవుడాలకించినట్లు అనుకోకుండా అన్నయ్య పెళ్ళి నిశ్చయమైంది. ఇందులో నేనుకూడ కొంత పాత్ర వహించానని చెప్పక తప్పదు.

ఒకనాడు శశికళ నాకో చిత్రమైన వార్త అందజేసింది ... అన్నయ్య ఫ్యాన్సీషాపులో సేల్స్‌గరల్‌గా పనిచేస్తోందిట జమున అనే అమ్మాయి. ఎప్పుడూ — షాపు ముఖం చూడని నాకు ఆ విషయం తెలియదు. అన్నయ్య వ్యాపారదక్షతకు ఇదొక నిదర్శనం అని చెప్పవచ్చు. జమున శశికళకు స్నేహితురాలు. ఆమెకు తండ్రిలేడు. పేదింటిపిల్ల. మేనమామలింటిలో తల్లితోపాటు తలదాచుకుంటోంది. ఎస్.ఎస్.ఎల్.సి. పాసయింది. మేనమామకూడ ఉన్నవాడేమీకాదు. తన్ను పెంచి పెద్దదాన్ని చేసినందుకు తనుద్యోగం చేసి కొంత డబ్బు సంపాదించాలనుకుంది ఆమె. మరి ఎప్పుడు అన్నయ్య సేపల్సు సేల్స్‌గరల్‌కీ ప్రకటనచేశాడో, ఎప్పుడు ఇంటర్వ్యూలు జరిపి ఆమెను సెలక్టు చేసుకున్నాడో నాకు తెలియదు. ఆరునెలలుగా ఆమె షాపులో పనిచేస్తోందిట. అన్నయ్య ఆమెను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాడనీ...తనను ఆమె అభిప్రాయం అడిగిందని శశికళ చెప్పింది.

'...అసలు అక్కడ ఉద్యోగంలో చేరేటప్పుడే నాతో చెప్పింది కాదు. తర్వాత చివాట్లువేశాను. ఏనాడు మీ అన్నయ్య ప్రవర్తన బాగుండకపోతే అప్పుడే మానేస్తానని అంది. ఆరునెలలనుంచి ఎంతో బుద్ధి

రాగధార

మంతుడిలా ప్రవర్తించాడుట. అతడు వెడ్డవాడని అంతా అంటే నమ్మలేకపోయిందిట. పిచ్చిమొద్దు— పెళ్ళిచేసుకుంటానని ఆయన అనేసరికి ఆ షాపు యజమానికి పెళ్ళాం కావచ్చు కదా' అని సంబరపడిపోతోంది కాని—ముందు రాబోయే ప్రమాదాన్ని గుర్తించలేక పోతోంది...' అని నవ్వింది శశి.

ఎంతైనా లతడు నాకు అన్నయ్య, శశి మాటలకు నా మనస్సు చివుక్కుమంది... 'అన్నయ్య మారాడని ఎందుకనుకోకూడదు?' అన్నాను.

అదేనవ్వుతో శశి అంది. 'పాపం' అన్నయ్యమీద అబ్బాయికి ఎంత ప్రేమ ?,

'అవును శశీ ! ప్రేమ అనేది టూవే ట్రాఫిక్ కానక్కర్లేదు.. నువ్వు నన్ను కాదన్నా నేను నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను, తెలుసా !'

శశిముఖం ముకుళించుకు పోయింది. 'అలా అనకు బావా ! మనదెప్పటికే ఒన్‌వే కాదు...'

'అందుకనే అన్నయ్య మారిపోయాడని ఎందుకనుకోకూడదని నేననేది ? మీ స్నేహితురాలు చెప్తూనే ఉందికదా... తనంటే ఎంతో ఆదరణతో చూస్తున్నాడని...'

'అవును. ఆమె కిష్టమయితే నాకు మాత్రం అభ్యంతరమేముంది ?... అదీగాక, తన అంగీకారం చెప్పేముందు నీతో కొన్ని మాటలు మాట్లాడాలనుకుంటోంది...' అంది శశి.

నేను తెల్లబోయాను. 'నాతోనా ?'

'అవును.'

'వాళ్ళిద్దరికీ ఇష్టమయితే మధ్య నాదేముంది ?'

'ఏమో ! నీతో మాట్లాడాలని ఉందిట. నీతో చెప్పి నిన్ను రేపు బీచికి తీసుకు రమ్మంది.' అంది శశి,

మరునాడు ఆమెను బీచిలో కలుసుకునే వరకు నేను ఆలోచనలతో వేగిపోయాను.

జఘన అందకత్తె. ఆమె ముఖంలో వెలిగే చిరునవ్వు పెట్టని సొమ్ము, చాల నిరాడంబరంగా ఉందామె. శశి పరస్పరం పరిచయంచేసి తాను కెరటాలతో ఆడుకోటానికి మమ్మల్ని ఒంటరిగా వదలి వెళ్ళిపోయింది.

నేను ముందు పలకరించాను, 'మీరు నాతో ఏదో మాట్లాడాలన్నారుట !'

'అవును. ఎందుకో అలా అనుకున్నాను.'

'అంటే !'

'మీ అన్నయ్యగారు తన గురించి పూర్తిగా చెప్పారు నాకు. కాని, నావల్ల ఆయనకు వైవాహిక జీవితంలో ఏకలతలు ఏర్పడకూడదని నా కోరిక.'

'కలతలు వస్తాయని ఎందుకనుకుంటున్నారు ?'

'తన బలహీనతల్ని నిస్సంకోచంగా బయట పెట్టుకున్న పురుషుడిని చూసి స్త్రీ ఎంత జాలి చెందుతుందో అంత భయపడుతుంది ! ఆయనతో నేను ఆవేశపడి ప్రయోజనం లేదు...'

ఆమె ఎంతో దూరదృష్టి కలది. తెలివైనది. నేను ఆమె మాటలకెంత ఆనందించానో అంత ఆశ్చర్యపోయాను. '...మీవంటి స్త్రీ భార్య అయితే అన్నయ్య జీవితంలో కలతలుండవనే నా ఉద్దేశ్యం !' అన్నాను'

ఆ సంజవెలుగులో ఆమెముఖం వింతగా ప్రకాశించింది. '...నా ప్రశ్నకు జవాబు దొరికింది.' అంది ఆమె నవ్వుతూ.

శశికళ వచ్చాక 'మీ సంప్రదింపు అయ్యాయా జమునాదేవీ!' అంది పరిహాసంగా.

'ఆహా! మరదిగారికి నేను నచ్చానుట... ఇక నాకు సందేహాలు లేవు.'

అటువంటి నిష్కల్మష మూర్తిని ఉత్తమస్త్రీని తనకు తెలియకుండా ఒప్పించి భార్యనుచేసిన నన్ను అనుమానించి అవమానించాడు మా అన్నయ్య !

* * *

నేనులిక్కిపడ్డాను. 'మిమ్మల్ని అనుమానించారా?'

'అవును రాధా ! నా కంటె దురదృష్టవంతుడు మరెవడూ ఉండడు. దానికి నా తల పాతికేళ్ళ జీవితమే నిదర్శనం.

నా మనస్సు చివుక్కుమంది. 'అనుమానం మనస్సుల్ని కలతబెట్టినా నిజం నిలకడమీద తేలుతుంది'

'అది నిజమే! కాని, కొన్నినిజాలు తెలిసి

ఇవి మీకు శక్తినిచ్చే సంవత్సరాలు...





ASP/JK-1/72 A Tel

ఓవల్‌టీన్ సంవత్సరాలు

ఓవల్‌టీన్ తీసుకుంటే మీరు మరింత ఆరోగ్యంగా, ఉల్లాసంగా, బలంగా, ఉత్సాహంగా వుంటారు. ఎందుచేతనంటే ఓవల్‌టీన్ పాలు, మాల్ట్‌లతో తయారైన పానీయం. మీకు ఆరోగ్యం, బలం, ఉత్సాహం యిచ్చేందుకు దీనినిండా ప్రోటీనులూ, మరిన్ని విటమిన్‌లూ వుంటాయి. ఈ పానీయపు చక్కటి రుచి మీకు నచ్చుతుంది! అందువల్లే ప్రపంచంలో లక్షలాది ప్రజలు ఓవల్‌టీన్ త్రాగుతున్నారు. ఈ వేళే మీరుకూడా వారితో చేరండి!



ఆరోగ్యానికి, బలానికి, శక్తికి రుచికరమైన ఓవల్‌టీన్ సేవించండి

లండన్‌కి చెందిన ఎ. వాండర్ లిమిటెడ్ అనుమతితో జగత్‌జిత్ ఇండస్ట్రీస్‌వారు భారతదేశంలో తయారుచేస్తున్నారు. సోల్ డిస్ట్రిబ్యూటర్లు: హార్లిక్స్ లిమిటెడ్

కూడ ప్రయోజనం ఉండదు. ఒక్కొక్కరి జీవితానికది శాపంవంటిది... శశికళతో నా జీవితమే స్థిరపడి ఉంటే వదినకు నావల్ల మెచ్చు వచ్చుండేదికాదు...'

'అసలేం జరిగిందని?' ఆతృతగా అడిగాను.

అతడు క్షణం ఆగి ఆ తర్వాతి కథను కొనసాగించాడు.

* * *

అన్నయ్య పెళ్లి జరిగి పోయింది. నాన్నగారెంతో సంతోషించారు. ఒక పేదింటి పిల్లను చేసుకొని తన హృదయం విశాలమైనదని చాటుకున్నాడు అన్నయ్య. తన సహజ వినయ వివేక సంపదలతో ఇంటికి కళ తెచ్చింది వదిన. నాజీవితంలో ఆనందించిన కొన్ని ఘట్టాలలో అదొకటి.

అంతా బాగానే జరిగింది. కాని. తాను మా ఇంట అడుగుపెట్టిన నాటి తన స్థితి మరచిపోయి ఈర్ష్యాసూయలతో క్రుంగిపోయింది అన్నపూర్ణ మా ఇంట్లో ఏ వ్యక్తీ చూపనంతటి మన్ననతో వదిన చూసుకుంటే ఆమెకే అపకారం తల పెట్టింది అన్నపూర్ణ!

ఇక తల్లినుంచి డబ్బువచ్చే ఆశలేదని తెల్సినప్పటినుంచి రజని ఉత్తర ప్రత్యుత్తరాలు మానేసింది. కన్నబిడ్డ చూపిన ఉదాసీనతవల్ల. అన్నయ్య వదిన చేతికి అప్పజెప్పి తాళా లివ్వటంవల్ల, ఇర వయ్యేళ్ళుగా మహారాణిలా ఏలిన ఆయింట్లో తనకేపాటి విలువలేకుండా పోయింది ఆమెకి. ఏదాఋంటి పిల్లవచ్చి తన్ను ఆదరించటం. అవమానంగా భావించింది ఆమె, అందుకనే

రాగధార

చిరునవ్వులు చిందిస్తూనే, కనుబొమలెగరేస్తూ వదినకు అన్నయ్యమీదనే చాడీలు చెప్పటం మొదలుపెట్టేది. పెళ్ళికి ముందే వదినకివన్నీ తెలుసని ఆ మూఢురాలికి తెలియదు. అన్నిటికీ తల పంకిస్తూ తన పనుల్లో తాను మునిగివున్న వదినను తన వైపు లొంగదీసుకోవటం అన్నపూర్ణకు కష్టమైపోయింది. అవకాశంకోసం దెబ్బ తీయటానికి ఎదురు చూస్తూంది ఆమె.

ఇలా ఉండగా నాన్నగారికి పెద్ద జబ్బు చేసింది. ఏళ్ళతరబడి శరీరంలో జీర్ణించిన రోగాలు ఆయనను అవసాన దశకు తెచ్చాయి.

ఎప్పుడూ పిలవనివారు ఒకనాడు ఆయన నాకు కబురు పంపారు. అన్నయ్య కూడ అక్కడే ఉన్నాడు. నాకు జ్ఞానం వచ్చాక మొదటిసారిగా—అదే ఆఖరిసారిగా ఆయన నాతో మాట్లాడారు.

'...నా బ్రతుకిక గంటల్లో ఉంది. నేను చేసిన తప్పులకి మీరిద్దరూ శిక్ష అనుభవించటం నాకు బాధగానే ఉంది. అయినా నేనిప్పుడు చేయగల్గిందేమీ లేదు. మిగలిన ఆస్తిని మీ రిద్దరికీ పంచి ఇచ్చి నా ఆఖరి ధర్మం నెరవేర్చుకోవాలనుకుంటున్నాను... ఏమంటావు మధూ!'


'ఇప్పుడేమంత తొందర నాన్నగారూ! మీ ఆరోగ్యం ముఖ్యం...మీరు విశ్రాంతి తీసుకోండి...' అన్నాను. నా మాటలకి ఆయన చకితులవటం స్పష్టంగా చూసాను. ఆయన కంఠం గాద్గదికమవటం నేనెప్పుడూ విరుగను...' 'లేదు బాబూ! నాదిప్పుడు శ్మశాన వైరాగ్యం! అయినా చివరి ధర్మం అదొక్కటే మిగిలింది. నా జీవితమే ఒక గుణపాఠంగా భావించి మీరు మిగిలినదాన్నే పెంచుకొని పైకి రావాలని నాకోరిక. ఈ మేడ, బంగళా, షాపు, పదెకరాల పొలం, కారు—ఇవి మన కున్నవి. మొత్తం అంతా కలిసి రెండులక్షల రూపాయల ఆస్తి, మీకు సమానంగా పంచి ఇవ్వాలని వుంది నాకు ... పెద్దాడు షాపు చూసుకుంటున్నాడు కాబట్టి వాడికది ఇవ్వటమే ధర్మం. పొలాన్ని, మేడని చెరొకరు తీసుకోవచ్చు. బంగళాని, కారుని మరోవాటాలో షాపుకి బదులుగా వేస్తే సరిపోతుంది. అన్నయ్య తన అభిమతాన్ని నర్మగర్భంగానే బయట పెట్టుకున్నాడు. '...నాకు కారు లేకపోతే క్షణం గడవదు నాన్నగారూ!'

నాకాక్షణంలో అనిపించినది ఒక్కటే! పాతిక లక్షల రూపాయిల ఆస్తి ఒక్కని తెలివి తక్కువవల్ల కర్పూరంలా హరించి పోయాక...మనిషిగాపుట్టి మానవుడిగా మసలటానికి విద్యాసంపదకోసం కొంత ఆర్థిక సహాయంకన్న ఎవరికయినా కావల్సింది మాత్రం ఏమంత—అని. ఆయన అవసానదశలో మావల్ల అసంతృప్తి కలగటం నాకిష్టంలేక పోయింది.

'...కారుని అన్నయ్యనే తీసుకోమనండి నాన్నగారూ!' అన్నాను.

అన్నయ్య ముఖం వికసించింది. 'షాపు, నాకు వస్తోంది కనుక...బంగళాని నువ్వు తీసుకో...అంతగా వేరే ఉండాలన్నా నీకు

హరిరామ్




టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే పెంచగలిగితే అది సగం పనిని మాత్రమే చేసినట్లు అవుతుంది
* ఇన్‌క్రిమిన్ ఇవ్వండి...
అది అధిక ఆహారమును
అధిక పెరుగుదలగా మారుస్తుంది.
* ఇన్‌క్రిమిన్ దళంలో చేరండి...
పెరుగుదల నిచ్చు ఆకలి పొందండి!
ఇన్‌క్రిమిన్ టానిక్ ఆకలిని పెంచుటయే గాక, అది తిన్న అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది. ఎందువలనంటే, మీ పిల్లలు తినేటంత ప్రోటీనులను ఎక్కువ ప్రయోజనకరముగా చేయగల ముఖ్యమైన అమినో ఏసిడ్ తో అది కూడి యున్నది.
పెద్ద పిల్లలకు (ఐరన్‌తో కూడిన) ఇన్‌క్రిమిన్ సిరప్— 175 మి.లీ.
57 మి. లీ. ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ పసి బిడ్డలకు 10 మి. లీ.
*ఇన్‌క్రిమిన్
టానిక్
incremin syrup
Lederle
అన్ని మందుల షాపులలో లభించుచున్నది

రాగధార

అది ఉపయోగిస్తుంది కనుక మేడ నేను తీసుకుంటాను. పొలం ఉంటే, నీకు దానిమీద గాబడి ఉంటుంది కూడా...' అన్నాడు.

నేను మాట్లాడలేదు. ఒక్కముక్కలో ఐదింట మూడువంతులు తనవైపు వేసుకున్నాడు.

'...నువ్వు బి. ఏ. పూర్తి చేసుకొనే సరికి ఇంకా కొన్నాళ్ళు పడుతుంది కదా! అంతవరకు నీ అవసరాలన్నీ చూడవలసిన బాధ్యత నామీద లేదూ!...' అతడి తెడ బాటుకి నాకు నవ్వు వచ్చింది.

నేనిక మాట్లాడ దలుచుకోలేదు. అతడిని. నాన్నగారిని సంతృప్తి పరచటమే నాకు కావల్సింది. 'అన్నయ్య చెప్పినట్టే చేయండి నాన్నగారూ!' అన్నాను. పుట్టిన ఇన్నేళ్లకు నాతో వాళ్ళు సంప్రదించటమే నాకు కలలోని విషయంగా ఉంది. ఆ సదవకాశాన్ని జారవిడుకోగలనా మళ్ళీ!

వాళ్ళను సంతృప్తి పరచగలిగానుకదా అన్న ఆనందం ముందు ఈనేలన్నీ విలువ లేకుండా పోయాయి.

రాతకోతలయి పోయాయి. అన్నయ్య సూచించిన ప్రకారమే అన్నీ జరిగాయి.

ఆతర్వాత శంభుతాత చాటుగా నన్ను పిలిచి చెప్పాడు '...బాంకులో వదివేలున్నాయి. కారుకూడ తానే తీసుకున్నాడు. నువ్వింత తెలివితక్కువ వాడివని నేననుకోలేదు మధు బాబూ!'

నేను నవ్వాను 'ఒక విధంగా చెప్పాలంటే అన్నయ్యకింకా ఎక్కువ రావాలి తాతా!'

'ఆహా!... అలాగయితే బంగళాని పొలాన్నికూడ ఇచ్చేయక పోయావ్! ఈవేళ నుంచి నీకీ ఇంటిలో స్థానంలేదని తెలుసా?'

'తెలుసు. సమయానికి లోకనాథం మోసాన్ని బయటపెట్టి అతన్ని బయటకు నడిపాడు కాబట్టి ఈ ఆస్తి నయినా మిగల్చగలిగాడు. దాదాపు మూడేళ్ళనుంచి ఇంటి బాధ్యతనంతా తానే వహిస్తున్నాడు కదా! అందుకు వాడికి వచ్చినలాభం ఏముంది? అదీగాక వాడసంతృప్తి పడటంవల్ల నాకు ఒరిగేదేమిటి? నాన్నగారికీ స్థితిలో మన శ్శాంతి అవసరం తాతా!'

తాత నిర్ఘాంతపోయాడు: కొంతసేపు ఆగి, '...నేనే పొరపడ్డాను బాబూ! నీదింత గొప్పమనసని తెలిసికూడ పొరపడ్డాను. నీవన్నది నిజమే! మనిషిగా పుట్టాక మనుషులకాని ముళ్ళుల మేలు కాదుకదా!' అన్నాడు.

అక్కడికానమన్య తీరిపోయింది. కాని, నాన్నగారి తదనంతరం అన్నపూర్ణ జీవితం మాటేమిటి? ఆ విషయాన్ని నాన్నగారు ప్రస్తావించకపోవటం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఆమె 'ఎటువంటిదయినా నాన్నగారిని అంటిపెట్టుకుని ఉన్నందుకు ఆమె జీవితాంతం అన్నయ్య నిస్సంకోచంగా పోషించగలడు. కానీ, ఆగని వక్రబుద్ధి బయటపడి అన్నయ్య ఏనాడయినా కోపగిస్తే, ఆమె గతేమిటి? తన విషయం గురించి నాన్నగారితో ఆమె చెప్పుకోకపోయిందా? అని నేను మధనపడ్డాను... ఆమెమీద 'అంత సానుభూతి కలగటం నాకిప్పటికీ ఆశ్చర్యంగా ఉంటుంది.

ఆ సమస్యకూడ మరునాడే తీరిపోయింది. శంభుతాత నవ్వుతూ వస్తుంటే ఏమిటని అడిగాను. '...ఈవేళ ఆనందించినంతగా నేనెప్పుడూ కడుపునిండా నవ్వుకోలేదు మధు బాబూ!' అన్నాడు. 'ఏమిటి తాతా విషయం?' అని కుతూహలంగా అడిగాను.

'మీ నాన్నగారు వీలునామా వ్రాసారని ఆ మహాతల్లి వినిందికదా! వెంటనే తన మాటేం చేసారని ఆయన్ని అడిగింది. మంచిగా ఉంటే బ్రతికున్నంతకాలం ఈ ఇంట్లోనే ఉండొచ్చు—అని నాన్నగారన్నారు. బుడిబుడి రాగాలు తీస్తూ తన సేవలన్నీ మర్చి తనకన్యాయం చేస్తున్నారంది. దాంతో నాన్నగారు మండిపడి పోయారు... ఆవిడ డబ్బు దాచుకుందని నాన్నగారికెలాగో తెలిసిపోయింది మధుబాబూ!'

'నీకీ వయస్సులోకూడ ఇదేంబుద్ధి తాతా? పనాయివాళ్ళ మాటలలా విన వచ్చా...' అన్నాను చిరుకోపంతో.

దగ్గు ముంచుకొస్తుండగానే శంభు తాత నవ్వాడు. 'కొందరికి మంచి చేయాలంటే చిన్నచిన్న తప్పులు చేయక తప్పదు బాబూ! నేను ముంగిలా కూర్చుని ఉంటే నీ జీవిత చరిత్రే నీకు తెలిసి ఉండేది కాదు... నీ అమాయకత్వంతో ఇంకెన్ని

కష్టాలు పడేవాడివో తెలుసా!'

ఆమాట నిజమే! నాకు ఒక వ్యక్తిత్వం ఏర్పడటానికి ముఖ్య కారకుడు శంభుతాత! నేను అనామకుడిగా బ్రతికినంతకాలం నాకు సందర్శకుడై విన్నొక మనిషిగా తీర్చి దిద్దాడు. అటువంటి అభిమాని, శ్రేయోభిలాషి, విశ్వాసపాత్రుడు నాకు మరెప్పుడూ లభించలేదు. నా జీవితమెంత దుఃఖభరిత మయినా దేవతలవంటి శంభుతాతని అంటి అంటని బాల్యంలో ప్రసాదించిన దేవుడు నా మనస్సులో ఎప్పుడూ పూజలందుకున్నాడు.

నాకిప్పటికీ ఆశ్చర్యం కలిగించేది ఒక్కటే...దారుణమైన దగ్గుతో ఇంత య్యేళ్లు శంభుతాత ఎలా బ్రతకగలిగాడా అన్నది! చరిత్రహీనుడిగా బ్రతకవల్సిన నన్ను నలుగురిలో ఒకవ్యక్తిగా తీర్చిదిద్దటం కోసం తల్లిదండ్రుల ప్రేమను ధారాదం చేసినా శంభుతాతని దేవుడు బ్రతికించాడని అనుకోక తప్పలేదు.

అందుకనే నాకిక తన ఆధారం అవసరం లేదనుకున్న శంభుతాత ఒకనాడు అన్న మాటలు ఇప్పటికీ బాధ కలిగిస్తాయి. '...బాబూ! ఇక కళ్ళల్లో ఒత్తులు వేసుకొని నీ అవసరాలు చూడవల్సిన బాధ్యత తీరిపోయింది. నీ అవసరాలు నువ్వు చూసుకో గలుగుతున్నావు. ఇకముందు ఉద్యోగస్తుడివై ఏమైనా చూసుకోవల్సి వచ్చినా నిన్ను అనుక్షణం కనిపెట్టి ఉండటానికి శక్తిలేని ఉంది...ఇంక నీరు నాబాధ్యత తలమీద వేసుకోనవసరం లేకుండా నేను వెళ్లిపోవటమే నాకు కావల్సింది..'

తన మాటలే నిజం చేసుకున్నాడు శంభుతాత. మంచాన పడకుండా, ఎవరినీ కష్టపెట్టకుండా మాట్లాడుతూనే ఒకనాడు ప్రొద్దున్న హఠాత్తుగా ప్రాణాలు వదిలేసాడు. భీష్మునివంటి వజ్ర సంకల్పుడు...తను కోరుకున్న వెంటనే మరణించాడు. ఎవ్వరూ లేనివాడయినా అందరూ తనవాళ్ళే అనుకున్న శంభుతాత ముప్పయ్యేళ్ళు మాతోటలో. మా ఇంటిలో మొక్కలకీ మనుషులకీ అవిరామంగా సేవచేసి ఏ ప్రతిఫలము ఆశించకుండానే తన జీవితాన్ని చాలించాడు. దుఃఖభరిత హృదయంతో అతని దేహానికి నేనే అంత్యక్రియలు జరిపాను—అంతకంటే అతడు ఇచ్చిన ప్రేమాభిమానాలకు అతనికి నేనేమీ చేయలేకపోయాను. అతని స్మృతి చిహ్నంగా నేను చిత్రించిన అతని చిత్రాన్ని 'కర్మయోగి' అన్నపేరుతో నాగదిలో నా టేబిలుమీద ఎదురుగా పెట్టుకునేవాడిని. ఇప్పటికీ నాదగ్గర ఉన్నది అదేచిత్రం!

(ఇంకా ఉంది)

వారఫలం

23-6-1972 శుక్రవారం మొదలు
29-6-1972 గురువారం వరకు

మేషం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం: వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కర్కాటకం: మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. పోటీవారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాలు నెరవేరుతాయి.

కన్య: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం మధ్యలో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల: ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వృత్తిలో పోటీ వారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు: మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

మకరం: వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడినవ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది.

మీనం: వృత్తిలో అనుకూల వార్తలన్న వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి.

స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

—మహేష్

ఒక వారం విపరీతం

పాలాక్షుడు

నైజంకాని నేరం

హిందీ నటి మీనాకుమారి చెల్లెలు ఏప్రియల్ 22 వ తేదీన బొంబాయిలో ఒక కారు తన్నగా చనిపోయిందట. ఇది ఆవిడ నైజం కాదనీ, కేవలం మీనాకుమారి మరణం ఆమె మనస్సును వికలం చేసిందనీ, పర్యవసానంగా ఆమె యిలాంటి పనులు చేస్తోందనీ ఆమె తరపున అన్నారట కావలసిన వారు.

కలియుగ భీముడు!

బెంగుళూరులో తిమ్మయ్య అనే ఆయనకు పది సంవత్సరాల క్రితం పుట్టిన కొడుకు సామాన్యంగా వుండాల్సిన బరువుకు కొన్నిరెట్లు ఎక్కువ బరువు వున్నాడట. ఆ చిరంజీవి (సదానందకుమార్) యిప్పుడు



170 పౌనుల బరువున్నాడుట.

రోడ్డు దాటుతున్న కుటుంబాన్ని గుద్దిన లారీ!

ఢిల్లీలో వాజిపూరు బ్రిడ్జి ప్రాంతంలో రోడ్డు దాటుతున్న వో కుటుంబాన్ని వో లారీ వచ్చి గుద్దేసిందట. ఫలితంగా 30 ఏళ్ల సుమన్ అనే ఆమె, ఆమె కూతురు చనిపోయారట. ఆమె భర్త, ఇద్దరు కొడుకులూ విపరీతంగా గాయపడ్డారట.

హత్యలకి పురికొల్పిన పాత పగలు

చిత్తూరు బొమ్మ సముద్రానికి చెందిన 40 ఏళ్ళ నారాయణరెడ్డి అనే తెలుగు మేస్త్రీతునూ ఆయన తమ్ముడు రామిరెడ్డి అనే ఆయననూ కొంతమంది కొట్టి చంపేశారట. ఆచూకీమీద వెంకటేశ్, గోపాల్, చిన్నప్ప అనే ముగ్గురూ వా రిద్దర్నీ కొట్టి చంపేసినట్టు తేలిందట. దీనికి పాత పగలే కారణమట.

ట్రాన్సిస్టర్ కోసం హత్య!


ఢిల్లీ ఖాజేందర్‌నగర్‌లో ఐస్‌క్రీం అమ్ముకుంటున్న 28 ఏళ్ళ బాగులాల్ అనే అతనిముందో ఆటోరిక్షా ఆగిందట. అందులోంచి ఒకతను వచ్చి ఐస్‌క్రీమ్ అడిగాడట. బాబూరావు ఐస్‌క్రీము తీసియివ్వబోయేలోగా ఆ ఇద్దరిలో ఒకడు అతని ట్రాన్సిస్టరు చేజిక్కించుకు అదే పోత పోతున్నాడట. ఆదేమని బాబూలాల్ అడ్డుకోపోతే, మిగిలిన రెండో వాడు అతన్ని పొడిచి చంపేశాడట.

వివాహం అంటే యిష్టం లేక ఆత్మహత్య!

అరూరుకు చెందిన కుప్పన్ అనే అతని కొడుకు 23 ఏళ్ళ కనకరాజు, తిమ్మాంజి అనే అతనికొడుకు 22 ఏళ్ళ కుప్పుస్వామి అనే అతనూ కలిసి వో నగ బ్యాంకులో తాకట్టు పెట్టి, ఆ డబ్బుతో మద్రాసు చేరి, మెరీనాబీచ్ ఒడ్డున విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నారట. వీరికి వివాహమంటే సుతరామూ యిష్టం లేనందువల్ల యీ పని చేశారట. వీ రిద్దరూ హరిజన యువకులట. యస్సెల్సీ ప్యాసయ్యారట.

పాలరాతి శిల్పాన్ని పగలగొట్టిన అభినవ ఏసుక్రీస్తు!

472 సంవత్సరాలక్రితం మైఖేల్‌ఆంజిలో అనే మహాశిల్పి సృష్టించిన 'లాపేటా' అనే వో విగ్రహాన్ని మే 21వ తేదీన (వాటికన్)లో ఒక వ్యక్తి ధ్వంసనాశనం చేశాడట. ఆ మహాశిల్పి మైఖేలాంజిలో చెక్కిన ఆ పాలరాతివిగ్రహాన్ని ఆ దుర్మార్గుడు వో సుత్తితో చితకబాది, నామరూపాలు లేకుండాచేస్తూ, 'నేనె ఏసుక్రీస్తును' అని అరిచాడట శక్తికొద్దీ,



నగ్ననృత్యం— రు. 250 అపరాధం,

బెంగళూరులో వో హోటలులో 23 ఏళ్ళ రీటా, 23 ఏళ్ళ బృందా అనే అమ్మాయిలు నాట్యంపేర తైతక్క లాడుతూ, అంతతో ఆగక, వంటిమీద వున్న యావత్తు బట్టలనూ విప్పేయడం అనే నేరం చేసిన కారణాన్న కబ్బన్‌పార్కు పోలీసులు వా రిద్దర్నీ బంధించారట. చట్టం వీరిద్దరికి చెరో 250 రూపాయలూ అపరాధం విధించిందట. అనగా వో హోటలులో నగ్న నృత్యం చేయాలంటే అలా చేసే వారికి 250 రూపాయలు ఖర్చు అన్నమాట.

టాక్సీ డ్రైవర్ అక్రమం!

ఢిల్లీలో వో యిద్దరు వ్యక్తులు తాము సబ్జిమండి వెళ్ళాలని వో టాక్సీని కేకేస్తే ఆ టాక్సీ డ్రైవరు రైసాల్‌సింగ్ తాను రానన్నాడట. దాంతో వారిద్దరూ ఆ టాక్సీ నెంబరు నోట్ చేసుకుని, పోలీస్



రిపోర్టిస్తానంటే సరే రమ్మని ఎక్కించుకుని, మధ్యే మార్గంలో ఆపి, తన తోటి టాక్సీడ్రయివరు మిత్రులను సహాయానికి పిలిచి, ఆ యిద్దర్నీ చితకబాది, వెళ్ళిపోయాడట. ఆహా దీనివలన నీతి ఏమి— టాక్సీ డ్రయివరులను మనం వెళ్ళాల్సిన చోటుకు రమ్మని నిర్బంధించరాదు....

అతివృష్టి —అనావృష్టి—

23వ తేదీన జమ్మూ—కాశ్మీరులలో కురిసిన అతివృష్టివల్ల, సుమారు ఏడుగురు చనిపోయారట. కొన్నిగొర్రెలను, కొంతమంది మనుష్యులను మోసుకుపోతున్న ట్రక్కొక్కటి వానలవల్ల, గతితప్పి ఓ లోయలో పడితే, ఆ లోయ కూలి, ఆ ట్రక్కుమీదపడి, అందర్నీ ట్రక్కుతోసహా భూస్థాపితం చేసిందట. ఢిల్లీలో ఎండలు భరించలేక ప్రజలు విలవిల్లాడిపోతున్నారట. 24వ తేదీన వడదెబ్బ తగిలిన వో యిద్దరు వెల్లింగ్టన్ ఆసుపత్రిలో చనిపోయారట— సృష్టి విచిత్రమననేమి!

ప్రశ్నోత్తరి

...కె. రామలక్ష్మి...

డి. డి పి, రాజమండి

నేను పేదవాడిని. నా స్నేహితులు కాఫీలకు సినిమాలకు తీసుకువెడుతూ వుంటారు. డబ్బు తిరిగి యివ్వబోతే తీసుకోరు. నేను పేదవాడినని బాధ లేదుగాని అభిమానం లేనివాడినని అనుకుంటారేమో నని భయం.

నిర్మొహమాటంగా రానని చెప్పనక్కరలేదు. గాని— యుకెన్ ఆల్‌వేస్ యవాయిడ్ యిఫ్ యుడునాట్ లైక్ యిట్.

టి. ఆర్. పి. ఆర్, హైదరాబాదు

నాకు ఏపనైనా సులభంగా చేయవచ్చు ననిపిస్తుంది. అలా అంటే అంతా ఎగతాళి చేస్తారెందుకు ?

తను చేయనక్కర లేనప్పుడు—ఏపనీ కష్టం అనిపించదు. సహజమే!

డి. ఎన్. ఆర్, నరసారావుపేట

ఇప్పటి స్త్రీలలో భర్త వ్రాసే గేయాలు కథలు నవలలు తమ పేరు మీదుగా పత్రికలకు పంపే అలవాటు ఎక్కువగా వుంది. ఇది మంచి అలవాటు కాదనుకుంటాను.

దీనికి కారణం పురుషులే. స్త్రీ పేరిట పంపితే ప్రచురితం అయ్యే అవకాశాలెక్కువని ఆశించి తమ పేర్లు మార్చుకుని భార్యల పేరున పంపిస్తుంటారు. తెలిసీ కూడా పత్రికాధిపతులు వేస్తూ వుంటారు. ఈ దొంగాటకంలో దెబ్బ తింటున్నది నిజమైన ఆడ రచయితలు.

సుధారాణి, ఒరిస్సా

ప్రతి ఒక్కరూ స్వార్థపరులు అంటూ వుంటారు. స్వార్థపరులంటే ఎవరు? ఎలా వుంటారు చెప్పండి ?

ఈ స్వార్థ పరత్వం అన్నది కూడా భూమ్యాకర్షణ శక్తి అంత బలవత్తరమైనది. తప్పించుకోలేనిది. తనకున్నది తాను తినగా కూడా మిగిలినది తనకై దాచుకునేవాడు, తనని తప్పించి తక్కిన వాళ్ళమీద తాటికాయంత పిడుగు పడ్డా ఉలకని వాడూ—అంతా స్వార్థపరులే. అయితే స్వార్థపరులకి కొత్త నిర్వచనాలు కూడా యిస్తుంటారు విపరీత వాదులు. తమ పొట్టలు పోసుకుందుకు పనిచేసుకునే వారిని, ఇతరులను యిబ్బంది పెట్టక పోయినా, తమదారికి అడ్డు తగిలే వారిని బూర్జువాలనీ, స్వార్థపరులనీ అంటూంటారు. కొంతకాలం పోతే— తింటి బట్టాకి కష్టపడేవాడు స్వార్థపరుడూ, దోచుకుతినేవాడు, మానవునిలో దేవుడూ, అన్నా మనం ఆశ్చర్యపడనక్కరలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే—ప్రేమకులాగె స్వార్థానికి కూడా నిర్వచనాలధికం!

పి. ఎస్, చాగల్లు(రి

మీరు ఎక్కువగా సినిమాలు చూస్తారా?

చూడను. కాంట్ ఎఫోర్డ్.

కె. బిహెచ్, నరసారావుపేట

సోషలిజం అనగా నేమి?

అదొక వ్యవస్థ! స్వర్గంలో స్థాపించే అవకాశాలున్నాయి—కాని అక్కడది అక్కరలేదు. నరకంలో స్థాపించ వచ్చునుకాని అది అక్కడ వుండనే వుంది!!

బి. ఎమ్. ఆర్, హైదరాబాదు

మంచిపనేదైనా చేయాలంటే ?

కష్టపడాలి బ్రదర్!, కష్టపడకుండా ఏమంచి పనీ జరుగదు.

పి. ఎచ్. ఏ, బాపట్ల

ఉదయం లేవగానే మీ కార్యక్రమం ఏమిటి ?

లేచి దంత ధావనం కాగానే నాలికకు పదును పెట్టడమే!

ఆర్. కె. ఆర్, సికింద్రాబాదు

మంచిపని చేస్తే ఫలితం దక్కాలి కదా?

మంచిపనికి— ఫలితం—అది జరుగడమే, కృష్ణారావు గారూ.

వై. ఆర్. కె, గుంటూరు

పర్వతం కన్న బరువైనదేది ?

భారమైన మనస్సు.

తియ్యగా ఉండేదేది?

చెలి వాక్కు.

ఆంధ్రలో ఉన్నదేమిటి?

ఆరంభ శూరత్వం!.

డి. వి. కె. ఆర్, బాలిరెడ్డిపాలెం

అల్లరిచేస్తున్న మా బాబిగాడు ఈనెల సినిమారంగంలోని మీ ఫోటో చూపెట్టే సరికి కిక్కురు మనకుండా నోరు మూసేశాడు. కారణం ఏమై వుంటుందంటారు ?

కారణం ఏమైనా, మీమీద కేసుపెట్టాలి. —పిల్లల పట్ల క్రూరంగా ప్రవర్తించినందుకు! అయినా ఈ జి. వి. జి. మరీను. కొంచెం వార్నింగిచ్చి వేయకూడదా అలాంటి నైట్ మేర్స్ ?!

పి. జె. ఆర్, విశాఖపట్నం

కవిత్వానికి మీరెలాంటి నిర్వచనం యిస్తారు ?

మిల్టన్ మహాకవి. అంధుడుగా వున్నప్పుడు—చూసినదే కవిత్వం. కాదంటారా?

ఎమ్. పి. డి, శ్రీకాకుళం

...అర్థంకాని మనిషి ఆడది. ఆమెకు నచ్చినవాడు ఆమెని పొగిడినంత మాత్రాన పొంగి పరవశిస్తుంది. కాని ఆమెకు యిష్టం లేనివాడు మనస్ఫూర్తిగా పొగిడినా కసురుకుంటుంది. ఇటువంటి మనోభావాలున్న మీ స్త్రీ జాతిని ఏమనాలి?

ఏమీ అననక్కర లేదు. దాసుగారూ, మా అవసరంలేకుండా బ్రతక నేర్వండి!

ఆర్. ఎస్. ఆర్, విశాఖపట్నం

స్త్రీ, పురుషుడు అను యీ పదాలకు సరైన నిర్వచనం చెపుతారా ?

ఎవరికి సరైన నిర్వచనం చెప్పను? తమకా? నాకా? భగవంతుడు వారం పొడగునా సృష్టి స్తూ అలసిన గడియల్లో సృష్టించి ఉంటాడు, మగవాణ్ని. అందుకే ప్రపంచంలో స్త్రీ జాతి తరువాత బలవత్తరమైన జాతి మగవారిది. ఇక స్త్రీ అంటారా? ప్రతివాడు కోరుకోతగ్గ ఉపద్రవమే మనిషికీ, దైవత్వానికీ, మధ్యనున్న వ్యక్తి స్త్రీ.

ఎస్. ఎన్. ఆర్, విశాఖపట్నం

బాహ్యసౌందర్యం గొప్పదా, అంతః సౌందర్యం గొప్పదా?

బైట ప్రపంచంలో తిరగాలంటే బాహ్య సౌందర్యం వంటింట్లో వెల్గాలంటే— అంతః సౌందర్యం—గొప్పవి.

కె. ఎన్, అనంతపురం

ఈ రోజుల్లో చదివిన వారికంటే చదవనివారు ఎంతోనయం. వారికే ఉద్యోగాలిస్తున్నారు...

నిజమే చదవని వాడికి కనీసం లోకజ్ఞానమేనా మిగులుతుంది— అదే బ్రతుకు తెరువుకి దారిచూపుతుంది.

కె. ఎన్, తెనాలి


చదువు నేర్పిన పాఠాలు జీవితంలో ఉపయోగ పడతాయంటారు కదా ? మరి జీవితం నేర్పిన పాఠాలు ఎక్కడ వుపయోగించకలం ?

బ్రతుకు నెట్టుకు రావడంలో.

ఎస్. కె. ఎస్, కోయిలకుంట్ల

అందం, ధనం, విద్య, సంస్కారం వున్నవారిలో ఎవరిని వివాహం చేసుకోవాలి?

ముందు డబ్బు తరువాత సంస్కారం.



ఈనాటి ముఖ్యమంత్రితో వధూవరులు

వివాహానికి దారితీసిన కథ!

✷ న్యాయవాదిని కావలసిన వాసంతి నటి అయింది. నటిగా వున్నంతకాలం తన కిచ్చిన వేషాల్లో బాగా చేసింది. తర్వాత ఆమె తెలుగులో విజయఢంకా మ్రోగించిన జానపద చిత్రాలను తమిళంలో డబ్ చేసి, మంచి లాభాలను గడించింది. గతసంవత్సరం వాసంతి 'భలేపాప'ను నిర్మించింది. ఈ సంవత్సరం ఆమె జీవితంలో కొత్తమలుపు ప్రారంభమైంది, 'షల్లాలు' గావడమే ఆ మలుపు. ఆమెను వరించిన వ్యక్తి సామాన్యుడుగాదు, 1967 జనరల్ ఎన్నికల్లో సిండికేట్ కాంగ్రెస్ నాయకుడు కామరాజ్ నాడార్‌ని ఢీకొని, జయించాడు. ఆయన పేరు శ్రీనివాసన్. తమిళనాడు సభకి డిప్యూటీ స్పీకరయ్యాడు, శ్రీనివాసన్. వాసంతికి, శ్రీనివాసన్‌కి వివాహం ఎలా జరిగింది ? వాళ్ల దాంపత్య జీవితం ఎలా వుంది ? అన్న విషయాలను పాఠకులకు తెలపాలన్న తలంపుతో, గత వారం అరులమ్మాళ్ వీధిలో వసించే వాసంతీ—శ్రీనివాసన్లను యింటర్‌వ్యూ చేశాను.

కథ చెప్పడం...

ప్ర: మీకు శ్రీనివాసన్‌గారితో పరిచయం ఎలా యేర్పడింది ?


వా: ఆయన కథలు బాగా వ్రాస్తారు. 'నా దగ్గిర కొన్ని కథలున్నాయి; వింటారా' అంటూ నాకు కొన్ని కథలు వినిపించడానికై తరచుగా నాయింటికి వస్తుండేవారు.

ప్ర: ఆయన చెప్పిన కథలేవయినా మీకు నచ్చాయా ?

వా: కథలకన్నా, ఆయన మంచితనం, మాటల చాతుర్యం నాకు బాగా నచ్చాయి.

ప్ర: కథలతో ప్రారంభమైన మీ పరిచయం పరిణయం వరకు వచ్చిందన్నమాట? వింతగా కుదిరింది

వా: మా యిద్దరికీ పరిణయం అవుతుందని నేను కలలోకూడా వూహించలేదు. అదంతా విచిత్రంగా సాగింది. ఆయన మరొకమ్మాయిని చూడడానికి వెళ్ళడం,



ఆనాటి ముఖ్యమంత్రితో వధూవరులు

ఆమె నచ్చకపోవడం; మాకు తెలిసిన జీవిత బీమాసంస్థ అధికారిద్వారా నన్ను అడిగించడం, నేను తలూపడం — యిలా మా పెండ్లి నిశ్చయమైంది.

ప్ర: మీ పెండ్లికి పెద్దలు శుభం పలికారా?

వా: మా పెద్దలు, మా శ్రీవారి పెద్దలు అంగీకరించిన తర్వాతనే పెండ్లి జరిగింది.

ప్ర: శ్రీనివాసన్‌గారికి తెలుగు వచ్చా?

శ్రీ: నేను తెలుగువాడినే. కానీ మేము తమిళనాడులో స్థిరనివాసం యేర్పరచుకున్నాం.

ప్ర: మీకు దైవంమీద, విగ్రహారాధన మీద నమ్మకం వుందా?

శ్రీ: లేదు.

ఎవరి నమ్మకం వారిదే

ప్ర: మీ శ్రీమతికి దైవభక్తి మెండు: ఆమె పూజ, పునస్కారాలు చెయ్యడం... మీకు?...

శ్రీ: ఆమెకున్న నమ్మకాన్ని కాదనడం దేనికు. దానివల్ల నాకు వచ్చేనష్టం యేముంటుంది.

ప్ర: మీది వర్ణాంతర వివాహమా?

వా: కాదు. మా యిద్దరిదీ ఒకేకులం. వాళ్ల పెద్దలు మా వూరు వెళ్ళి, మేము నమ్మ అవునా, కాదా అని తేల్చుకుని వచ్చిన తర్వాతనే మా వివాహం నిశ్చయమైంది.

వూహించనిది

ప్ర: మీ పెండ్లి యింత ఘనంగా జరుగుతుందని వూహించారా?

వా: లేదు, అబాట్స్‌బరీ భవనం బహుముఖ ప్రజ్ఞావంతులతో, సినిమా ప్రముఖులతో, బంధుమిత్ర సపరివారంతో నిండి, మాపై ఆశీస్సులు చల్లిన దృశ్యాన్ని నే నెన్నటికీ మరువలేను.

ఊటీలో హనీమూన్

ప్ర: 'హనీమూన్' వెళ్ళలేదా?

శ్రీ: ఊటీకివెళ్ళి, పది రోజులు గడిపాము.

ప్ర: మీ అత్తవారింటికి వెళ్ళారా?

వా: పక్షం రోజులు వుందాము అని వెళ్ళాము. ఎండలు విజృంభించడంతో, నాలుగు రోజులకల్లా తిరుగు ప్రయాణం కట్టాము.

వివాహానికి దారి ...

మంచివారు మా వారు

ప్ర: మీ దాంపత్య జీవితం ఎలావుంది?

వా: చాలాహాయిగా, తియ్యగా, మధు' రాతి మధురంగా వుంది. ఆయన సహృదయులు. ఎప్పుడూ నవ్వుతూ వుంటారు. కోపం రాదు. వచ్చినా, కనిపించదు. నన్ను పువ్వుల్లో పెట్టి ట్రీట్ చేస్తున్నారు.

ప్ర: ముమ్ముందు చిత్రనిర్మాణం...?

శ్రీ & వా: అతిత్వరలోనే ఒక ఫ్యామిలీ సబ్జెక్ట్‌ని తయారు చెయ్యాలనుకుంటున్నాము. 'ద్రోహి' చిత్రాన్ని డైరెక్ట్ చేసిన బాపయ్యకి దర్శకత్వాన్ని అప్పగించాము. జమున నాయిక పాత్రను ధరిస్తారు.

విధివ్రాత

ప్ర: త్వరలోనే 'అమ్మ' అనిపించుకోండి?

వా: ఇప్పుడే ఏం తొందర. అయినా, మనచేతిలో ఏముంది చెప్పండి. అంతా విధి లిఖితం.

ఇంటర్వ్యూ: శ్రీనివాస్ ●



'దత్తపుత్రుడు' వె. నిర్మల,

సినిమా

నాగేశ్వరరావు స్వదేశాగమనం!

హీరో నాగేశ్వరరావు సతీసమేతంగా మే 25న తాష్కెంట్ బయల్దేరారని పాఠకులకు తెలుసు. అక్కడ జరిగిన చిత్రోత్సవంలో పాల్గొన్నారు. రష్యావెళ్ళి, అక్కడి ముఖ్యపట్టణాల్లో పర్యటించి, జూన్ 14న హైద్రాబాదుకు వస్తారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

అమెరికా ప్రభుత్వ అతిథిగా నలభై రోజులు పర్యటించిన అక్కినేని యిప్పుడు రష్యా అతిథిగా సకల మర్యాదలను అందుకుని, స్వదేశానికి తిరిగి వస్తున్నారు.

జూన్ 14న భక్తతుకారాం ప్రారంభం!

రష్యానుండి రావడమే తరువాయి. అక్కినేని అంజలీపిక్చర్స్ కంబైన్స్ వర్ణచిత్రం 'భక్త తుకారాం' షూటింగులో పాల్గొన బోతున్నారు.

జూన్ 14 చాలా మంచిరోజు గావడం చేత, షూటింగును ఆ రోజున ప్రారంభిస్తున్నాము, అన్నారు క్యారెక్టర్‌నటి అంజలీదేవి. మొదటి షెడ్యూలు 14 నుండి 21 వరకు జరుగనున్నట్టు, తుకారాంపై ఘంటసాల ఆలాపించిన పాట చిత్రీకరణ చెయ్యనున్నట్టు, అంజలీదేవి చెప్పారు.

ఇద్దరు పెద్ద హీరోల సహకారం

తనకున్న ఆత్మీయుల్లో ఆదినారాయణ రావు ఒకరు అవడం వల్లనే, నాగేశ్వరరావు 'తుకారాం' కథను నిర్మించమని సలహా యిచ్చారు; సలహామాత్రమేగాక, తన సంపూర్ణ సహకారాన్ని యివ్వడానికి


వికసించే
ఊహ
ప్రియదర్శిని
వాయిల్స్
మరియు
శర్మిల
సుచిత్ర
పుష్పాంజలి
దావణగెరె
dcm/2/72

సిద్ధంగా వున్నారు. అలాగే శివాజీగణేశన్ కూడా :

'నేను మీ చిత్రంలో శివాజీపాత్రను పోషించడానికి నాకు ఎలాంటి పారితోషికం వద్దు; మీ చిత్రం విజయవంతం అయితే నాకు లక్ష యిచ్చినట్లు భావిస్తాను. మీ సంస్థలో పనిచెయ్యడం నాకు పరమ సంతోషం.' అంటూ ఆదినారాయణరావులో ధైర్యాన్ని పురికొల్పారట శివాజీ గణేశన్.

విప్లవవాది

'భక్త తుకారాం'ను పాండురంగ భక్తుడిగానే గాక, విప్లవవాదిగా, సంఘ సంస్కరణ అభిలాషిగా, చిత్రిస్తున్నాము, అన్నారు బాక్సాఫీస్ మధుసూదనరావు.

'ఇప్పటికి ఆరుపాటల రికార్డింగ్ జరిగింది. వీటిలో ఏది గొప్పగావుంది, ఏది కాదు అని నిర్ణయించడం బహుకష్టంగా వుంది. ఆదినారాయణరావు సంగీతం రాళ్లనుకూడా కదిలించేట్టువుంది.' అన్న మాట పరిశ్రమంతా వ్యాపించింది. శ్రీరంజని, అంజలీదేవి నటించే యీ సంచలనాత్మక చిత్రంలో నాగభూషణం, గుమ్మడి, విజయలలిత ఇతర ప్రధానపాత్రలను పోషిస్తున్నారు. చాలకాలం తర్వాత అక్కినేని, అంజలీదేవి కాంబినేషన్ యీ చిత్రంలో కుదిరింది. ఈ చిత్రానికి లక్ష్మీ పంపిణీదారులు.


సినిమా

ఏ. వి. ఎమ్. చిత్రం ప్రారంభం

ఏ. వి. ఎమ్. సంస్థ నిర్మించిన తెలుగు చిత్రాలన్నీ విజయవంతంగా ప్రదర్శింపబడ్డాయి. గతంలో విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకానుగుణ్యంగా మార్చి తీర్చడంలో సిద్ధహస్తులు ఏ. వి ఎమ్. సోదరులు.

జూన్ 5 న ఏ. వి. ఎమ్. కొత్త తెలుగు చిత్రం షూటింగు వారి స్వంత స్టూడియోలో ప్రారంభమైంది. ఈ చిత్రం తమిళంలో 'పుగుంద వీడు' పేరిట నిర్మితమైంది. తమిళ చిత్రాన్ని డైరెక్టు చేసిన పట్టు తెలుగు ప్రతికికూడా సారధ్యం వహిస్తున్నారు. మొదటి రోజు షూటింగులో శోభన్. చంద్రకళ, సావిత్రి పాల్గొన్నారు.

నిర్మాతల్లో ఒకరైన మురుగన్‌గారిని కలిసి, వివరాలను అడిగాను. 'ఈ చిత్రానికి ఎన్. ఆర్. నంది మాటలను, సత్యం సంగీతాన్ని, మారుతీరావు ఛాయను నిర్వహిస్తున్నారు. ప్రధాన పాత్రలను శోభన్, కృష్ణ, చంద్రకళ, లక్ష్మి, సావిత్రి పోషిస్తున్నారు. ఈ నెల 12న నారాయణ



నటి : రమాప్రభ.

(చిత్రకారుడు : శ్రీ ఎం. ఆర్. ఎన్. ప్రసాదరావు)

రెడ్డి వ్రాసిన పాట రికార్డింగ్ చెయ్యబోతున్నాము. శోభన్, కృష్ణ మాకు దొరకడం మా అదృష్టం' అన్నారు. 'ఈ యువ దర్శకుడు ఎవరో తెలుసా? ప్రముఖ దర్శకద్వయం కృష్ణన్—పంజుల శిష్యుడే. గురువు చెప్పిన పాఠం వృథా పోకుండా చెయ్యగల సమర్థుడు' అంటూ పట్టాను పరిచయం చేశారు.

ఏ. వి. ఎమ్. లో దిలీప్

తమిళంలో విజయఢంకా మ్రోగించిన 'బాబు' చిత్రాన్ని దిలీప్‌కుమార్‌తో హిందీలో నిర్మించ దలచినట్లు, రాఖీ ముఖ్యనాయిక పాత్రను ధరించనున్నట్లు, పి. మాధవన్ దర్శకత్వం నిర్వహించనున్నట్లు, నిర్మాత మురుగన్ చెప్పారు.

'బాబు' తెలుగు వెర్షన్‌కి, అక్కినేని నాగేశ్వరరావును సంప్రతించినట్లు, ఆయన తన సుముఖతను కనబరచినట్లు, మురుగన్ చెప్పారు.

తమిళంలో శివాజీ అద్భుతంగా నటించిన 'ఉయరంద మనిదన్' కూడా తెలుగులో నిర్మిస్తారట. అన్నీ ఒకేసారి నిర్మించడం దుస్సాధ్యం. ఒకదానివెంట మరొకటి సెట్స్ పైకి వెళ్తుంది అని తెలుసుకున్నాను.

సినిమా డైరీ

● రామవిజేతా ఫిలింస్ 'రామరాజ్యం' మొదటిపాటను ఆచార్య ఆత్రేయ వ్రాయగా, జెమినీలో ఘంటసాల జూన్ 7న పాడారు. కె. బాబూరావు దర్శకుడు.

● రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ వర్ణచిత్రం 'దత్తపుత్రుడు' జూన్ 15న లక్ష్మీ ద్వారా విడుదల అవుతుంది. టి. లెనిన్‌బాబు దర్శకుడు.

● సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్ 'వింతదంపతులు' షూటింగు జూన్ 1 నుండి 10 వరకు వీనస్‌లో జరిగింది. కె. హేమాంబరధరరావు దర్శకుడు.

● ఏ.వి.ఎమ్. నిర్మిస్తున్న తెలుగుచిత్రం షూటింగు జూన్ 5 నుండి 10 వరకు వారి స్టూడియోలో జరుగుతూంది. పట్టు దర్శకుడు.

● ఆర్. ఎస్. మూవీస్ 'మల్లమ్మకథ' షూటింగు జూన్ 4 నుండి 14 వరకు ప్రసాద్‌లో జరుగుతూంది. అక్కినేని సంజీవి దర్శకుడు.

● ఎస్.వి.ఎస్. పిక్చర్స్ 'డబ్బుకు లోకం దాసోహం' షూటింగు జూన్ 5 నుండి 12 వరకు ప్రసాద్‌లో జరుగుతూంది. డి. యోగానంద్ దర్శకుడు.

● త్రివేణి ప్రొడక్షన్స్ 'బడిపంతులు' షూటింగు మే 27 నుండి జూన్ 4 వరకు వాహినిలో జరుగుతుంది పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

వాసంతి చిత్రంలో జమున

'భలేపాప' నిర్మించిన వాసంతి, త్వరలో ఒక చక్కటి కుటుంబ యితివృత్తాన్ని సెల్యులాయిడ్ పైకి ఎక్కించదలచినట్టు మాతో చెప్పింది. నాయిక పాత్రను జమున పోషిస్తారట. దర్శకత్వాన్ని బాపయ్యకి అప్పగించిందట. ఒక సత్తావున్న సాంకేతిక నిపుణుడు బాపయ్యకి దర్శకత్వాన్ని అప్ప చెప్పిన వాసంతి శ్రీనివాసన్‌గారిని అభినం దించాలి.

బాపయ్య 'ద్రోహి' చిత్రానికి దర్శకుడు. ఆ చిత్రంలో ఆయనవరకు ఏలోటు కనిపిం చదు. 'బాగానే చేశాడు' అన్న పేరుకూడా వచ్చింది. ఆ చిత్రం విజయవంతం గాకపోవ డంతో, బాపయ్య మెరిట్ వెలుగులోకి రాలేదు. టెక్నికల్‌గా ముఖ్యంగా దర్శకత్వం వరకు 'ద్రోహి' అద్భుతంగానే వుంది.

మల్లమ్మకథ ప్రారంభం

ఆర్. ఎస్. మూవీస్‌వారి 'మల్లమ్మ కథ' షూటింగు జూన్ 4న ప్రసాద్‌లో ప్రారంభమైంది. మొదటిషాటు నాయిక శారదపై చిత్రీకరించబడింది. 4 నుండి ఆరు రోజులపాటు జరిగే షెడ్యూలులో కొన్ని ముఖ్య సన్నివేశాలు, రెండుపాటల చిత్రీకరణ జరగగలదని, నిర్మాత చెంచు రామయ్య చెప్పారు. ఈ చిత్రానికి ఎల్. వి. రామయ్య స్విచ్ ఆన్ చెయ్యగా, చి॥ రమేష్, సురేష్‌లు క్లాప్ కొట్టారు. ఈ షెడ్యూలులో శారద, గుమ్మడి, రామకృష్ణ, విజయలలిత, శ్రీదేవి పాల్గొంటారు. చిత్ర నిర్మాణానికి వలసిన అండదండలను ఎల్. వి. భుజంగరావు సమకూరుస్తున్నట్టు, నటీనటులందరూ పూర్తి సహకారాన్ని యివ్వడానికి అంగీకరించినట్టు చెంచు రామయ్య చెప్పారు.

ఆశ ఫలించింది

పరిశ్రమతో యిరవై ఏండ్ల సంబంధం వున్న చెంచురామయ్య సలుపరికి వుప యోగ పడ్డాడన్న నిజం అందరికీ తెలుసు. సాకు ఈ కథపై పదేండ్ల బట్టి మోజు కలిగింది. చిత్రమంటూ తీస్తే, మల్లమ్మ

కథనే తీయాలి తెనుకునేవాడివి' అన్నాడు నిర్మాత చెంచురామయ్య.

'మల్లమ్మకథ'ను అక్కినేని సంజీవి చిత్రించడంవల్ల, మినిమమ్ గ్యారంటీకే లోపం వుండదని చెప్పొచ్చు. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు మాటలను, కోదండ పాణి సంగీతాన్ని, ఎ. ఆర్. కె. మూర్తి ఛాయను నిర్వహిస్తున్నారు. హీరో కృష్ణకి వెరైటీపాత్ర యిది. పైగా శారదతో జంటగా నటిస్తున్న మొదటి చిత్రం యిది.

విదేశయానం వాయిదా !

'మల్లమ్మకథ' సెట్లో హీరో కృష్ణను కలిశాను. 'మీ విదేశయానం ఎప్పుడు ?' అన్న నా ప్రశ్నకు, 'ఆ చిత్రాన్ని జనవరికి వాయిదావేశాను, యిప్పుడొక మళయాలం కథను తెలుగులో నిర్మించదలచాను' అని చెప్పారు.

'పద్మాలయ బ్యానర్ నిర్మించనున్న కముజ్వల సాంఘికంలో కృష్ణ — విజయ నిర్మల ప్రధాన పాత్రధారులు. మద్దిపట్ల సూరి మాటలను సమకూరుస్తారు. జూన్ 18 తో 'పండంటి కాపురం' షూటింగు పూర్తవుతుంది' అన్నారు కృష్ణ.

'పండంటి కాపురం'లో ఎస్వీరంగారావు అపూర్వమైన పాత్రను ధరిస్తున్నట్టు, ఆ పాత్రలో ఆయన అసాధారణమైన నటన్ను ప్రదర్శిస్తున్నట్టు, పదిహేనేండ్ల వరకు ప్రేక్షకుల హృదయాలో అపాత్ర

సినివహా

నిలిచిపోయే విధంగా ఎస్వీఆర్ నటిస్తున్నట్టు కృష్ణ ప్రశంసించారు. 'ముమ్ముందు క్రైం చిత్రాలసంఖ్య తగ్గించుకోదలచి నట్టు, తను ప్రస్తుతం పోషిస్తున్న పాత్ర లన్నీ వెరైటీవున్న సాంఘిక కథా పాత్రలేనని కృష్ణ వివరించారు.

వైవిధ్యంగల వేషాలు

హీరో కృష్ణ చెప్పినట్టు యిప్పు డాయన ధరించే పాత్రల్లో వెరైటీ వుంది. 'అబ్బాయిగారు — అమ్మాయిగారు, మేన కోడలు, ప్రియబాంధవి, పండంటి కాపురం, ఇల్లు — ఇల్లాలు, మరపురాని తల్లి'— యివన్నీ సాంఘిక చిత్రాలే. ఈ చిత్రా లన్నింటిలో కృష్ణ చక్కటి వైవిధ్యాన్ని ఆ పాత్రల్లో కనబరుస్తున్నట్టు తెలు స్తోంది.

వింతదంపతులు

సుభాషిణీ ఆర్ట్పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రానికి 'వింత దంపతులు' అని నామ కరణం జరిగింది. కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో సర్వజనరంజకంగా తయారవు తున్న యీ చిత్రంలో జమున, కృష్ణంరాజు; నాగభూషణం — కృష్ణకుమారి దంపతులుగా నటిస్తున్నారు. ఒక ముఖ్య భూమికను 'రంగులరాట్నం' చంద్ర మోహన్, అతగాడి ప్రేయసిగా నూతన నటి జయ నటిస్తున్నారు. సహాయ పాత్ర

మీకు తెలుసా?

నటి చంద్రకళ, మక్కల్ తిలగం రామచంద్రన్తో రెండు తమిళ చిత్రాల్లో నాయికగా నటిస్తోంది.

బేబీ రోజారమణి ఒక మళయాల చిత్రంలో కథానాయికవేషం కట్టిందట.

'ఆడపడుచు' తర్వాత శోభన్బాబు, చంద్రకళ. ఏ. వి. ఎమ్, లో అన్నా చెల్లెలుగా నటిస్తున్నారు.

హీరో కృష్ణ ఒక మళయాలం కథను తెలుగులో నిర్మిస్తారట.

ఒక తెలుగు చిత్రంలో ఎస్వీరంగా రావు తాతయ్యగా, రాజబాబు మనవడుగా నటిస్తున్నారు.

ప్రముఖనటి జమున గుంటూరులో కొన్న థియేటరుకు 'అలంకార్' అన్న పేరు పెట్టింది.


లను అల్లు రామలింగయ్య, పెరుమాళ్లు, మాడా పోషిస్తున్నారు. ఇప్పటికి ఎనిమిది రీళ్ల చిత్రం తయారైందని, నిర్మాత హేమాంబరధరరావు చెప్పారు. జూన్ 1నుండి 10వరకు వీనస్లో జరుగుతున్న షెడ్యూలుతో షూటింగు పూర్తవుతుందని చెప్పారు. ఈ చిత్రానికి కథ, మాటలను భమిడిపాటి, సంగీతాన్ని కోదండపాణి, ఛాయను శేఖర్, సింగ్, కళను బి. ఎన్. కృష్ణ, ప్రొడక్షన్ను మహేంద్ర నిర్వహిస్తున్నారు. పూర్ణా విడుదల.

జమునకు రాజేష్ఖన్నా ప్రశంస

సత్యచిత్ర వారి 'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రాన్ని బాక్సాఫీస్ హీరో రాజేష్ఖన్నా చూశారట. చిత్రం చూసి, 'నాయికగా జమున అద్భుతంగా నటించింది' అని తన అభినందలను తెలపమన్నారట. మరి ఆమె చెయ్యకపోతే, యింకెవ్వరు చేస్తారు? అప్పటికీ, యిప్పటికీ, ఎప్పటికీ గ్రేస్ వున్న తార జమున.

వాణిశ్రీ చిత్రాలు

పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకుని ఆ



'మరపురాని తల్లి'లో కాంతకుమారి, వాణిశ్రీ,

పాత్ర స్వరూపంగా మారి, సహజంగా నటించడం వాణిశ్రీకి బాగా తెలుసు. ఎంత క్లిష్టమైన పాత్ర నిచ్చినా, అందులో సునాయాసంగా రాణించగల ప్రతిభావంతురాలు, వాణిశ్రీ. ఆమె నటిస్తున్న చిత్రాలన్నింటిలో, వాణిశ్రీ వైవిధ్యం గల నటన్ను చూసే అవకాశం మనకుంది.

'మరపురాని తల్లి, అబ్బాయిగారు — అమ్మాయిగారు, ఇల్లు — ఇల్లాలు, దత్తపుత్రుడు, బంగారుబాబు, వీనస్ కంబైన్స్, పద్మశ్రీ పిక్చర్స్, అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్, సురేష్ మూవీస్, దేశోద్ధారకులు' చిత్రాల నాయిక వాణిశ్రీ. ఒక చిత్రంలోని భూమికకి, మరొక దానికి సంబంధం లేదు. పాత్రలకున్న వ్యత్యాసాన్ని వాణిశ్రీ ఎలా అగుపరిచిందో, మీరే చెప్పాలి. నేను పేర్కొన్న చిత్రాల్లో 90 శాతం విజయవంతం కాగల కథలున్నవే. 1972లో వాణిశ్రీ జాతకం మరింత మెరుగ్గా వుండే సూచనలు కనిపిస్తున్నాయి.

నిర్మాతల సౌకర్యార్థం, తన ఆరోగ్యం సంగతి దేముడెరుగు అన్న భావంగాని, రోజుకి మూడు షిఫ్టులు పనిచేస్తున్న వాణిశ్రీని అభినందించాలి.

మానవుడు — దానవుడులో కృష్ణకుమారి

ఉషశ్రీ వారి 'మానవుడు—దానవుడు' చిత్రంలో కృష్ణకుమారికి మంచి పాత్ర దొరికింది. ప్రేక్షకుల సానుభూతిని పొందే వేషం యిది. ఈ చిత్రం విడుదాలనంతరం కృష్ణకుమారి తెరజీవితంలో మార్పు తథ్యం. ఈ చిత్రంలో శోభన్ 'మానవుడు—దానవుడు'గా రెండు రూపాల్లో కనిపిస్తారు. పి. చిన్నపరెడ్డి నిర్మించిన యీ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

ఇల్లు—ఇల్లాలు షూటింగు

నందినీ ఫిలింస్ ప్రారంభించిన రెండవ చిత్రం యిది. చక్కటి కథగొన్న ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. ఈ చిత్రంలో వాణిశ్రీ ద్విపాత్రాభినయం ఒక ప్రత్యేకత. తల్లిగా, కుమార్తెగా నటిస్తుంది. నాయకుడు కృష్ణ. సహాయ భూమికలను కృష్ణంరాజు, సూర్యకాంతం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, లీలారాణి, రమాప్రభ ధరిస్తున్నారు. ఒక ముఖ్య భూమికను గుమ్మడి నిర్వహిస్తున్నారు.

పై సంస్థ నిర్మించిన తొలిచిత్రం 'అత్తలు — కోడళ్ళు' బాగా ప్రదర్శింపబడింది. నిర్మాతకి లాభాలను తెచ్చిపెట్టింది. అనివార్యకారణాలవల్ల, గత మూడుమాసాలుగా షూటింగు జరగలేదు. జూన్ 16 నుండి 23 వరకు వాహినీలో షెడ్యూలు వేశారు, నిర్మాతలు. దీంతో చిత్రంలో దాదాపు ముప్పాతికవంతు పూర్తవుతుందట. ఈ సంస్థకు ముగ్గురు అధినేతలు. ముగ్గురికీ మంచి మనస్సు వుంది. గాబట్టి ఫలితం మంచిగానే వుంటుంది.

—శ్రీనివాస్

రచయితలకు
మనవి

కథలు, వ్యాసాలు :

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులుమాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతోగాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాత ప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు :

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పిపంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలల కింద పరిగణింప బడుతాయి.

కార్టూన్ లు:

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్ల తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము. కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్ల్ని పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

శ్రీ శంభుప్రసాద్

(7వ పేజీ తరువాయి)

నవనీతసదృశం. ఎంత గంభీరులో అంతటి సరసులు, ప్రశాంత స్వభావులు.

సర్వ సమర్థుడైన అధిపతి, ప్రజ్ఞాశాలియైన సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారి ఆకస్మిక అస్తమయం ఆంధ్ర పత్రికా లోకానికి తీరని లోటు.

8వ తేదీరాత్రి నర్సింగ్‌హోంలోనించి శ్రీ శంభుప్రసాద్‌గారి భౌతికదేహాన్ని మైలాపూరులోని వారి స్వగృహానికి చేర్చారు. అప్పటినుంచి బంధుమిత్రులు, అభిమానులు, నగరప్రముఖులు అసంఖ్యాకంగా వచ్చి భౌతికదేహంపైన పుష్పమాలలు ఉంచి తమ శ్రద్ధాంజలి సమర్పించారు. ఆంధ్రపత్రిక, అమృతాంజనం ఉద్యోగులు ఈ వార్త వినగానే శ్రీ శంభుప్రసాద్‌గారి గృహానికి వెళ్ళి అంతిమదర్శనం చేసుకుని శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ శంభుప్రసాద్‌గారి భౌతికకాయానికి 9వ తేదీ ఉదయం మదరాసులోని మైలాపూర్ స్మశాన వాటికలో వేదోక్తంగా దహన సంస్కారాలు జరిగాయి.

స్మశానవాటికలో శ్రీ శంభుప్రసాద్‌గారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ ఎస్. రాధాకృష్ణ, ద్వితీయపుత్రుడు శ్రీ నాగేశ్వరరావు వేదోక్తంగా నిర్వహించవలసిన కర్మకాండ పూర్తిచేసిన తర్వాత శ్రీ రాధాకృష చితికి నిప్పు అంటించారు.

శ్రీ శంభుప్రసాద్‌గారికి శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చినవారిలో ఆంధ్రపత్రిక జనరల్ మేనేజరు శ్రీ కుంచితపాదం, అమృతాంజనం డైరెక్టరు శ్రీ రామారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కృష్ణస్వామి, శ్రీయుతులు జె వి సోమయాజులు, బి.నాగిరెడ్డి, చక్రపాణి, పి.పుల్లయ్య, మాధవపెద్ది గోఖలే, ఎం వి రమణ, డాక్టర్ గాలిబాలసుందరరావు, ఎస్. రామస్వామి, తెన్నగం వేణుగోపాల్, నారాయణన్, వరదప్పచెట్టి, రామారావు (చందమామ), రామలింగం (బాంక్ ఆఫ్ బరోడా) సి.ఎస్.శాస్త్రి ఉన్నారు.

శ్రీయుతులు కె సంతానం (స్వరాజ్య సంపాదకుడు) సదాశివన్ (కల్కి సంపాదకుడు), వైద్యనాథన్, డి రామలింగం (ఫిలిం సెన్సార్‌బోర్డు), కె.సి.పి డైరెక్టరు రాఘవరావు, విజయా పిక్చర్స్ మేనేజింగ్ పార్టనర్, శ్రీ పూర్ణచంద్రరావు, ఆర్.కె స్వామి (హిందుస్తాన్ థాంప్సన్), ప్రెసిడెన్సీకళాశాల ప్రొఫెసర్ రామచంద్రన్, బి ఎస్ ఆర్ కృష్ణ (యు. ఎస్. ఐ ఎస్.), చరియన్, రామసామిఅయ్యర్ (బాంక్ ఆఫ్ బరోడా) గార్లు శ్రద్ధాంజలి సమర్పించిన వారిలో ఉన్నారు.

యు. ఎస్ ఎస్. ఆర్. సమాచారశాఖ అధిపతి శ్రీ జి. ఎఫ్ కొవల్‌యోవ్ శ్రీ శంభుప్రసాద్‌గారి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి తమ శ్రద్ధాంజలి సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు, సభాపతి, ముఖ్యమంత్రి. మంత్రులు, శాసనసభ్యులు, అనేకమంది అధికార అనధికారప్రముఖులు శ్రీ శంభుప్రసాద్‌గారు అనుభవజ్ఞులైన, సమర్థులైన పత్రికా రచయితలని సహృదయులు, శాంత స్వభావులు అని, ఆంధ్రదేశానికి ఆయన చేసిన సేవ నిరుపమానమైనదని, కళాభిమాని, సాహిత్యప్రియులు అయిన వారి మృతి పత్రికా ప్రపంచానికి తీరనిలోటు అని పేర్కొంటూ తమ సంతాపాన్ని వెల్లడిస్తూ సానుభూతి సందేశాలని పంపారు ●

అవీ — ఇవీ . . .


1972 మే 19, 20, 21వ తేదీలలో ఖరగ్‌పూర్ రవీంద్ర ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవాసాంధ్ర నాటకకళాపరిషత్తు పదిహేనవ వార్షికోత్సవాలు జరుపబడ్డాయి పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. సీతారామస్వామి ఉత్సవాల్ని ప్రారంభించారు. శ్రీ వర్మూరి సత్యన్నారాయణ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

శ్రీ ఎస్ సీతారామస్వామి బహుమతుల్ని పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ ఎమ్. వి. శివరావు వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. (ఒ.వి.)

* * *

కళాసాగర్ జూన్ 4వ తేదీన నాజర్‌బృందం వారిచే 'పల్నాటియుద్ధం' బుర్రకథ స్థానిక పెరియార్ థిడల్‌లో ఏర్పాటుచేసింది. (ఒ. వి.) ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7. Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3. Acting Editor: S. Radhakrishna.



ఈమె క్రికెట్ క్రీడాకారిణి కాదు, నార్వేజియన్ మోడల్ అమ్మాయి పజ్‌బ్రిచ్



అశోకా శాండల్ వుడ్ (REGD)
ఫేస్-టాల్కం & ఆల్ పర్పస్ పౌడర్సు

వేసవి తాపము తెలియకుండుటకు -
చెమట గుల్లలు వగయిరా బాధలు రాకుండుటకు
అశోకా శాండల్ వుడ్ పౌడర్సునే సదా వాడండి

విజయా కెమికల్స్, మద్రాసు-7.